అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 16-2-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

వశ్శిమ త్రిపురలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధమైన కేంద్ర సాయుధ పోలీసు బలగాలు...

సంపుటి : 9 సంచిక : 46 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు | వెల : 6.50

జీవీసీ కార్మాలయం ముందు పోలీసుల పహారా...

బీబీసీ విశ్వసనీయత ఎంతో గొప్పది..

అంతర్జాతీయంగా మోడీ సర్కార్‌పై విశ్వసనీయత కన్నా ఎక్కువే..

- ఐటీ దాడులు..అమోదనీయం కాదు : ప్రముఖ పాత్రికేయుడు ఎన్.రామ్
- ఇవి కచ్చితంగా ప్రతీకార దాడులే..

న్యూఢిల్లీ : బీబీసీపై ఐటీ దాడుల్ని ప్రముఖ పాత్రికేయుడు, 'ద హిందూ' మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ ఎన్.రామ్ తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయంగా మోదీ సర్కార్‌కు ఉన్న విశ్వసనీయత కన్నా..బీబీసీ విశ్వసనీయత చాలా చాలా గొప్పదని చెప్పారు. ప్రపంచ మీడియాలో బీబీసీ లాంటి సంస్థ మరోటి లేదన్నారు. ఇంతటి ప్రముఖ సంస్థను ఐటీ దాడులతో బెదిరించొచ్చు, వేధించవచ్చు ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 'ఇండియా : ద మోదీ క్వశ్చన్' డాక్యుమెంటరీ చిదుదలను సహించలేక, కేంద్రం బీబీసీపై ప్రతీకారదాడులకు దిగిందని ఆన్నారు. బుధవారం ప్రముఖ ఆంగ్ల న్యూస్ పెట్‌పోర్టల్ 'ద వైర్'తో మాట్లాడుతూ ఆ వ్యాఖ్యలు చేశారు. బీబీసీని లక్ష్యంగా చేసుకొని కేంద్ర దర్యాప్తు సంస్థలు సాగిస్తున్న ఐటీ సర్వే..ప్రతీకారం, కక్షసాధింపు తప్ప మరోటి కాదన్నారు. "ఇదెంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదు. ఐటీ సర్వే సోదాల పేరుతో జరిగేదంతా కూడా మీడియాపై సెన్సార్‌షిప్ తప్ప మరోటి కాదు. బీబీసీని బెదిరించడానికి జరిగిన దాడి. ఇలాంటి చర్యలకు బెదిరిపోయే సంస్థ కాదు బీబీసీ. సెన్సార్‌షిప్ కోసం జరుగుతున్న తతంగం ఇది. మూర్ఖం ..5వ పే

కష్టజీవులపై దాడి

మోడీ సర్కార్ విధానాలపై ప్రజలు తిరగబడాలి

- విస్తృత పోరాటాలతోనే సామాన్యుల మనుగడ : వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభలో వక్తలు

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ హౌరాలోని జ్యోతిబసునగర్ (శరత్‌చంద్ర బదిటోలేయం)లోని కుమార్ షిరాల్కర్, సారంగధర్ పాశ్వాన్ వేదికపై బుధవారం ఘనంగా ప్రారంభమయ్యింది. అంతకుముందు సంఘం పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షులు రాఘవన్ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. బెంగాల్లో వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రారంభమైన అమరవీరుల టార్చ్ ర్యాలీలు ప్రదర్శనగా ఉదయం సభా ప్రాంగణానికి చేరుకున్నాయి. వాటిని నాయకులు విజయరాఘవన్, జమన్‌లను, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీవ్ భట్టాచార్య, ఏఐకేఎస్ నాయకులు హన్నన్ మొల్లా, విజాకృష్ణన్, సీపీటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అందుకున్నారు.

మాట్లాడుతున్న వెంకట్

మాట్లాడుతున్న విజయరాఘవన్

చారా నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

కార్మికవర్గం పేదలపై కేంద్రం నిరంతరం దాడి చేస్తున్నదనీ, దేశాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెడుతూ కార్మికులు, వ్యవసాయ కార్మికులను అణగదొక్కుతున్నదని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు విజయ రాఘవన్ విమర్శించారు. అధికారంలో ఉన్న బీజేపీ అనుసరిస్తున్న కుటుంబీత విధానాలపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. అప్పుడే సామాన్య ప్రజల మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. కరోనా కాలాన్ని ప్రధాని మోదీ పెట్టుబడిదారులకు లాభాలు కుమ్మరించుకునేందుకు ఉపయోగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మహాసభ నిర్వహణ కమిటీలను ప్రతిపాదించి వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు. నాలుగు సంవత్సరాల నుంచి సాహార్ద్ర ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయరాఘవన్ అధ్యక్షోపన్యాసం చేశారు. మోదీ విధానాలతో దేశవ్యాప్తంగా పేదలు మరింత అట్టడుగు స్థాయికి కుటుంబీత విధానాలపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. అప్పుడే సామాన్య

నవతెలంగాణ

ఇంద్ర స్థలాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

- జర్నలిస్టుల హెల్త్‌కార్డులపై స్పష్టతనివ్వాలి
- హెచ్‌యూజే కార్యవర్గం డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే) కార్యవర్గం డిమాండ్ చేసింది. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తగిన విధానంతో ప్రభుత్వం ముందుకు రావాలని కోరింది. హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో హెచ్‌యూజే జిల్లా కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బి అమిత్ కుమార్, బి జగదీశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఇండ్ల స్థలాలపై ప్రభుత్వం నాన్చుడు ధోరణిని అవలంబిస్తోందన్నారు. ఎన్నో ఎండ్లగా ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టులు పోరాడుతున్నారన్నారు. ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లామనీ, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులకు వినతిపత్రం కూడా ప్రవేటించారని చెప్పారు. ఇప్పటైనా తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. కోర్టు ఆర్డర్‌లను తొలగిపోవడం తో... తాజాగా ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం వెంటనే తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల హెల్త్ కార్డుల విషయంలోనూ ప్రభుత్వం స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ ఉద్యోగుల తరహాలో కార్పొస్ ఫండ్ ఏర్పాటు చేసి, ప్రత్యేక విధివిధానాలు రూపొందిస్తామంటూ ప్రవేటించిన గుర్తు చేశారు. దీంట్లో జర్నలిస్టుల అంశాలను చేర్చలేదన్నారు. దీంతో జర్నలిస్టు హెల్త్ కార్డులు భవిష్యత్తులో పనిచేస్తాయా? లేదా? అన్నది స్పష్టత లేకపోవడంతో ఆందోళనలో ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో హెచ్‌యూజే నాయకులు సవిన్, రాజశేఖర్, నాగమణి, దామోదర్, ఎం రమేష్, నర్సేశ్వర్‌రావు, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, వర్ధరాజు, నిరంజన్, విజయానంద్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీల్లో దారుణం

బాలికలపై లైంగిక వేధింపులు

- జీతాలివ్వకుండా ఇబ్బందులు
- 72 మంది ఒడిషా లేబర్‌తో వెట్టిచాకిరీ
- ఒడిషా సీఎంటకు ఫిర్యాదు చేసిన కార్మికులు
- అక్కడి నుంచి సంగారెడ్డి కలెక్టర్‌కు ఈ-మెయిల్
- విచారించిన లేబర్ అధికారులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇటుకబట్టీల్లో దారుణం జరి గింది. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం దర్గాతండాలో ఇటుకబట్టీ నిర్వహించే యజమాని దాస్‌కానికి ఒడిషా కార్మికులు బలిపశువులయ్యారు. కార్మికులతో వెట్టి చేయిస్తూ ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా బాలికలపై లైంగిక వేధింపు లకు పాల్పడిన ఘటన అలస్యంగా వెలుగు చూసింది. చైల్డ్ ప్రొటక్షన్, కార్మిక శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దర్గా తండాకు చెందిన సర్పంచ్ ఎస్‌ఆర్‌కే ప్రిట్స్ సేంద్ర నిర్వహించే ఇటిక బట్టీల్లో పనిచేసేందుకు ఒడిషాకు చెందిన 72 మంది కార్మికులను తీసుకొచ్చారు. ఏడు నెలలుగా బట్టీల్లో పనిచేయిస్తున్నారు. నాలుగు నెలలుగా కార్మికులకు జీతాల్వకుండా యజమాని ఇబ్బందుల కు గురి చేశారు. ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికుల కుటుంబాల్లో మైనర్ పిల్లలు కూడా ఉన్నారు. వేతనాలివ్వకపోవడమే కాకుండా మైనర్ అయిన అవిపిల్లలపై లైంగిక కూ వేధింపులకు పాల్పడటంతో విసుకు చెందిన కార్మికులు ఒడిషా సీఎంటకు ఒడిషా అధికారులు.. తెలంగాణ రాష్ట్ర సీఎస్, కార్మిక శాఖ అధికారులకు మెయిల్ రూపంలో ఫిర్యాదు చేశారు. దీంతో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎ.శరత్‌కు రాష్ట్ర అధికారుల నుంచి మెయిల్ వచ్చింది. వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా లేబర్ అధికారులు, స్త్రీ సంక్షేమ, చైల్డ్ ప్రొటక్షన్ అధికారులు యాదయ్య, రత్నం, నవనీతతో పాటు నారాయణఖేడ్ పోలీసులు బుధ వారం ఇటుకబట్టీ వద్ద విచారించారు. ఒడిషా కార్మికుల్ని కలిసి యజమాని పెట్టిన ఇబ్బందులు గురించి ఆరా తీశారు. జీతాలివ్వకుండా ఇబ్బందుల కు గురి చేయడం, బెదిరించడమే కాకుండా ఏడుగురు బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కార్మికులు వివరించారు. విచారణకు వచ్చిన అధికారుల ముందు బాధిత కార్మికులు గోడు వెళ్లబోసుకున్నారు. కార్మికులు చెప్పిన వివరాలను వరళీకరించి అధికారులు ఎస్‌ఆర్‌కే ప్రిట్స్ ఇటుకబట్టిని సీజ్ చేశారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి నవనీత ఫిర్యాదు మేరకు ఇటుకబట్టి యజ మానితో పాటు మరో ముగ్గురిపై కూడా కేసులు నమోదు చేశారు. ఇటుకబట్టిలో పనిచేస్తున్న 72 మంది కార్మికులిపై అధికారులు ఒడిషాకు పంపారు.

HDFC BANK We understand your world

రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పారెల్(వెస్ట్), ముంబయి-400 013 భారత యూనియన్ యొక్క ఒక రాష్ట్రంలోని: రిజిస్టర్ పోస్ట్‌ఆఫీసు: సెనేటేమెంట్ ఏట్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, మొదలి అండ్‌వ్వు, ఇ-సిటీ ఐటీ పార్క్ ఫ్యాజులు, కుంజుమార్గ్ (ఆర్టీ), ముంబయి-400 042.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బాబులిది పట్ల ఖాతాదార్లు వెల్లడి నెమ్మదులేల ఖాతాయాజకి మెలుబాటులోని సమాచారాని సమీక్షించి ప్రకటించి

దగుల కస్టమర్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("ది బ్యాంక్") యొక్క రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా బ్యాంక్ పర్వ తరహాపట్టి రుణ సదుపాయంకుగాబట్టిలు ఏమిటిభాగ్రిల రుణంలో కొంతభాగం ఎస్‌ఆర్‌కే ప్రిట్స్ సేంద్ర సంబంధించిన దగుల కస్టమర్లక

హైదరాబాద్ అద్భుత నగరం

- ఆసియాన్ మీడియా ప్రతినిధుల ప్రసంశ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ నగరం అభినవ వనరులతో అద్భుతంగా ఉందని ఆసియన్ దేశాల మీడియా ప్రతినిధులు ప్రశంసించారు. ఇక్కడి వనరులు, ఆతిథ్యం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను తమ ఇండియా పర్యటన షెడ్యూల్‌లో భాగం చేసుకోవాలని యువతకు సూచిస్తామని చెప్పారు. ఆసియాన్-ఇండియా మీడియా ఎక్స్‌చేంజ్‌లో భాగంగా మియన్మార్, కాంబోడియా, వియత్నాం, థాయిలాండ్, ఇండోనేషియా, బ్రూనై, ఫిలిప్పిన్స్, మలేసియా దేశాలకు చెందిన 17 మంది జర్నలిస్టుల బందం రాష్ట్రంలో ఈ నెల 12 నుంచి పర్యటిస్తున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగా వారు హైదరాబాద్‌లోని వలు పారిశ్రామిక, చారిత్రక, వాణిజ్య ఆర్థిక సంస్థలను సందర్శించారు. ఆసియాన్ మీడియా పర్యటనను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సమన్వయం చేసింది. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన పర్యాటక బస్ ద్వారా వారిని సదుపాయం కల్పించారు. ఆసియన్ సెక్రటేరియట్‌కు చెందిన సీనియర్ ఆఫీసర్ పత్రియా టెన్‌వుంగ్ ఆధ్వర్యంలో ఈ బందం చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, రామోజీ ఫిల్మ్‌సిటీ, మక్కా మసీదు, బిర్లా మందిర్, గోల్కొండ కోట, ట్యాంక్‌బండ్, హుస్సేన్ సాగర్ తదితర ప్రాంతాలను సందర్శించింది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పచ్చదనంతో ఆహ్లాదకరంగా వున్నదని వారు పేర్కొన్నారు. బుధవారం ఈ బృందం శంషాబాద్ విమానాశ్రయం నుంచి సింగపూర్ ద్వారా ఆసియన్ మీడియా ప్రతినిధులు ఆయా దేశాలకు తిరిగి వెళ్లారు. ఈ సందర్భంగా ఆసియన్ మీడియా పర్యటనకు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు వి. రాజమౌళి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గురించి వారికి వివరించారు. తమ పర్యటనలో భాగంగా ఈ బృందం షామీర్‌పేటలో జరిగిన నాల్గవ ఆసియన్-ఇండియా యూత్ సమ్మిట్‌లో పాల్గొన్నది. నగరంలోని వలు ప్రాంతాల్లో వారు పర్యటించారు. భారత్ బయోటెక్‌ను సందర్శించి, ఫార్మా రంగంలో హైదరాబాద్ సాధించిన ప్రగతిని, వ్యాపార నియంత్రణకు తయారు చేస్తున్న చాక్లిన్ గురించి తెలుసుకున్నారు. నేషనల్ హెమెండ్రీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, శిల్పారామం, సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్ తదితర ప్రాంతాలను సందర్శించారు. పర్యటన గుర్తుగా కొన్ని వస్త్రాలు, అలంకరణ వస్తువులను మీడియా ప్రతినిధులు కొనుగోలు చేశారని సమాచార, పౌరసంబంధాల శాఖ తెలిపింది.

తెలంగాణలో మీ ఆటలు సాగవు

ఆర్ఎస్ఎస్, బీజేపీ వికృత రాజకీయ క్రీడ

- విలేకరుల సమావేశంలో స్పేవ్ర జేపీసీ కన్వీనర్ టి.రవీష్
- భయపడేదిలేదు : రెంజర్ల రాజేష్
- చందా ఇవ్వలేదనే దాడి : టీచర్ మల్లికార్జున్

నవతెలంగాణ-సిటీబ్యూరో

'నాస్తికులు, మానవద్రోహులు, అభ్యుదయ వాదులు, ప్రశ్నించే వారిపై దాడులు చేసి, హత్యలు చేసి అరికారంలోకి రావడానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలు కాదు. పోరాటాల గడ్డ.. తెలంగాణ అడ్డా.. ఇక్కడ మీ ఆటలు సాగవు' అని స్పేవ్ర జేపీసీ కన్వీనర్ టి.రవీష్ హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం టీపీఎస్‌కేలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భీదాభిప్రాయం ఉంటే చట్ట ప్రకారం వెళ్లాలి తప్ప చట్టాన్ని చేతిలోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. కర్ణాటక, ఉత్తర భారతదేశం తరహాలో తెలంగాణలో అరికారంలోకి రావడానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్, మతోన్మాద సంస్థలు దాడులకు పాల్పడుతున్నాయని విమర్శించారు. కుట్రపూరితంగా దాడులు చేసి, మతోన్మాద గొడవలకు దారి తీసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనను ఎదురించి విజయం సాధించిన గడ్డ ఇది అని, సమ్మక్క సారక్క పుట్టిన గడ్డ ఇది అన్నారు. ఖైరి నరేష్ వెంట తిరిగే వారి మీద కూడా దాడులు చేస్తున్నారని, దళారులుగా ఉన్న పాటలే పాడుతున్న రెంజర్ల రాజేష్‌పై దాడి చేశారని, మాకు సరస్వతి దేవతలు లేరు, వారు మాకు చదువు చెప్పరని, మాకు చదువు చెప్పింది సావిత్రి బాయిపూలే' అన్న మల్లికార్జున్‌పైనా దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల పక్షపాత ధోరణి అవలంబిస్తూ, బాధితులపైనే కేసులు పెడుతున్నారని, ఈ విషయాన్ని డీజీపీ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. బాధితులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మనుస్మృతి మళ్లీ తెచ్చి హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని, 18వ శతాబ్దంలోని వర్ణ వర్గంతి సంచర్యంగా ఆయన పాలం జరిగినంగగా రాష్ట్ర వ్యాప్తంగా చెబుతామని, ఎవరు అధ్యకుంటారో చూస్తామని సవాల్ విసిరారు.

కోకస్సెన్ రూస్సీ(పీఓడబ్ల్యూ) మాట్లాడుతూ.. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడులు పెరిగాయన్నారు. (పేమ పెండ్లిలు చేసుకున్నవారిపై దాడులు జరుగుతున్నాయని అందోళన వ్యక్తం చేశారు.టీవీ5ఎడిఎస్ రాష్ట్ర కన్వినర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, బీజేపీ సంస్థలకు సైద్ధాంతికంగా ఎదుర్కొనే దమ్ములేక భౌతికదాడులకు పాల్పడుతున్నాయన్నారు. అడ్వకేట్ సురేష్ మాట్లాడుతూ.. దేశంలో ఆజాదీ నినాదం మతోన్మాదం గుండెల్లో రైళ్లు పరుగెత్తించిందన్నారు. ఖైరి నరేష్, మల్లికార్జున్, రెంజర్ల రాజేష్ ఘటనల్లో పోలీసులు ఉద్దేశపూర్వకంగా బాధితులపై కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు.

భయపడేదిలేదు..

రాజ్యాంగబద్ధమైన పోరాటాలకు అటంకాలు కలిగిస్తున్నారంటే, రాజ్యాంగం లేనప్పుడు ఈ మతోన్మాదులు ఎంత రెచ్చిపోయారో అర్థం చేసుకోవాలని సమత సైనిక్ దళ్ నత రెంజర్ల రాజేష్ అన్నారు. (పశ్నించే తత్వాన్ని అడ్డుకునే (పయత్నం చేస్తున్నారని, కానీ.. ఎవరో భయపడితే భయపడే వ్యాపం కాదన్నారు.

చందా ఇవ్వలేదనే అళ్ళకు.. టీచర్ మల్లికార్జున్

సరస్వతి మాతను నమ్ముకుంటే చదువు రాదు. విదేశాల్లో సరస్వతి మాత ఉంది? వారికి చదువు రావడం లేదా? మిమ్మల్ని మీరు నమ్ముకోవాలి.. ఎప్పుడో నాలుగు నెలల కింపట అన్న మాటను అప్పుపెట్టుకని, వినాయక చందా ఇవ్వలేదని నాపై దాడి చేసి, బలవంతంగా పూజలు చేయించారు' అని కోచగిరి టీచర్ మల్లికార్జున్ అన్నారు. ఈ సమావేశంలో స్పేవ్ర జేపీసీ కోలినరుద్ధు కోల జనార్ధన్, బొల్లి అదారాణి, పూలే సోషెన్ ఇంగ్టిట్ సంఘం నాయకులు రమేష్ (పావిడ, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఆశోకరెడ్డి, పీఓఎస్‌యూ నేత మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3కి 3.83 లక్షల దరఖాస్తులు : టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్ -3 పోస్టులకు 3,83,537 దరఖాస్తులొచ్చాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ బుధవారం ఒక (పకటన విడుదల చేశారు. వాటి సమర్పణకు ఈనెల 23వ తేదీ సాయంత్రం 5వ గంటలతో అవకాశముందని తెలిపారు. 1,363 గ్రూప్-3 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ.. డిసెంబర్ 30న నోటిఫికేషనను జారీ చేసిన విషయం తెలిసిందే. ఇతర వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

pnb Housing Finance Limited

రిజిస్టర్డ్ ఆఫీస్: 9వ అంతస్తు, అంట్రిక్ష భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001
ఫోన్: 011-23357171, 23357172, 23705414. Website: pnbhousing.com

బ్రాంచ్ ఆఫీస్: 4వ అంతస్తు, హెచ్ బ్లాక్, జెమినీ హౌసింగ్ సొసైటీ, ప్లాట్ నెం.2, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

తేదీనాటికి సవరించిన సబ్సక్రైబర్ అండర్‌స్టేజ్ (ఎసోసియేట్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ (1)తో చదువుకుని సబ్సక్రైబర్‌షిప్ & రిస్ట్రిక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ అండర్ రూల్స్, 2002 యొక్క రూల్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

నేను, సబ్సక్రైబర్‌షిప్ & రిస్ట్రిక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ అండర్ రూల్స్, 2002 (ఇమీదట "రూల్స్"గా పేర్కొనబడను) మరి హైదరాబాద్ బ్రాంచ్ ఆఫీస్ ఉన్న అంతర్భు, పోస్ట్ నెం.2, హైదరాబాద్-500034 యొక్క రూల్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద కలిగిన అధికారాన్ని ఉపయోగించుకుని, పైన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 యొక్క రూల్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసాను, దీనిలో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల లోపు మొత్తం బకాయిలు అనగా రూ.1,30,31,227.97/- (రూపాయలు ఒక కోటి ముప్పై లక్షల ముప్పై ఒక్క వేల రెండు వందల ఇరవై ఏడు రూపాయలు తొంభై ఏడు పైసలు మాత్రమే) మరియు ఒప్పందం తేదీ 16-11-2022 నుండి చెల్లింపు తేదీ వరకు వర్తించే ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మొత్తాలను చెల్లించమని రుణగ్రహీత మరియు సహ-దరఖాస్తుదారులు అయిన 1) NHL-HYD-06177398494 (లోన్ అకౌంట్ నంబర్) మరియు 2) LBVJW00000816548 (లోన్ అకౌంట్ నంబర్) మరియు 3) M/s. Dr.Rao Advanced Urology & Andrology Centre, ప్రొప్రైటర్ డా. వి. వెంకట్ రావు, 4) డా. వి. వెంకట్ రావు, 5) శ్రీమతి. వి. సుధారాణి, అందరినీ కోరడమైనది.

క్ర. సం.	రుణ ఖాతా నం.	రుణగ్రహీత పేరు మరియు చిరునామా (లు) / సహ-దరఖాస్తుదారు (లు)	రుణం రకం	తాకట్టుపెట్టిన ఆస్తి	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయిల మొత్తం
1.	NHL-HYD-06177398494 మరియు LBVJW00000816548	Mr.Ms. వి.వెంకటరావు రావు, ప్లాట్ నెం.12/94/D, 11, 14, 27 మరియు 210/44, వట్టినాగులపల్లి, మహబూబ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500081. కార్యాలయం వద్ద: ప్లాట్ నెం.813 మొదటి అంతస్తు, 8-3-1192/1/1, కుందన్‌బాగ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. Mr/ Ms. వెంకట రమణక్క, ప్లాట్ నెం.12/94/D, 11, 14, 27 మరియు 210/84, వట్టినాగులపల్లి, మహబూబ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500081. ఇంకా మరి.	N.A.	ప్లాట్ నెం.305, 3వ అంతస్తు, సైట్‌లో 3.5 & 6, సర్వే నెం.24/80 పార్ట్, సనుకలో కొమ్మిన, మహబూబ్‌నగర్ గ్రామం, మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, పిన్ కోడ్ నెం.509001 మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.306, పడమర: ఓపెన్ ప్లాట్, ఉత్తరం: 30 అడుగుల రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.304	16-11-2022	రూ.13,30,227.97/- (రూపాయలు ఒక కోటి ముప్పై లక్షల ముప్పై ఒక్క వేల రెండు వందల ఇరవై ఏడు రూపాయలు తొంభై ఏడు పైసలు మాత్రమే)

ప్రదేశం: హైదరాబాద్, తేదీ: 15-02-2023

అధీకృత అధికారి, పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ahlada Engineers a better tomorrow

AHLADA ENGINEERS LIMITED

(CIN: L24239TG2005PLC047102)
Registered office: Door No: 4 - 56, Sy No: 62 / 1 / A & 67,
Tech Mahindra Road, Bahadurpally, Dundigal-Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri Dist, Hyderabad - 500 043, Telangana.
Email: kodanda.cs@ahlada.com; Website: www.ahlada.com Tel No: 8766500811/ 9866500822

31.12.2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు స్టాండలోన్ ఆడిటెడ్ ఆర్థిక ఫలితాలు

(మిలియన్‌లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2022	ముగిసిన 9 నెలలకు 31-12-2022	ముగిసిన త్రైమాసికం 31-12-2021
1.	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	2,784.31	10,887.24	3,767.86
2.	కాలవ్యవధిలో పన్ను ముందు లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ బదిలంకు ముందు)	54.97	282.20	137.84
3.	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ బదిలంకు తరువాత)	54.97	282.20	137.84
4.	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ బదిలంకు తరువాత)	46.62	195.81	80.64
5.	కాలవ్యవధిని కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (ఆదాయపు కొరకు సమగ్రతతో లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	46.62	195.81	80.64
6.	ఈక్విటీ వాటా మూలధనం	1292.10	1292.10	1292.10
7.	వాటా ప్రీమియమ్ ఖాతా (రూ.10/- చొప్పున జారీ చేసిన ఈక్విటీ వాటా మూలధనం మినహా)	-	-	-
	ప్రతి వాటాకు ఆదాయం (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కోసం)			
	1. బేసిక్:	0.36	1.52	0.62
	2. డైల్యూటెడ్:	0.36	1.52	0.62

ముఖ్యాంశాలు:

ఎ) కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాల ఆడిటెడ్ ఆకౌంటింగ్ స్టాండర్డ్స్ ద్వారా తయారు చేయబడినవి. కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 133 ప్రకారం మరియు దీనితో పాటుగా కంపెనీస్(ఆడిటింగ్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 మరియుదానిని ప్రకారం తయారు చేయబడినవి.

బి) పై ఆడిటెడ్‌ఫు ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడిని మరియు **14.02.2023**న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆమోదించబడిని.కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్స్ వారు 31,డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల ఫలితాల రివ్యూ నిర్వహించిరి.

సి) ఈఎస్ ఓపి స్కీమ్ 2021లో ఎటువంటి మార్పులు చేయలేదు. ప్రైస్ ప్రొవిజ్ మళ్ళీమ్ నిర్ణయించలేదు. కాబట్టి ఎప్పెలైట్ సమానం అవుతుంది.

డి) గత సంవత్సరాల యొక్క అంకెలు/రీక్లాసిఫికేషన్ యొక్క అవసరానికి అనుగుణంగా సోక్ష్య చిత్రాన్ని ఇవ్వడానికి తగిన/ఫెలిక్ తీసుకుని రీక్లాసిఫై చేయబడినవి.

ఈ) కంపెనీ యొక్క ఆడిటెడ్ ఆర్థిక ఫలితాలు మరియు ఆడిట్ రిపోర్ట్ మరియు స్టాండలోన్ & కన్సాలిడేటెడ్ ఫార్మాట్‌లో ఫైలింగ్ యొక్క సారాంశం పై వివరణాత్మక ఫార్మాట్ కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.ahlada.com మరియు స్టాక్ ఎక్స్చేంజ్ యొక్క వెబ్‌సైట్‌లో www.nseindia.com వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.ahlada.com వద్ద "ఇన్వెస్టర్స్" కాలం వద్ద అందుబాటులో ఉన్నది.

For Ahlada Engineers Limited
సం/-
కె.సూర్య మోహన్ రెడ్డి
మేనేజింగ్ డైరక్టర్ DIN : 00090543

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 14-02-2023

SENTHIL INFOTEK LIMITED

157, Dhanalakshmi Society, Mahendra Hills, East Marredpally, Secunderabad-500 026. Telangana, INDIA
CIN No: L72200TG1997PLC026943

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలవ్యవధికి ఆడిటెడ్‌యేయని ఆర్థిక ఫలితాల నివేదిక

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన కొమ్మిది నెలలు		ముగిసిన సంవత్సరం
	31.12.2022	30.09.2022	31.12.2021	31.12.2022	31.12.2021	31.03.2022
	అనిల్ చేయనది			అనిల్ చేయనది		అనిల్ చేయనది
ఆపరేషన్ల నుంచి పూర్తి ఆదాయం	2.10	3.65	3.50	8.25	9.75	10.76
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికరలాభం (మినహాయింపుగల అటంకకు ముందు)	0.20	0.16	0.43	0.46	1.16	0.89
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికరలాభం (మినహాయింపుగల అటంక తరువాత)	0.20	0.16	0.43	0.46	1.16	0.89
పన్ను తరువాత కాలవ్యవధిలో నికరలాభం (మినహాయింపుగల అటంక తరువాత)	0.20	0.17	0.43	0.46	1.16	0.89
కాలవ్యవధిని కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	0.20	0.16	0.43	0.46	1.16	0.66
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	505.00	505.00	505.00	505.00	505.00	505.00
వాటా ప్రీమియమ్ ఖాతా (ముఖ విలువ రూ.10/-ల చొప్పున)	0.00	0.00	0.01	0.01	0.02	0.01
రిజర్వులు: (రూ)	0.00	0.00	0.01	0.01	0.02	0.01
ప్రతి వాటాకు ఆదాయం (రూ.10/-ల చొప్పున)						
బేసిక్ (రూ)	0.00	0.00	0.01	0.01	0.02	0.01
డైల్యూటెడ్: (రూ)	0.00	0.00	0.01	0.01	0.02	0.01

గమనికలు:

1) పై పేర్కొన్న ఆడిటెడ్‌ఫు ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13, ఫిబ్రవరి,2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ఆమోదించబడినవి.

2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్చేంజ్‌లతో దాఖలుచేయబడిన త్రైమాసిక మరియు వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పరిమాణాత్మక సారాంశం. త్రైమాసిక మరియు వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For Senthil Infotek Limited
సం/- (వేదుడ్ల వీచ్చంచి)
మేనేజింగ్ డైరక్టర్
DIN: 01256061

ప్రదేశం: సికింద్రాబాద్
తేదీ: 13-02-2023

PADMALAYA TELEFILMS LIMITED

Regd.Off : 8-3-222/1/23, Madhura Nagar, Yousuf Guda, Hyderabad - 500 038.

31,డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలు కాలవ్యవధి కోసం
ఆడిటెడ్‌యేయని ఆర్థిక ఫలితాల వివరాలకు

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన కొమ్మిది నెలలు		ముగిసినసంవ
		31.12.2022 Un Audited	30.09.2022 Un Audited	31.12.2021 Un Audited	31.12.2022 Un Audited	31.12.2021 Un Audited	31.03.2022 Audited
	ఆపరేషన్ల నుంచి పూర్తి ఆదాయం						
I	(ఎ) ఆపరేషన్ల నుంచి నికర విక్రయాలు/ఆదాయం	0	0	0	0	0	0
II	(బి) ఇతర ఆపరేటింగ్ ఆదాయం	4.50	7.55	7.61	17.05	12.86	17.86
III	ఆపరేషన్ల నుంచి పూర్తి ఆదాయం(నెట్)(ఎ+బి)	4.50	7.55	7.61	17.05	12.86	17.86
IV	వ్యయాలు						
	(ఏ) ఉద్యోగి (పయోజక వ్యయాలు	2.94	1.23	2.36	5.96	6.38	8.16
	(బి) ఇతర వ్యయాలు	1.48	14.11	8.05	18.62	17.41	35.55
	పూర్తి వ్యయాలు	4.43	15.34	10.41	24.59	23.79	43.71
V	పన్ను మరియు అసాధారణ మరియు వడ్డీ(ఎ)-(బి) & మినహాయింపు గల ఐటెమ్స్(1-4)	0.07	(7.79)	(2.80)	(7.54)	(10.93)	(25.85)
VI	లాభం/నష్టం పన్ను మరియు (3-5)	0.07	(7.79)	(2.80)	(7.54)	(10.93)	(25.85)
VII	ప్రత్యేక వ్యవహారాలు	0	0	0	0	0	0
VIII	కాల వ్యవధి కాలంనికర కొనసాగుతున్న ఆపరేషన్ల (3 నుంచి 6)	0.07	(7.79)	(2.80)	(7.54)	(10.93)	(25.85)
IX	కాల వ్యవధి కొరకు లాభం/నష్టం (9+12)	0.07	(7.79)	(2.80)	(7.54)	(10.93)	(25.85)
X	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (13+14)కాలవ్యవధి కొరకు సమ్మిళిత లాభం/నష్టం)(పన్ను ఆతర సమగ్ర ఆదాయం)	0.07	(7.79)	(2.80)	(7.54)	(10.93)	(25.85)
XI	రిజిందిన ఈక్విటీ వాటా మూలధనం (కొనసాగుతున్న ఆపరేషన్) 1) బేసిక్ 2) డైల్యూటెడ్	0.00 0.00	(0.05) (0.05)	0.00 0.00	(0.04) (0.04)	(0.01) (0.01)	(0.152) (0.152)
XII	ఈక్విటీ వాటా యొక్క లాభాలు (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్లు) 1) బేసిక్ 2) డైల్యూటెడ్	0.00 0.00	(0.05) (0.05)	0.00 0.00	(0.04) (0.04)	(0.01) (0.01)	(0.152) (0.152)

ముఖ్యాంశాలు:

ఎ) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 52 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌లతో దాఖలుచేసిన ఆడిటెడ్‌యేయని ఆర్థిక ఫలితాల సవరణాత్మక ఫార్మాట్‌ను పై పేర్కొన్నవి సారాంశం. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్‌ల & కంపెనీ వెబ్‌సైట్‌ల లభ్యంను.

బి) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 52(4) యొక్క నిబంధనలు (ఎ), (బి) (సి) మరియు (ఎల్ నుంచిని) అటంక సంబంధిత డిస్‌క్లోజర్స్ మినహా బిఎస్‌ఇ వంటకంపెనీ మరియు యూఆర్‌ఎల్-https://www.bseindia.com/stock-share-price/padmalaya-telefilms-ltd/padmalayat/532350/corp-announcements/ పై అక్సెస్ చేయవచ్చును.

సి) ఆకొంటింగ్ పాలసీలలో మార్పులు కారణంగా నికర లాభం/ నష్టం, పూర్తి సమగ్ర ఆదాయం లేదా ఏదేని ఇతర సంబంధిత ఆర్థిక అంశం(ల)పై (పభావం పూడిదగ్గ దాదాపు దిక్కులేదు.

డి) ఐసిసిఐ ఏఎస్ రూల్స్/ ఏఎస్ రూల్స్‌ను అమలులోనికి లభ్యే సమ్మిళిత నివేదికలో మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ బదిలంకు సర్దుబాటు చేయబడినవి, వర్తించనట్లుగా.

For PADMALAYA TELEFILMS LTD
Sd/-
CFO & COMPLIANCE OFFICER

Place : Hyderabad
Date : 14th February 2023

లావాదేవీలకు అనుమతినిచ్చిన ప్రకటన

ICICI Bank ఖాతాదారుడు: బాలాజీ ఎలక్ట్రికల్స్ ఏజెన్సీస్, 4/10, మైత్రీ ఎవెన్యూ, పోచమ్మవాళ్ళి సౌత్ మెయిన్ రోడ్, మేడ్చల్-500068.

ఎక్కడికి,
మీకు సంతకంచారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రూల్స్, 2002 మరియు సవరణలు) రూల్స్ (ఇమీదట "రూల్స్"గా పేర్కొనబడిన) రూల్ 3 యొక్క సబ్-రూల్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సరసు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దీనిని మీకోసం పేర్కొన్న చిరునామాకు మీవంటి నోటీసులు జారీచేయబడినది.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించలోటో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ (పజలకు నోటీసు ఇవ్వబడినగా, మీరు ఎప్పుడు ఇక్కడ పేర్కొన్న మొత్తం యొక్క రూల్ 8తో చదవబడిన సహిత సెక్షన్ 13(4) క్రింది అనుమతి/అధికారాలతో (పకారం

గిరిజన గోసే...

'రా'వ్రంలో గిరిజనాభ్యుదయం..', 'ఐది ఎరుగని ఆదివాసీ పల్లెలు..', 'అర్ధరాత్రి.. అటవీ ప్రాంతం.. మార్చమధ్యంలో ప్రసవం...' మూడు ప్రధాన తెలుగు పత్రికల్లో ప్రధాన శీర్షికలతో బుధవారం ప్రచురితమైన కథనాలివి. మొదటిది మొన్నటి బడ్జెట్‌లో గిరిజనులు, ఆదివాసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను వివరిస్తే... మిగతా రెండూ కనబడుతున్నాయి.

> ఈ రకంగా ఎనిమిదిన్నరేండ్ల నుంచి ఇప్పటిదాకా గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ వారి ఎదుగుదల మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే...' అనే చందంగా ఉండటం విషయకరం. అంటే వారికి కేటాయించిన నిధులను ఖర్చు చేయటం లేదా..? ఒకవేళ ఖర్చు చేసినా ఒక నిర్దిష్ట పద్ధతి లేకుండా వ్యయం చేస్తున్నారా..? లేక ఎలాగూ నోరు లేదు కదా అని ఎస్టీల నిధులను ఇతర రంగాలకు మళ్లిస్తున్నారా..? అనేవి ఇక్కడ తేలాల్సిన విషయం.

విద్య వైద్య రంగాలు బాగున్న దేశాలు, రాష్ట్రాలు అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నాయనేది అనుభవం చెబుతున్న నిజం. అవి రెండూ ప్రభుత్వ రంగంలో ఉండి... ప్రజలకు మెరుగ్గా సేవలందించగలిగితే మానవాభివృద్ధి సూచికలు పైకెత చ్చిన వైనమతయి. అని బడ్జెట్లలో అంకెలు, సంఖ్యల చుట్టూ తమ రాజకీయాలను తిప్పుతూ పబ్బం గడుపుకునే మన పాలకులు మాత్రం... ఆ రెండు రంగాలను కార్పొరేట్, ప్రయివేటుకు అప్పజెప్పేశారు. ఈ క్రమంలో మైదాన ప్రాంతాల్లో సైతం విద్య, ఆరోగ్యం పేదోడి దరికి చేరటం లేదు. ఇక అటవీ ప్రాంతాల్లోని గిరిపుత్రుకుల ఇవి అందని ద్రాక్షలే. కొద్ది నెలల క్రితం ఆదిలాబాద్ అటవీ ప్రాంతంలో ఒక గర్భిణీ.. ఆమె కడుపులో ఉన్న బిడ్డతో సహా మరణించిన హృదయ విదారక ఘటనను చూశాం. తాజాగా నిర్మల్ జిల్లాలోనూ అర్ధరాత్రి... అటవీ ప్రాంతంలో ఓ ఆదివాసీ మహిళ ప్రసవించింది. అంబులెన్సు రావటానికి కూడా దారిలేని దుస్థితిలో ఎడ్లబండే తొలుత ఆమెకు అంబులెన్సయింది. మరోవైపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల దుస్థితి... అక్కడి అవిద్య బిడ్డలను చదువులకు దూరం చేస్తున్నది. ఇవన్నీ ఆ జిల్లాలో అసలు బడులే లేని గ్రామాలు 20 వరకు ఉన్నాయంటే వారి పట్ల మన పాలకుల చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.

తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఎస్టీల అభివృద్ధికి మొత్తం రూ.89,838 కోట్లను కేటాయించినట్టు సర్కారు చెబుతున్నది. 2014-15లో రూ.4,539 కోట్లను కేటాయిస్తే... రాబోయే ఆర్థిక సంవత్సరాని (2023-24)కి రూ.14,388 కోట్లను కేటాయించినట్టు విత్త మంత్రి హరీశ్‌రావు శాసనసభలో ప్రకటించారు. ఈ రకంగా ఎనిమిదిన్నరేండ్ల నుంచి ఇప్పటిదాకా గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ వారి ఎదుగుదల మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే...' అన్న చందంగా ఉండటం విషయకరం. అంటే వారికి కేటాయించిన నిధులను ఖర్చు చేయటం లేదా..? ఒకవేళ ఖర్చు చేసినా ఒక నిర్దిష్ట పద్ధతి లేకుండా వ్యయం చేస్తున్నారా..? లేక ఎలాగూ నోరు లేదు కదా అని ఎస్టీల నిధులను ఇతర రంగాలకు మళ్లిస్తున్నారా..? అనేవి ఇక్కడ తేలాల్సిన విషయం. అది తేలితేనే అసలు సమస్యకు సిసలైన పరిష్కారం దొరుకుతుంది.

ఇక్కడే మనం ఒక విషయాన్ని కచ్చితంగా ప్రస్తావించుకోవాలి. కేరళలో మారుమూల ప్రాంతానికి చెందిన ఒకే ఒక విద్యార్థి కోసం అక్కడి వామపక్ష ప్రభుత్వం ప్రత్యేకంగా బస్సు నడుపుతున్నదంటూ పత్రికల్లో వార్తలొచ్చాయి. అంటే విద్యకు, ముఖ్యంగా బాలికా విద్యకు అక్కడి సర్కారు ఇస్తున్న ప్రాముఖ్యతేంటో విదితమవుతున్నది. ఈ నేపథ్యంలో ఇటీవల బడ్జెట్ సందర్భంగా మన ప్రభుత్వానినేత నొక్కి వక్కాణించిన విషయాన్ని గుర్తు చేసుకుందాం. 'మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేక పనులు చేశారు. కానీ ఆయన చేసిన పనులను చెప్పుకోలేకపోయారు. ఇప్పటి ప్రధాని చేసేదానికంటే చెప్పుకోవడం ఎక్కువ' అంటూ ఆయన తనదైన శైలిలో విమర్శనాస్త్రాలను సంధించారు. ఇది నిజమే. కానీ ఇక్కడ మనం కూడా అడ్డదిగుగున ఉన్న దళితులు, గిరిజనుల కోసం ఏం చేస్తున్నాం..? ఎలాంటి పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాం..? అని సత్యశితాలిస్తున్నాయా..? లేదా..? అనే ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఈ క్రమంలో ఎస్సీలు, ఎస్టీల అభివృద్ధి కోసం ఏనేకతమైన, శాస్త్రీయమైన ప్రణాళికలను రూపొందించుకోవాలి. వాటిని పక్కాగా అమలు చేయాలి. అందుకోసం నిబద్ధతతో పని చేసే అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. అప్పుడే ప్రధాన పత్రికలో రాసుకున్నట్లుగా... 'గిరిజనాభ్యుదయం..' సార్థమవుతుంది. లేదంటే మన రాతలు రాతలుగానే... నేతల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతాయి.

సంపాదకీయం

'రెడ్‌బుక్స్‌డే' ఉత్సవంలో భగత్‌సింగ్‌ను అధ్యయనం చేద్దాం...

ఫిబ్రవరి 21 రెడ్ బుక్స్ డేగా విశ్వ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ప్రపంచంలో ప్రతి సందర్భానికీ రోజులున్నాయి. ఆ రోజుల వెనకాల కొన్ని కథలూ, అర్థాలూ, ఆశలూ, ప్రేరణలూ, మేధొల్లాసాలూ ఉంటాయి. అలాగే పుస్తక దినోత్సవాలూ ఉన్నాయి. ఇవుడిది 'ఎరవస్తున్న దినోత్సవం'. ఎరువంటే విశ్వమ విపాస్రం. మార్పునకు సంకేతం. వుస్తకాలలో ఎరువు వుస్తకాలు వేరుగానే ఉంటాయి. ప్రపంచంలో గొప్ప సృజనాత్మకమైన విషయం ఏదైనా ఉన్నదంటే అది వుస్తకమే అంటారు మేధావులు. మరి ఎర్ర వుస్తకమంటే, నిత్యం శ్రమ చేస్తూ ప్రపంచ ప్రగతికి దోహదపడుతున్న అశేష ప్రజానీకపు ఆలోచనల ఆనుభవాల ఆశయ గుచ్ఛం. మానవులందరూ ఎదుర్కొంటున్న సమస్యలకు అనలు కారణాలేమిటో తెలిపి, వాటిని పరిష్కరించే మార్గాన్ని సత్యాన్వేషణ ద్వారా విశదపరిచే భావాల ఆచరణ సంపుటి. అందుకే ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 21 రెడ్ బుక్స్ డేగా నిర్వహించుకొంటూ సామూహిక వరణం చేసుకు తున్నారు. అంటే మనం తప్పక చదవాల్సిన, మన మనుగడ గురించిన గ్రంథాలను ఈ సందర్భంగా ప్రచారంలోకి తెస్తున్నారు. మహోన్నత ఆశయంతో ఈ వరద దినోత్సవాన్ని ఆరంభించారు. రెడ్‌బుక్‌డే కోరుకునేది ఏమంటే... భావ జాల రంగంలో మానవత్వంపై జరిగే అనాగరిక దాడులను, విధ్వంసాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన చైతన్యాన్ని అందించడం ఈ ముఖ్యమైన లక్ష్యం. అందుకు ఈ ఫిబ్రవరి 21నే ఎందుకు? అంటే, ఇదే రోజున 1848లో ప్రపంచ మహోన్నత మేధా సంపన్నులు, విప్లవ యోధులు కారల్ మార్క్సు, ఫెడరిక్ ఎంగెల్స్‌లు కలిసి పీడిత జన విముక్తి నిర్దాంతం పోరాట ప్రణాళిక అయిన 'కమ్యూనిస్టు మ్యానిఫెస్టో'ను లండన్‌లో వున్నత రూపంలో ప్రపథమంగా ప్రచురించి మానవాళికి అందించారు. ఆనాటి కమ్యూనిస్టు లీగ్ తరువున ఈ ప్రజాశకను వారు తీసుకొచ్చారు. ప్రపంచంలోని కార్మికులు, కర్షకులు వేసిన పోరాటంలో ప్రజాశికాంశాలు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. ప్రపంచాన్ని వ్యాఖ్యానించటం కాదు, దాన్ని మార్చాలి అని చెప్పిన మొదటి వుస్తకం ఇది. ఈ ఒక్క వుస్తకం అశేష శ్రామికజనులకు, వారి విముక్తికి మహా ఆయుధాన్ని అందించింది. అదొక పిడుగుపు ధ్వనించింది. ఆ వుస్తకంలోని వాక్యాలు మంటలై అంటుకున్నాయి. అందులో వివరించిన భావాలు సమాజ ఫవిపత్తును వెల్లడించాయి. కానీ అది కేవలం 23పేజీల వుస్తక మాత్రమే.

'కమ్యూనిస్టు ప్రజాశిక పెట్టుబడిదారీ వ్యవస్థ విధానం పొట్ట చీల్చి చూపింది. అందులోని దోపిడీ, హింస, అసంబద్ధత, అమానవత్వతను, అమానవీయతను తేటతెల్లం చేసింది. విప్లవాత్మకమైన ఆచరణ, ఒక కొత్త ఆశను అశేష జనావళికి అందించింది. ఫిబ్రవరి 21నే జరుపుకోవటానికి మరో రెండు కారణాలున్నాయి. కమ్యూనిస్టు మ్యానిఫెస్టోను గౌరవించి కోటంతో పాటు ఆ రోజు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కూడా ఒక సందర్భం. ప్రపంచ ప్రజలు తమ తమభాషలో చదువుకోవటానికి, విజ్ఞాన పొందటానికి, పరస్పర సంబంధాలు కొనసాగించటానికి తమ మాతృభాషను ఉపయోగించుకునే హక్కు ఉన్నదని తెలిపే రోజు. ఇక మూడవ కారణం భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, లెఫ్టవర్డ్ వుస్తక రచయిత గోవింద్ పన్సారేను హత్య గావించిన రోజు ఫిబ్రవరి 20. ఆయన స్మృతికి చిహ్నంగా, మతతత్వానికి వ్యతిరేకంగా, మితవాద శక్తుల దాడులకు వ్యతిరేకంగా ఆ రోజునకు ఎర్ర వుస్తక పరనం చేస్తున్నాం. పన్సారేను హత్య చేసినట్లుగానే ప్రజా ఉద్యమ నాయకులను, ప్రగతి శీలురను హతమారుస్తున్నారు.

> షహీద్ భగత్‌సింగ్‌ను తలచుకోగానే ఉరికొయ్యకు తలవంచని ధీరత్వం గుర్తుకొస్తుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్య కాంక్ష నినాదంతో పాటుగా జన విముక్తికై గొంతెత్తి పరిశీన "ఇంక్విలాబ్ జిందాబాద్" రణధ్వని ప్రతిధ్వనిస్తుంది. త్యాగానికి వెరవని వీరత్వం సూరణకొస్తుంది. ఆశయం కోసం అంతిమమై ప్రాణాన్ని తణప్రాయంగా అర్పించిన అమ రత్న గీతాన్ని వినిపిస్తుంది. ఆయన త్యాగధనుడే కాదు, శాస్త్రీయ అలోచనలతో ఈ దేశ ప్రజల విముక్తి కొరకు పనిచేసిన మార్క్సిస్టు మేధస్సు, విప్లవ సాధన పట్ల నిబద్ధత, చారిత్రక ఫౌతికవాద పద్ధతిలో ఆలోచించే సామర్థం మనకు కనిపిస్తాయి.

టునీషియాలో పోక్ బెలాయిడ్‌ను, దక్షిణాఫ్రికాలో క్రిస్ హనీని, బ్రెజిల్‌లో మరియా ఫ్రాంకోను, బోర్డాన్‌లో నాహెద్ హటర్‌ను, భారత్‌లో గౌరీలంకేష్, కల్బుర్గీలను ఇలా ఎంతోమంది ఉద్యమ కారులను మతోన్మాదులు పొట్టన పెట్టుకున్నారు. వారంతా ప్రపంచ ప్రగతి కోసం తమ ప్రాణాలను అర్పించారు. అందుకనే అంతర్జాతీయ లెఫ్ట్ ప్రచురణ సంస్థల సంఘం (ఇంటర్నేషనల్ యూనియన్ లెఫ్ట్ పబ్లిషర్స్) బయాఎలిపి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ఈ దినోత్సవాలు నిరపహించాలని పిలుపునిచ్చింది.

కె ఆనందాచారి

మనదేశంలో గత కొన్ని దశాబ్దాలుగా మితవాద, మతవాద శక్తులు లెఫ్ట్ ప్రచురణ సంస్థలను, రచయితలను, ప్రచురణకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పూనుకొంటున్నది. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ రోజురోజుకూ హరించిపోతున్నది. జర్నలిస్టుల మీద, రచయిత, కవుల మీద, కళాకారుల మీద, సినిమాల మీద, కళారూపాల మీద, నటుల మీద, పాటల మీద దాడులు జరుగుతున్నవి. దేశానికి అన్నం పెట్టే రైతన్నల మీద మేధావుల మీద మతతత్వ శక్తులు దాడులకు పూనుకొంటున్నారు. అసలు రాజ్యమే మతోన్మాద దానికి అనుగుణ నిలుస్తున్నది. శాస్త్రీయ ఆలోచనకు, హేతువాద ఆచరణకు విరుద్ధంగా మూఢవిశ్వాసాను, ఆచారాలను రాజ్యమే ప్రోత్సహిస్తున్నది. కరోనా విలయ తాండవం చేస్తున్నపుడు దీపాలు వెలిగించమని, గంటలు కొట్టమని పిలుపునిచ్చింది. గోవు మూత్రం తాగమని చెప్పింది. ఇవుడు గోవును కౌగిలించుకొమ్మని ఆదేశించింది. పీటర్‌పుండిట్ వ్యతిరేకంగా శాస్త్రీయ ఆలోచనను ప్రచారం చేయాల్సిన అవసరం మరింత పెరిగింది. ఇవుడిక మౌనాన్ని పీడి గొంతులు విప్పాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే రెడ్ బుక్స్ డేను వరస్పరించుకుని సైద్ధాంతిక విషయాలపై అధ్యయనం చేయాలి. దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలర్పించినవారి జీవితాలను, వారి ఆలోచనలను, ఆనుభవాలనూ చదవాలి.



ఈ ఫిబ్రవరి 21న రెడ్‌బుక్స్‌డేను భగత్‌సింగ్ ఆలోచనల జీవితాన్ని అధ్యయనం చేయాలని నిర్ణయం జరిగింది. నేడు మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్న సందర్భంలో పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అటంకాలను కలిపిస్తూ హక్కులను కాలరాస్తున్న పరిస్థితిలో భగత్‌సింగ్ ఆలోచనల అధ్యయనం మనకు దిశా నిర్దేశం చేస్తుంది. "భారత స్వాతంత్ర్య సమరయోధుల్లోను, విప్లవకారులు, సోషలిస్టులలోను అగ్రగణ్యుడిగా పెరిచిన వారిలో భగత్‌సింగ్ ఒకరు. అంతేకాదు, మన దేశంలో మొట్టమొదటి మార్క్సిస్టు సిద్ధాంత ఆలోచనలులో కూడా భగత్‌సింగ్ ఒకరు. అయితే ఆయన మార్క్సిస్టు దృక్పథాన్ని కలిగి ఉన్నారన్న విషయం చాలామందికి తెలియదు. ఆ కారణంగానే భగత్‌సింగ్ మొదలగు ఆయన సహచరులను మన దేశంలో గల బ్రాహ్మండమైన పేరు ప్రతిష్టలను కరరకాల అభివృద్ధి నిరోధకులు, మూఢవిశ్వాసపరులు, మతోన్మాదులూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం అక్షమంగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది" అని సెప్టెన వ్రమఖ చరిత్రకారులు ప్రొఫెసర్ బిపన్ చంద్ర మాటలు అక్షర సత్యం. భగత్‌సింగ్ విషయంలోనే కాదు, నేడు సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ విషయంలోనూ అదే జరుగుతోంది. ఏ రకమైన స్వాతంత్ర్యోద్యమ పారనతమూ లేని మతోన్మాద శక్తులు కొందరు యోధులను తమకను కూలంగా, తమ వారిగా ముద్ర వేయించుకోవటానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కానీ వాస్తవిక చరిత్ర దానిని తిరస్కరిస్తుంది. అబద్ధం లలో, అనత్యాలలో చరిత్రను నిర్మించలేదు. స్వాతంత్ర్యమ యోధుల విప్లవకర వాస్తవిక చరిత్రను, వారి ఆలోచనలను మనకు చేయాల్సిన అవసరం నేడున్నది.

షహీద్ భగత్‌సింగ్‌ను తలచుకోగానే ఉరికొయ్యకు తలవంచని ధీరత్వం గుర్తుకొస్తుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్య కాంక్ష నినాదంతో పాటుగా జన విముక్తికై గొంతెత్తి పరిశీన "ఇంక్విలాబ్ జిందాబాద్" రణధ్వని ప్రతిధ్వనిస్తుంది. త్యాగానికి వెరవని వీరత్వం సూరణకొస్తుంది. ఆశయం కోసం అంతిమమై ప్రాణాన్ని తణప్రాయంగా అర్పించిన అమ రత్న గీతాన్ని వినిపిస్తుంది. ఆయన త్యాగధనుడే కాదు, శాస్త్రీయ అలోచనలతో ఈ దేశ ప్రజల విముక్తి కొరకు పనిచేసిన మార్క్సిస్టు మేధస్సు, విప్లవ సాధన పట్ల నిబద్ధత, చారిత్రక ఫౌతికవాద పద్ధతిలో ఆలోచించే సామర్థం మనకు కనిపిస్తాయి. ప్రజలను మోసగించి తమ వర్గ ఆధిక్యతను, అధికారాన్ని న్యాయబద్ధం చేయడానికి మాత్రమే పాలక వర్గాలు, దోపిడీదారులూ మతాన్ని సృష్టించలేదని ఆనుభవం ఆంటారు. ప్రజలు మన్నుతిన్న పామల్లా పడినందేషు జీవించతకూ అలా తమ వర్గాలను ఏ కాలంలోనూ సమర్థుల చేతుల్లో పావుల్లా పడినందే వారిగా తయారు చేయడానికి కూడా వారు మతాన్ని వినియోగించుకుంటారని, దానికంటే మిన్నగా మతం మానవుల అశ్లక వధనే సృష్టించబడిందని, తన చుట్టూ వున్న సమాజ వాతావరణాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని తన జీవితాన్ని తన అభీనంలో ఉంచుకోవడంలో ఏవిధమైనవ్రమ దేష్టుడు మానవుడిని ఒక ఉపయోగకరమైన సాధనం కాగలదు' అని ఆయన చేసిన విశ్లేషణ మార్క్సు చేసిన రచనల అధ్యయనానికే ప్రతిబింబిస్తుంది. ఒక చారిత్రక పరిణామంలో ఏర్పడిన మతం తాలూకు విషయాల పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని భగత్‌సింగ్ ఎలా కనబడిందో కూడా మనకర్తమవుతుంది.

భగత్‌సింగ్ గొప్ప అధ్యయనశీల. ఆయన ఉగ్రవాద చర్యల నుండి మార్క్సిజం వైపునకు మరలడం ప్రారంభమైన తర్వాత విపరీతంగా వ్యవసాలు చదివాడు. రష్యన్ విప్లవం పైన, సోవియట్ యూనియన్ పైనా తనకు లభ్యమైన గ్రంథాలన్నింటినీ అధ్యయనం చేశాడు. వుస్తకాలు దొరకడం కష్టమైన సందర్భంలోనే సంపాదించి చదివాడు. వుస్తకాలు చదవడం విప్లవాత్మక చర్యగా భావించాడు. తన సహచరులు చేత చదివించడమూ చేశాడు. 'సిద్ధాంతం అధ్యయనం ద్వారా విప్లవ కత్తి మరింతగా పదునెక్కుతుంది' అని ఉద్ఘాటించాడు. భగత్‌సింగ్ సొందర్యారాధకుడు. సంగీత మన్నా, కళలన్నా మంచి అభిరుచి. మంచి హాస్యప్రయుడు, గొప్ప స్నేహశీలి. అంతేకాదు ఆయన రాసిన వ్యాసాలు, కరపత్రాలు, 'నవ జవాన్ భారత్ సభ ప్రణాళిక' మొదలైనవన్నీ ఆతని భాషా నైపుణ్యాన్ని తెలియజేస్తాయి. ఆ విప్లవ పేరుని జీవన గమనాన్ని చూసి, ఆతనితో నడిచిన శివవర్మ రచించిన ఈ వ్యాసకు భగత్‌సింగ్ జీవితాన్ని ఆతని ఆలోచనను ఎంతో అద్భతంగా ఆవిష్కరిస్తుంది. శివవర్మ తదనంతరం కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)లో పనిచేశారు. ఫిబ్రవరి 21 రెడ్ బుక్స్ డే సందర్భంగా విప్లవ పేరుని చదవడం మహోత్సేజాన్ని అందిస్తుంది. మతత్వ ఫాసిస్టు శక్తుల ఆలోచనలు ప్రబలుతున్న సందర్భంలో స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవకారులు కోరుకున్న సమాజ నిర్మాణం జరగకపోగా తిరోగమనం పాలవుతున్న తీరు అగతకమవు తుంది. కర్తవ్యమూ బోధపడుతుంది. వారి జీవితాలు మన అవరణకు సూర్తినిస్తాయి.

రెడ్‌బుక్స్ డే లక్ష్యాల్లో ముఖ్యమైనటువంటి మానవీయతను నిలబెట్టుకోవటం, అందుకు నేడు ఎదురవుతున్న సవాళ్ల పట్ల అవగాహనను పెంచుకుని సైద్ధాంతిక అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. భగత్‌సింగ్ పేరిట, ఆలోచనలు మనకది అందిస్తాయి. ఫిబ్రవరి 21 నుంచి భగత్‌సింగ్ వర్ధంతి మార్చ్ 23 వరకు అధ్యయన మాసోత్సవంగా ఈ రెడ్‌బుక్ డేను జరుపుకోవటం వల్ల భావితరాలకు విప్లవ చైతన్యాన్ని అందించగలుగుతాం! ప్రేరణాత్మక జీవితం భగత్‌సింగ్‌ది. మన అవరణకు ఆలోచనకు వదును పెంచుతుంది. ఇదిక అధ్యయనోత్సవం కుప్రపంచ మలిల ల్యాలపై, అధ్యాలపై, అనత్యాలపై చేసే అక్షర యుద్ధం. వుస్తకం చదివేది చదువుకోవటానికే కాదు, సమాజ చుష్టతాన్ని తరిమికొట్టేందుకు. మంచి వైపు నిలబడేందుకు. రెడ్‌బుక్స్ డే' వర్ధిల్లాలి!

సెల్: 9948787660

వార్తలందు ధరణి వర్తిల్లు

కె శాంతారావు
9959745723

శివ్యుడు: హూశారా హూశారా గురువుగారూ.. 'నవిపోరుదు గాక నాకేటి సిగ్గు' అన్న చందాన ఇవుడికి కేంద్ర సారుని బీబిసి వార్తా సంస్థపైనే ఇంకంబాట్స్ దాడులు చేయస్తుంది. పైగా ఆది దాడులు కాదు ఉత్తత్తి సర్వేలే అని అబద్దాలు ఆడుతుంది. ఎంతవాడుకం?

గురువు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇరకాటంలో పడిగందరగోళానికి లోనవుతున్నపు ని మాటలే చెప్పతున్నాయి శిష్యా. ప్రజాస్వామ్యంలో కక్షసాధింపు చర్యలు సమర్థనీయం కాదు. ఎంతటి నేతైనా ప్రజల మీలుకోరి తమ తప్పులను, లోపాలను సరిదిద్దుకోవాలిందే.

శివ్యుడు: ఈ బీబీ దాడులను మీరు కక్షసాధింపు చర్యలు అని ఎలా చెప్పగలుగుతున్నారు?

గురువు: ఇండులో రహస్యం ఏమంది. 2002 గుజరాత్‌లో జరిగిన నరమేధంపై సుప్రీంకోర్టు ప్రధాని మోడీకి క్లీన్‌చిట్ ఇచ్చాక, ఇపుడు ఇలా ఆధారాలు... అదీ ఒక విదేశీ వార్తా సంస్థ, ఆనాటి వార్తా కథనాలను మరల తెరమీదకు తీసుకురావడం ఏమిటి?' అని బీబీసీ మండిపోతున్నది.

శివ్యుడు: పుండు మీద కారం చల్లినట్లు ఉంటుంది కదండీ.

గురువు: వేరే చెప్పాలా 'ఇండియా', ది మోడీ క్వశ్చన్ పేరిట రెండు భాగాలుగా బీబీసి డాక్యుమెంటరీలు తాజాగా విడుదల చేసింది. ఆ నరమేధంలో కల్పితంగా మోడీ పాత్ర ఉందని బీబీసి తేల్చేసింది. మోడీ గూడుపుఠాణి, గూడుకట్టిన మత విదేషాన్ని నిర్ధంరంగా ఎండగట్టింది. ఇది తప్పులోతేనే ఇపుడే దాడులు. ఇంతకు ముందు ఈ బీబీసి డాక్యుమెంటరీలను బ్రిటన్ వంటి దేనికల ద్వారా ప్రచారం కావడాన్ని నిషేధించింది బీజేపీ.

ఆయితే ఈ సాంకేతిక యుగంలో ఇలాంటి వప్పలేవీ ఉడకవని తర్వరలోనే తెలుసుకుంది. ఆ డాక్యుమెంటరీలు చూడవద్దని నిషేధించలేదు, సెహ్వరికులు సెహ్వరిస్తే కొద్దీ. వాటిని సామూహికంగా చూడటం యావ హళ్ళుగా బీబీసి ప్రణాళిక. ముఖ్యంగా విద్యార్థిలోకం, ఢిల్లీ జవహర్‌లాల్ యూనివర్సిటీ, బెంగాల్ జాదవ్‌పూర్ యూనివర్సిటీ తదితర విశ్వవిద్యాలయాల్లో సామూహికంగా తిలకించి మోడీకి ప్రతిసవాలు విసిరింది.

శివ్యుడు: ఆ... ఆ... ఐంత తతంగం జరిగిందా గురువుగారూ...

గురువు: లేకపోతే ఏమిటి శిష్యా. గతంలోనే గుజరాత్ నరమేధంపై ఎన్నో నివేదికలు వచ్చాయి. నిజ నిర్ధరణలు జరిగాయి. ప్రగతిశీల మేధావి వర్గానికి ఇదంతా తెలిసిందే. అయితే ఇవుపు నాటి గుజరాత్ ముఖ్యమంత్రి, నేటి ప్రధాని అయిన మోడీని నిష్టనిలువునా బోనులో నిలబెట్టి పోస్టిగా చూపడమే బీజేపీకి మింగుడు పడటం లేదు. మరో ప్రత్య మోడీ ఆకాశానికి ఎత్తిన గోదీ మీడియా ప్రచారం ఐంతా పటాపంచలైంది.

శివ్యుడు: అదా సంగతి.

గురువు: శిష్యా మనం ఎప్పుడూ మీడియాను రెండు విధాలుగా చూడాలి ఉంటుంది. ఒకటి పాలకవర్గాలకు భజన చేసే మీడియా. రెండు, ప్రజల పక్షాన నిలబడి పాలకవర్గాన్ని ప్రశ్నించే మీడియా. అందుకే సర్వేపేరుతో జరుగుతున్న ఈ దాడులిద్దరూ భారత ఎడిటర్స్ గిల్డ్ తీవ్రంగా ఖండించింది. అధికారపార్టీ అక్రమ చర్యలను విమర్శించే మీడియాను ప్రభుత్వం వేధిస్తుందని చెప్పడానికి ఇదే నిదర్శనమని పేర్కొంది. భారత్ ప్రెస్ క్లబ్ అయితే మీడియామ చెదిరిందించాకి అధికార దుర్వినియోగం చేయవద్దని హెచ్చరించింది. అలాగే జర్నలిస్ట్ ప్రొటెక్ట్ కమిటి, ఏపీడ్ఫ్, ఏతెట్ వోర్డర్, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి అంతర్జాతీయ సంస్థలు సైతం ఈ దాడుల్ని తప్పపడుతున్నాయి.

శివ్యుడు: కోతివుండు ప్రమ్మ రాక్షసి అయిందన్న మాట.

గురువు: అన్నమాట కాదు. ఉన్నమాట. అంతలేసి ఆదాని ఆర్థిక మహాకుంభకోణాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీనే దర్యాప్తు చేయించాలని ఒక ప్రత్య మేం డిమాండ్ చేస్తుంటే, పార్లమెంటు వెలుపల బీజేపీ ప్రభుత్వం మరోప్రత్య ఇలా బీబిసిపై దాడులు చేయిస్తున్నదని ప్రతిపక్షాలు విమర్శించాయి. విశ్వాసాపైనా, మీడియాపైనా ఇలా కక్షసాధింపు దాడులు జరిగితే ప్రజాస్వామ్యం ఎలా మనలుగుతుందని ఆందోళన వెలిబుచ్చాయి, ప్రశ్నించాయి.

శివ్యుడు: ఆలనా గురువుగారు. చెప్పండి.. చెప్పండి..

గురువు: ఇలా తయచుకుంటే చెప్పలకు కొదవా అన్నట్లు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రధాని అదే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా వ్యవహరించడాన్ని ఇపుడు యావత్ ప్రపంచం సున్నంగా తిలకిస్తున్నది. మోడీ కరంకితి చరిత్రలో ఈ బీబీసిపై దాడి మరో నిరంకశ పర్వం అయింది.

శివ్యుడు: ఎలా.. ఎలా.. ఎలా...

గురువు: బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ అనే బీబిసి వార్తా సంస్థ ఈ నాటిది కాదు. దాదాపు వందేండ్ల చరిత్ర దానికి ఉన్నది. విశ్వవ్యాప్తంగా విశ్వసనీయత ఉన్న వార్తా సంస్థ. ప్రపంచ మంతటా ఏభైకోట్లకు పైగా పాఠకులు, శ్రోతలు, వీక్షకులు బీబిసికి ఉన్నారు. ఏడేండ్లలో లేనంతగా మన దేశంలోనే ఆయన్నర కోట్లమంది ఉన్నారు. ఈ సంఖ్య ఐంకా పెరుగుతూ ఉన్నది. బీబిసిలో ప్రచారమైంది నిజమైన నిజాన్ని వార్తా అనే అభిప్రాయం ఎట్టిపరిస్థితుల్లో ఉన్నది. అందుకే సత్య నిష్ఠ గలిపమ్మలు ఏనాటి నుండో ఒక లోకికాన్ని ఆటంకిస్తున్నారు.

శివ్యుడు: ఏమని?

గురువు: 'వార్త లందు ధరణి వర్తిల్లు' అని.

గోవింద్ పన్సారే స్ఫూర్తి... టోల్‌గేట్ ఉద్యమాలు

ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ కంపెని ఐ.ఆర్.బి. (ఐడియల్ రోడ్ బిల్డర్స్) మహారాష్ట్ర లోని కొల్హాపూర్‌లో రోడ్లను నిర్మించింది. తన కంపెని అధికారికంగా వనులు చేయవలసిన దాని కంటె రెట్టింపు రునం ఏండ్ల తరబడి వనులు చేసింది. దీనికి వ్యతిరేకంగా శ్రీకశీపులు గోవింద్ పందరీనాథ్ పన్సారే ఉద్యమాలు నడిపారు. ఎన్.డి.పాటిల్ వంటి ప్రముఖ నాయకులతో కలిసి టోల్ గేట్ రునమును ఆపడంలో ప్రధాన పాత్ర పోషించారు.

సంగీతరెడ్డి హేమమంతరెడ్డి

ప్రపంచీకరణ ఆమలులో భాగంగా ఇతర రాష్ట్రాల కంటే ముందుగా మహారాష్ట్రలో బీజేపీ-శివసేన మిశ్రమ ప్రభుత్వం 1990 ల మధ్యలో 'సిద్ధింపు-నిర్దహింపు-ఐబిలిచేయి' పద్ధతిలో రహదారునను (ప్రయివేటీకరించి, నిర్మాణ, నిర్వహణలను ప్రయివేట్ కంపెనీలకు అప్పజెప్పి 'టోల్ గేటును ప్రవేశ పెట్టింది. ఆశోక్ బిల్డ్ కాన్, ఐ.ఎల్. అండ్ ఎఫ్.ఎస్. ట్రాన్స్‌పోర్టేషన్, సద

విటమిన్లు మెండుగా

ప్రస్తుత పరిస్థితుల్లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారం తీసుకోవడం చాలా అవసరం. విటమిన్ ఎ, బి, సి, డి మెండుగా ఉండే ఈ వంటకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

క్యారెట్ మెంతి కూర

కావల్సిన పదార్థాలు: నాలుగు పలకలుగా కోసిన క్యారెట్ ముక్కలు – రెండు కప్పులు, మెంతి ఆకులు – రెండు కప్పులు, నూనె – రెండు టీస్పూన్లు, జీలకర్ర – అర టీస్పూను, ఉల్లిగడ్డ ముక్కలు – ముప్పావు కప్పు, పచ్చిమిర్చి – ముక్కలు – టీస్పూను, వెల్లుల్లి తురుము – టీస్పూను, పసుపు – పావు టీస్పూను, ధనియాల పొడి – రెండు టీస్పూన్లు, ఉప్పు – తగినంత.

తయారు చేసే విధానం: కడాయిలో నూనె పోసి వేడి చేసి, జీలకర్ర వేయాలి. అది చిటపటలాడాక ఉల్లిగడ్డ ముక్కలు, ఆ తర్వాత పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి తురుము వేసి కాసేపు వేయించాలి. ఇప్పుడు తురుమిన మెంతాకులు, పసుపు, ధనియాల పొడి వేసి బాగా కలిపి కాసేపు ఉడికించాలి. తర్వాత క్యారెట్ ముక్కలు, ఉప్పు, కప్పు నీళ్ల పోసి మూత పెట్టి క్యారెట్ ముక్కలు మెత్తగా అయ్యేంత వరకు ఉడికించాలి. ఈ కూర అన్నం, చపాతీల్లోకి చాలా బాగుంటుంది.

విటమిన్ - ఎ
ఏముకలు, దంతాలు, జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. రేచీకటిని దరిచేరనీయదు. చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది. ఈ విటమిన్ క్యారెట్, మోరంగక్ర, పాలకూర, ఎర్ర మిర్చిల్లో ఉంటుంది.

మినపప్పు కూర

కావల్సిన పదార్థాలు: పొట్టు మినపప్పు – కప్పు, పెరుగు – అరకప్పు, నూనె – రెండు టీస్పూన్లు, జీలకర్ర – అర టీస్పూను, ఇంగువ – పావు టీస్పూను, కరివేపాకు – రెబ్బ, పచ్చిమిర్చి – పేస్టు – టీస్పూను, అల్లం పేస్టు – అర టీస్పూను, ఉప్పు సరిపడా, కొత్తిమీర తురుము – రెండు టేబుల్ స్పూన్లు.

తయారు చేసే విధానం: పొట్టు మినపప్పును శుభ్రంగా కడగాలి. ప్రెషర్‌కుక్కర్‌లో ఒకటిన్నర కప్పుల నీళ్లపోసి మూడు చుక్కల విజిల్ వచ్చే వరకు ఉడికించాలి. గిన్నెలో ఉడికించిన మినపప్పు వేసి దాంట్లో పెరుగు, ఒకటిన్నర కప్పుల నీరు పోసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర, ఇంగువ, కరివేపాకు వేసి వేయించాలి. తర్వాత పచ్చిమిర్చి, వెల్లుల్లి తురుము వేసి కాసేపు వేయించి తర్వాత మినపప్పు మిశ్రమాన్ని జతచేసి బాగా కలుపుతూ కాసేపు ఉడికించి దించేయాలి. చివరగా కొత్తిమీర తురుము వేయాలి. రోటీలలో రొండే బాగా చాలా బాగుంటుంది.

విటమిన్ - బి
నరాలు సక్రమంగా పని చేయడానికి, ఎర్రరక్త కణాలు ఏర్పడటానికి, రక్తహీనతను నివారించడానికి, మెదడు చురుగ్గా పని చేయడానికి, జీవక్రియ సక్రమంగా జరగడానికి విటమిన్ - బి6, బి-12, బి-9 ఉపకరిస్తాయి. మాంసం, కోవెల్, చేప, సముద్ర ఉత్పత్తులు, గుడ్లు, పాల నుంచి ఇవి లభిస్తాయి.

అరెంజ్ పోహా

కావల్సిన పదార్థాలు: అటుకులు – కప్పు, నన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలు – రెండు, నన్నగా తరిగిన పచ్చిమిర్చి – రెండు, ఆవాలు – అరటీస్పూను, కరివేపాకు – రెబ్బ పసుపు – పావు టీస్పూను, కారం – టీస్పూను, నూనె – టేబుల్‌స్పూను, తాజా ఆరెంజ్ జ్యూస్ – ముప్పావు కప్పు, ఉప్పు – తగినంత, నానబెట్టిన ఎండుద్రాక్ష – రెండు టేబుల్ స్పూన్లు.

తయారు చేసే విధానం: అటుకులను రెండుసార్లు కడిగి నీళ్ల పోయేలా జాలీలో వేయాలి. వీటిని కమలారసంలో కాసేపు నానబెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి ఆవాలు, కరివేపాకు, ఉల్లిగడ్డ ముక్కలు వేసి తక్కువ మంట మీద వేయించాలి. దీంట్లో అటుకులు వేసి మరికాసేపు వేయించి మూతపెట్టి మగ్గించాలి. దించిన తర్వాత ఐదు నిమిషాలాపాటు అలాగే ఉంచిన తర్వాత మూత తీయాలి. చివరగా నానబెట్టిన ఎండుద్రాక్షతో అలంకరించాలి.

విటమిన్ - సి
ఈ విటమిన్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. నిమ్మజాతి పండ్లు, బొప్పాయి, స్ట్రాబెర్రీలు, బ్రకోలీ, ఆకుకూరలు నుంచి లభిస్తుంది.

పుట్టగొడుగుల కూర

కావల్సిన పదార్థాలు: పుట్టగొడుగులు – వంద, నూనె – మూడు టీస్పూన్లు, చిన్న దాల్చిన చెక్క – ఒకటి, జీలకర్ర – అర టీస్పూను, నన్నగా తరిగిన ఉల్లిగడ్డ – ఒకటి, అల్లం – వెల్లుల్లి పేస్టు – టేబుల్ స్పూన్, చిన్నగా కోసిన టొమాటోలు – రెండు, పసుపు – అర టీస్పూను, గరం మసాలా పొడి – అర టీస్పూను, ఉప్పు – తగినంత, కారం – సరిపడా, జీడిపప్పు పేస్టు – పావు కప్పు, కొత్తిమీర తురుము – రెండు టేబుల్‌స్పూన్లు, కసూరిమేథి – అరటీస్పూను.

మసాలా పొడికి: ధనియాలు – టీస్పూను, జీలకర్ర – అర టీస్పూను, మిరియాల పొడి – పావు టీస్పూను, ఎండుమిర్చి – నూలు.

తయారు చేసే విధానం: ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండుమిర్చిని నూనె లేకుండా వేయించి పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర, దాల్చినచెక్క వేయాలి. దీంట్లో ఉల్లిగడ్డ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు వేసి తర్వాత ఉమాటా ముక్కలు వేసి నూనె పైకి తేలేంత వరకు ఉడికించాలి. దీంట్లో పసుపు, గరం మసాలా పొడి, ముందుగా తయారుచేసి పెట్టుకున్న మసాలా పొడి, ఉప్పు వేసి ఉడికించాలి. ఇప్పుడు పుట్టగొడుగు ముక్కలు వేసి వేయించి పైన మూతపెట్టాలి. తర్వాత కప్పు నీళ్ల పోసి, జీడిపప్పు పేస్టు వేసి తర్వాత టమాటా ముక్కలు వేసి నూనె పైకి తేలేంత వరకు ఉడికించాలి. చివరిగా కొత్తిమీర తురుము, కసూరిమేథి వేసి బాగా కలిపితే బాగుంటుంది.

విటమిన్ - డి
ఏముకలు, దంతాలను దృఢంగా ఉంచే ఈ విటమిన్ సాల్మన్ చేపలు, క్యాట్‌ఫిష్, ఆల్బిన్‌పల్లు, పాలు, గుడ్లు, పుట్టగొడుగులు, సూర్యరశ్మి నుంచి లభిస్తుంది.

పెరుగుతో అరటిపండు

ప్రస్తుత రోజుల్లో మన జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. రాత్రిపూట అలస్యంగా ఆహారం తీసుకోవడం, ఆయిల్ ఫుడ్ ఎక్కువగా తినడం, ఇతర చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో కడుపు సమస్య కారణంగా మరిన్ని ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆహారం సరిగా జీర్ణం కావడము మలబద్ధకం ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో మార్పులు చేసుకోవటం మంచిదంటున్నారు ఆహార నిపుణులు. ఏ ఏమైనా వేసవి కాలం ప్రారంభం కానుంది. కాబట్టి పెరుగు, అరటిపండును సరిగ్గా ఉపయోగిస్తే మంచి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చంటున్నారు. ఈ రెండు మార్కెట్లో చాలా తొలగా లభిస్తాయి కూడా. మీ శరీరానికి ఎంతో ఆరోగ్యకరమైనవి. మలబద్ధకం సమస్యను నివారించగలుగుతాయంట్నారు.

మలబద్ధకం నుండి ఉపశమనం: మలబద్ధకంతో బాధపడేవారు ఆల్సాహారంలో అరటిపండు, పెరుగు తీసుకోవాలి. ఈ రెండు ఆహారాలు మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. మలబద్ధకం సమస్యను అధిగమించేందుకు కూడా ఇవి మేలు చేస్తుంది. అరటిపండు, పెరుగు కలిపి తింటే ఎన్నో లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. అదనంగా ఇందులో విటమిన్లు, కాల్షియం, ఖనిజాలు కూడా ఉన్నాయి. అరటిలో బరన్, విటమిన్లు, ఫైబర్ ఉన్నాయి. ఇది మీ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మీరు ఆల్సాహారం సమయంలో ఈ రెండు ఆహారాలను తీసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల రోజంతా శక్తి లభిస్తుంది.

పెరుగుతో కలిపి తింటే: అరటిపండ్లు తినడం వల్ల ఇంకా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఫైబర్, పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. దీని కారణంగా కాల్షియం శోషణ జరుగుతుంది. ఆల్సాహారంలో అరటిపండు, పెరుగు చేర్చడం వల్ల మీ ఎముకలు దృఢంగా ఉంటాయి. అరటిపండుతో పాటు పెరుగు తింటే కొవ్వు కరుగుతుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. అలాగే దీనిని తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

మరకలు పోవాలంటే..?

ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారతో మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయంట. అవేంటంటే చూద్దాం...

- ఫ్లవర్‌వాజుల్లో నీళ్ల మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి.
- బేక్ చేసిన బిస్కెట్లూ, పఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నముంతలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి.
- దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్ని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి నమ్ముతో తుడిస్తే మరక మాయమవుతుంది.
- చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది.

సహజ మెరుపు కోసం



సరిగ్గా ఏడైనా వేడుక ఉంటుందా వచ్చేస్తుందండీ పింపుల్. అందంగా కనిపించాలనుకున్నవుడే అలనట వేధిస్తుంటుంది. ప్రత్యేక రోజుల్లో మీరీ ఇదే పరిస్థితా? మెరిపించే చిట్కాలివిగో..

- చేవ పాడిలో తగినన్ని గులాబీ రేకులు కలిపి ముఖానికి పట్టించేయండి. ఆరాక తడిచేసుకుంటూ వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. మొదిమల పరిమాణాన్ని తగ్గించడమే కాదు చర్మానికి లోతైన శుభ్రత.
- నిద్ర లేకపోవడం వల్ల ముఖం కాంతి విహీనంగా తయారవుతుంది. అందుకే ఉదయం లేవగానే ముఖాన్ని శుభ్రం చేసుకొని కొద్ది లేదా బాదం నూనెను ముఖానికి, ఒంటికి పట్టించేయండి. స్నానం తర్వాత విటమిన్ ఇ నూనెలున్న మాయశ్చరైజరిని రాస్తే సరి.
- బియ్యప్పిండి, బాదం పొడి, శనగపిండిల్లో ఏదో ఒకదాన్ని టేబుల్ స్పూను తీసుకొని దానికి రెండు చెంచాల పాలపొడి, తేనె కలిపి ముఖానికి అయిదు నిమిషాలు రుద్దేయండి. ఆపై నన్నిన పండు లేదా టొమాటోగానీ, ఆలారసం కానీ పట్టింది ఆరాక కడిగేస్తే సహజ మెరుపు వచ్చేసినట్టే.

కొండగట్టుకు రూ.500 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

కళ్యాణ కట్ట, పుష్కరిణిని అభివృద్ధి చేస్తాం' అని ముఖ్యమంత్రి కేసీఆర్ కొండగట్టు అంజన్నక్షేత్ర అభివృద్ధిపై మాట్లాడారు. రెండున్నర దశాబ్దాల తరువాత జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని ఈ క్షేత్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా కొండగట్టు ప్రాంతాన్ని వీక్షించారు.

అలయ విస్తరణకు సేకరించాల్సిన భూమిని, సంబంధించిన అంశాలపై లోకేషన్ మ్యాపులో వూర్తిగా పరిశీలించారు. అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో రెండుగంటలకుపైగా సమీక్షించారు. యాదాద్రి తరహాలో కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని రూపురేఖలుమారిన ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఖ్యాతక్షేత్ర ప్రాజెక్టు కోసం మొత్తంగా రూ.600కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. వచ్చే రోజుల కిందటే రూ.100కోట్లు మంజూరు చేసిన సీఎం.. మరో రూ.500కోట్లు ఇస్తామని చెప్పారు. కొండగట్టుపైకి ఘాటీరోడ్డును ఎలాంటి ప్రమాదాలకూ తావులేకుండా పునరుద్ధరించాలన్నారు. నిధులకు ఎలాంటి కొరతా లేదని, అవసరమైతే రూ.వెయ్యి కోట్లు కేటాయించేందుకు సైతం సిద్ధంగా ఉన్నామని చెప్పారు. యాదగిరిగుట్ట అలయ నిర్మాణం సమయంలో చేపట్టిన సూక్ష్మ పరిశీలన, విస్తృతస్థాయి సమావేశాల మాదిరి అంజన్న ఆలయ పునరుద్ధారణం, అభివృద్ధి పనులు కూడా చేపడతామని చెప్పారు. ఏటా లక్షలాది మంది దీక్ష చేపడారని, వారికి అన్ని సౌకర్యాలతో కూడిన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ నిర్మాణానికి సంబంధించి శిల్పులను సమకూర్చాలని ఆర్కిటెక్ట్ ఆనంద్ సాయికి సూచించారు. సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత, వ్రభుత్వ చీఫ్‌విప్ వూన ప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, డాక్టర్ సంజయ్ కుమార్, రసమయి బాలకిషన్, బాల్క సుమన్, జీవన్ రెడ్డి, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్ సహా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బీబీసీ విశ్వసనీయత ఎంతో గొప్పది..

(మొదటిపేజీ తరువాయి)

కామెడీగా కనపడుతోంది" అని అన్నారు.

రిషి సునాక్ సుందర ఆత్మంత పేలవం..

ఐటీ దాడులపై బ్రిటీష్ వ్రభుత్వం, ఆ దేశ వ్రధాని రిషి సునాక్ స్పందించిన తీరును కూడా ఎన్.రామ్ తప్పుబట్టారు. బ్రిటీష్ వ్రభుత్వం, రిషి సునాక్ సుందర ఆత్మంత పేలవంగా ఉందన్నారు. బ్రిటన్ వ్రధాని రిషి సునాక్ ఈ విధంగా స్పందించడం చాలా కొత్తగా ఉందన్నారు. "ఆత్మగౌరవం కలిగిన వ్రభుత్వంగా బ్రిటన్ నుంచి నేను ఆశించిని స్పందన రాలేదు. మోడీ సర్కార్ చర్యలపై ఆందోళన వ్యక్తం చేస్తుందని ఆంచనవేశాను. రిషి సునాక్ చాలా కురచగా కనపించారు"అంటూ ఘాటుగా విమర్శించారు. మంగళవారం బీబీసీపై ఐటీ దాడులు ఎందుకు జరిగాయన్న దానిపై ఐటీ అధికారులు మీడియాకు ఒక వ్రకటన విడుదల చేశారు. 2012 నుంచి ఆదాయ వ్యయాలకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నట్లు మీడియాకు వెల్లడించారు. ఈ పరిశీలన సోదాలు కాదు, సర్వే మాత్రమేనని ఐటీ శాఖ విభాగం పేర్కొనటం గమనార్హం.

మనకేం ఆరోపణలు..

"ఈ వ్రకటనలో పేర్కొన్న ఆరోపణలు ఏకపక్షం. నిజాన ఆధారాల్లేనివే. ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేయటం తప్ప ఇందులో (ఐటీ ఆరోపణల్లో) సారాంశం లేదు. విచారణలో నిజంకాదని కాదు. గతంలోనూ ఐటీ చేసిన ఏ ఆరోపణలూ నిరూపితం కాలేదు" అని వివరించారు. బీబీసీ డాక్యుమెంటరీకి, ఐటీ దాడులకు సంబంధముంది? అన్న వ్రశ్నపై మాట్లాడుతూ, "స్పష్టంగా కనపడుతోంది. 99శాతం మంది అభివ్రాయం అదే. వ్రతీకారంతోనే ఐటీ దాడులు చేశారన్నది స్పష్టంగా కనపడుతోంది. మంగళవారం రాత్రి, బుధవారం కూడా ఐటీ సోదాలు నిరవ్రహించారు. బీబీసీని ఒక రకమైన డిఫెన్స్‌లో పడేయాలన్నదే వ్యూహం. మీడియా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యపై దాడులు ఇంతకు ముందూ ఉన్నాయి. అయితే ఇప్పుడు బీబీసీపై జరిగిన దాడి చాలా పెద్దది. భారత్ వ్రతిష్టను ఎక్కువగా నష్టపరిచింది. వ్రపంచంలోనే అతిపెద్ద వ్రజాస్వామ్య దేశమని, వ్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదని వ్రధాని మోడీ చెప్పుకుంటున్నారు. తాజా ఉదంతంతో ఆ మాటలకు విశ్వసనీయత తగ్గిందని" అన్నారు.

రెండో రోజూ ఐటీ సోదాలు

● అధికారుల వ్రశ్నలకు సమగ్ర సమాధానమివ్వండి : సిబ్బందికి బీబీసీ సూచన

భారత్‌లో బీబీసీ కార్యాలయాల్లో బుధవారం ఐటీ సోదాలు కొనసాగాయి. వ్రస్తుతానికి వీటిని ఐటీ సర్వేగా దర్యాప్తు సంస్థ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. మన్ను ఎగవేతలకు పాల్పడుతోందన్న అనుమానంతో నర్వే నిర్వహిస్తున్నా మని ఒక వ్రకటనలో ఐటీ శాఖ తెలిపింది. తక్షణమే బీబీసీ తన సిబ్బందికి మెయిల్ చేసింది. ఐటీ అధికారులకు సిబ్బంది అంతా సహకరించాలని, వారు అడిగిన వ్రశ్నలకు సమగ్రంగా సమాధానం ఇవ్వాలని సూచించింది. టీకథల్లాగా గురించి అడిగిన వ్రశ్నలకు వివరంగా బదులివ్వాలని కోరింది. బ్రాడ్‌కాస్ట్ విభాగంలారు కార్యాయాలకు రావాలని, మిగిలిన సిబ్బంది ఇంటి నుంచి పనిచేయాలని చెప్పింది.

అలాగే ఈ సర్వే గురించి సామాజిక మాధ్యమాల్లో వ్రసంచించవద్దని ఇప్పటికే సిబ్బందికి సంస్థ సూచన చేసింది. గోద్రా మారణకాండ వెనక అప్పటి గుజరాత్ సీఎం నరేంద్రమోడీ వ్రమేయం ఉందంటూ 'ఇండియా : ద మోడీ క్వశ్చన్' పేరిట రెండు భాగాలుగా విడుదలైన డాక్యుమెంటరీలో బీబీసీ పేర్కొంది. ఈ డాక్యుమెంటరీ ఎక్కడా వ్రసారం చేయరాదు..అంటూ కేంద్రం నిషేధం విధించింది. ఐటీ శాఖను రంగంలోకి దింపి..సోదాలు చేవట్టింది.

పట్టాలు తప్పిన గోదావరి

(మొదటిపేజీ తరువాయి)

మిగతా బోగీల్లో వ్రయాణికులను హైదరాబాద్‌కు తరలించారు. అయితే రైలు చాలా సేపు పట్టాలపై నిలవడంతో కొంతమంది వ్రయాణికులు రోడ్డుమార్గాన తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సైతం ఇదే ట్రాక్‌పై వ్రయాణం చేస్తున్నది. దాని వేగానికి ఈ ట్రాక్ సామర్థ్యం మీద పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వ్రమాదంతో తెగిన రైలు పట్టాలు

రైలు పట్టాలు తప్పడంతో 219/31 మైలురాయి వద్ద పట్టాలు తెగిపోయాయి. మొత్తం 400 మీటర్ల మేరకు రైలుపట్టాలు వూర్తిగా ధ్వంసమయ్యాయి. అధికారులు యంత్రాలను తీసుకొచ్చి వట్టాలకు హంటూహండిన మరమత్తులు చేపడ్తారు. విద్యుత్, ఇంజనీరింగు, మెకానికల్, సిగ్నలింగ్ కమర్యులో, ఆర్పీఎస్ విభాగాల అధికారులు, సిబ్బంది తమ పనుల్లో నిమగ్నమయ్యారు. పట్టాల మరమత్తు సందర్భంగా రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని రైళ్లను దారి మళ్లించారు. దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుజ్ కుమార్ జైన్ వనులను దగ్గరుండి పర్యవేక్షించారు. వ్రమాదం జరిగిన తీరును వూర్తిగా దర్యాప్తు చేసిన తర్వాతే వెలడిస్తామని జీఎం తెలిపారు. కీసర ఆర్టీవో, ఘటకేసర్ తహసీల్దారు విజయలక్ష్మి తన సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని రైల్వే అధికారులు, సిబ్బందికి భోజన సౌకర్యం కల్పించారు. అలాగే మల్కాజిగిరి డీసీపీ జానకీ, ఘట్‌కేసర్ సీఐ ఆశోక్ రెడ్డి వనులను పర్యవేక్షించారు. దాదాపు 400 మంది రైల్వేశాఖ అధికారులు, సిబ్బంది పట్టాల పట్టాలకు మరమత్తులు చేస్తున్నారు. ఐదవారం అర్ధరాత్రి వరకు వనులు కొనసాగే అవకాశం ఉంది.

త్రిపురలో స్వేచ్ఛయుతంగా ఎన్నికలు జరపాలి

(మొదటిపేజీ తరువాయి)

వ్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం ఆరాని-మోడీల బంధాన్ని బహిర్గతం చేస్తున్నదన్నారు. వ్రభుత్వ రంగ సంస్థలైన ఎల్‌ఐసీ, ఎస్‌బీఐ నుంచి ఆదానీ సంస్థలు వేలకోట్ల రూపాయల రుణాలు తీసుకుని.. భ్రుతిమ లాభాలు చూపించే వ్రయత్నం చేశాయని, దేశ సంపదను దోపిడీ చేయడమూ దేశం కోసమేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్రజాస్వామ్యాన్ని భూని చేయడానికి వ్రయత్నించిన ఎవరైనా చరిత్ర గర్భంలో కలిసి పోవాల్సిందేనని.. జడే గతి మోడీ, కాషాయ కూటమికీ పడుతుందని హెచ్చరించారు. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి త్రిపురపై హింసాకాండ కొనసాగుతున్నదని, వ్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై, వ్రజలపై దాడులు చేస్తూ వ్రజలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల అండదండలతో బీజేపీ దౌర్జన్యాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఒకపక్క మోడీ వ్రతిష్ట రోజు రోజుకీ దిగజారుతుండగా త్రిపురలో ఏదో రకంగా ఎన్నికల్లో గెలిచి వ్రజల దృష్టి మరలించేందుకు వ్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇన్ని దౌర్జన్యాలు, అన్యాయ ధ్వంసం చేసినా, హత్యలు, లైంగికదాడులు చేసినా అక్కడి వ్రజలు, కార్యకర్తలు ఎర్రజెండాను వదలలేదన్నారు. వారి నుంచి ఆ స్ఫూర్తిని మనమూ పొందాలన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జి.నర్సింహారావు మాట్లాడుతూ.. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 2 వేల సీపీఐ(ఎం) ఆఫీసులను ధ్వంసం చేసిందన్నారు. 600 మంది కార్యకర్తలను హత్య చేయించిందన్నారు. అంతేగాక ఆ రాష్ట్ర మాజీ సీఎం, సీపీఐ(ఎం) నేత మాణిక్ సర్కార్‌పై దాడులకు పాల్పడుతూ వ్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. మహిళలపైనా ఎన్నడూ లేని విధంగా హత్యలు, లైంగికదాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇంత నిర్భంధంలోనూ అక్కడి వ్రజలు, పార్టీ నాయకత్వం, కార్యకర్తలు వ్రజాసమస్యలపై పనిచేస్తున్నారన్నారు.

నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీజేపీ, మోడీ దౌర్జన్యాలు, అరాచకాలను �ఖిల్లాలోనూ ఎదుర్కోవాలన్నారు. బీజేపీ వ్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతున్నారని, ఇది మంచి పరిణామమేనని చెప్పారు. అదే సమయంలో రాష్ట్రంలో వ్రజా వ్యతిరేక విధానాలపైనా తాము పోరాడుతున్నామని చెప్పారు.

నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.నాగలక్ష్మి మాట్లాడుతూ మోడెన్ బర్గ్ విడేక, అదానీ అక్రమాలతో అబాసుపాలవుతున్న తరుణంలో త్రిపురలో ఎలాగైనా గెలవాలని బీజేపీ, మోడీ వ్రభుత్వం దాడులు జరాచాలా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డశరథ్, ఎం.శ్రీనివాస్‌రావు, ఎం.ఏ.మాహీద్, ఎం.వెంకటేష్, కె.ఎన్.రాజన్న, మాజీ నగర కార్యదర్శి పీఎస్‌ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు..

(మొదటిపేజీ తరువాయి)

విద్వేష వ్యాఖ్యలు చేశారు. టిప్పు సుల్తాన్ ఎంతోమంది హిందువుల్ని బలవంతంగా మత మార్పిడికి గురిచేశారని, కర్ణాటకలో హిందూత్వ గ్రూపులు మెజార్టీ వ్రజల్ని వ్రభావితం చేస్తున్నాయి. టిప్పు సుల్తాన్ జయంతి అంశాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకుంది. జయంతి ఉత్సవాలు నిరవ్రహించాల్సిన అధికార బీజేపీ వ్యతిరేకిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ టిప్పు సుల్తాన్‌ను తొలితరం స్వతంత్ర పోరాటయోధుడిగా పేర్కొంటోంది. సిద్ధరామయ్య వ్రభుత్వం ఆయన జయంతి ఉత్సవాల్ని నిరవ్రహించింది. టిప్పు సుల్తాన్ అంశానికి బీజేపీ మతరంగు పులుముతోంది. మెజార్టీ హిందువుల్ని భావోద్వేగానికి గురిచేస్తోంది. కాళీ గతంలోనూ విద్వేష వ్రసంగాలు చేశారు. మతపరంగా హిందువుల్ని రెచ్చగొడుతూ వ్రసంగించడం ఆయనకు పరిపాటిగా మారింది. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్ని టిప్పు వర్సెస్ సావార్కర్‌గా పేర్కొన్నాడు. ఈ ఏడాది ఏప్రిల్-మేలో కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి.

నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

ఉపసంహరణకు అవకాశముందన్నారు. మార్చి 13వ తేదీన ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు నోడల్ ఆఫీసర్లను నియమించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

అధికారి పేరు	హోదా	అంశం
జి.వెంకటేశ్వర్లు	ఎన్‌డీసీ	బ్యాలెట్ పేపర్ల ముద్రణ, బ్యాలెట్ బాక్సులు
పి.ఏ.రోజ్	ఏసీ(అడ్మిన్)	ఎన్నికల సామగ్రి
సంధ్య	జేసీ(శిక్షణ)	మానవ వనరులు, స్థానిని నియామకం
పద్మజా	సీఎంఓఆఫీసర్	హెల్ప్ డెస్క్ కార్యక్రమాలు
జె.నిర్మలాదేవి	దీఆఈ(ఇటీ)	ఐటీ కార్యక్రమాలు
శ్రీకాంత్	ఏసీ(యూసీడీ)	శిక్షణ కార్యక్రమాలు
సౌజన్య	పీడీ,యూసీడీ	శిక్షణ కార్యక్రమాలు
ఎస్.ప్రకాష్‌రెడ్డి	డైరెక్టర్, తఅడీఎం	మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ట్రాన్స్‌పోర్ట్
ఎండీ జయాపుర్తీన్	ఈఎంఏస్	డీఆర్‌పీ, పోలింగ్ కేంద్రాలు
మురళి అలీ	సీసీఓర్	మీడియా సెల్, మీడియా మానిటరింగ్ సెల్
బాషా	ఎస్టేట్ ఆఫీసర్	24/7 కాల్ సెంటర్
మహేష్ కులకర్ణి	సీపీఓ	రిపోర్టులు, రిలీజ్‌లు
విజయభాస్కర్‌రెడ్డి	ఎలీడబ్ల్యూఓ	పోస్టల్ బ్యాలెట్

అదానీ గ్రూపుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

(మొదటిపేజీ తరువాయి)

జస్టిస్ పిఎస్ నరసింహలు అందుకు అంగీకరించారు. తొలుత దీనిని ఈ నెల 24న విచారిస్తామని కోర్టు పేర్కొన్నగా.. ఇదే విషయంపై మరో రెండు పిటిషన్లు 17న విచారణకు రానున్నాయని ధర్మాసన వ్యక్షిక న్యాయవాది తీసుకెళ్లగా. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొన్న న్యాయస్థానం ఈ పిల్‌పైనా అదే రోజున విచారణ జరుపుతామని తెలిపింది.

ఈ కుబేర్‌లో పేరుకుపోయిన బిల్లులు

● వెంటనే వెల్లించాల

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-నల్లగొండ

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని.. ఇకనైనా ఆ విధానాలు మానుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం రెండో రోజు బుధవారం నల్లగొండ పట్టణంలోని స్టేజ్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రెండు కోట్ల ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని కోరారు. కొత్త ఉద్యోగాల కల్పన మీద దృష్టి పెట్టకపోగా ప్రభుత్వరంగ సంస్థలన్నిటిని కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికమాంద్యం ముంచుకొస్తుందని, ఉద్యోగ భద్రత కరువైందని అన్నారు. కార్పొరేట్ల మీద అజమాయిషీ లేకపోవడంతో రాత్రికి రాత్రే ఉద్యోగాలు తొలగిస్తున్నారన్నారు. దేశంలో అధిక శాతం ఉన్న యువత అభివృద్ధిపై ప్రభుత్వానికి ప్రజాశీక లేదన్నారు. యువజన సృజనాత్మక విధానాలపై ఇతర యువజన సంఘాలను కలుపుకొని మార్చి నెలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. అవేధంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లన్నింటిని భర్తీ చేయాలని కోరారు. నల్లగొండ, ఇతర జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న బస్ డిపో నిర్మాణపనులను వెంటనే పూర్తి చేసి ఉద్యోగాలు కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మల్లం మహేష్, బమ్మీరపట్టేష్, గడ్డం వెంకటేశ్, జగన్, శివవర్మ, వివిధ జిల్లాల కార్యదర్శులు ప్రవీణ్, శ్రీకాంత్, నవీన్, కాజీద్, తిరుపతి, చింతల రమేష్, మద్దెల ప్రభాకర్, నాగబి ఉపేందర్, నల్లగొండ జిల్లా నాయకులు గుండాల నరేష్, జిట్ట రమేష్, వడ్డగాని మహేష్, పాలాది కార్తీక్, కార్యవూడి రాము, ప్రసాద్,ఆమనగంటి వేణు, గడ్డ కన్నెరావు నంద్యం, రేణుక, మమత పాల్గొన్నారు.

కోమటిరెడ్డిది అబద్ధపు ప్రచారం

- చిట్‌చాట్‌లో శానసమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్రంలో హంగ్ వస్తుందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని శానసమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీజేపీ మీడియా సంస్థలపైన బీటీ దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. మీడియాను అణచివేతకు గురిచేయాలనే కేంద్రం ఆలోచన సరైంది కాదన్నారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగాయని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో తాజా పరిస్థితిపై సీఎం కేసీఆర్ ప్రసంగంలో సమగ్ర సమాచారం అభివృద్ధిచెందారు. సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా సీఎం దేశంలో నెలకొన్న పరిస్థితులను వివరించారని చెప్పారు. రాష్ట్రంలో అద్భుతమైన వనరులు అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. సెస్సుల పేరుతో రాష్ట్రం నుంచి రూ.20 లక్షల కోట్లు వసూలు చేసిన కేంద్ర ప్రభుత్వం.. నిధుల విడుదలలో రాష్ట్రంపై వివక్ష చూపడంపని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ మెజారిటీతో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు.

'ఎమ్మెల్సీ' ఫైట్..

హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

- 29,591 ఓటర్ల గుర్తింపు
- టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ మధ్యే ప్రధాన పోటీ
- ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి : మాజీకోరెడ్డి
- ఉద్యమ నాయకుడు మాణికోరెడ్డిని గెలిపించండి : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మరో ఎమ్మెల్సీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఓటర్ లిస్టును తయారు చేసి ఎన్నికల నిర్వహణపైని ప్రకటించగా.. గురువారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎన్నికల్లో 29,591 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన లక్ష్యంతో టీఎస్ యూటీఎఫ్ నుంచి మాజీకోరెడ్డి పోటీలో ఉండగా.. పీఆర్టీయూ, మరికొన్ని ఇతర ఉపాధ్యాయ సంఘాలు సైతం ఎన్నికల బరిలో నిలుస్తున్నాయి. ప్రజానంద్రనం కాపాడుకోవాలని ఉద్యమాలు చేసే సంఘం యూటీఎఫ్ సంఘమని నాయకులు తెలిపారు.

హైదరాబాద్- రంగారెడ్డి - మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికకు సంబంధించి గురువారం నోటిఫికేషన్ రానుండటంతో ప్రచారం తారాస్థాయికి చేరుకున్నది. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో 29,501 ఓటర్లు ఉన్నారు. ప్రతి మండలానికీ ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు మార్చి 13న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రధాన ఉపాధ్యాయ సంఘాల నాయకులు చాలా రోజుల నుంచి ప్రచారాన్ని చేస్తున్నారు. టీఎస్ యూటీఎఫ్ నుంచి మాజీకోరెడ్డి, పీఆర్టీయూ నుంచి చెన్నకేశవరెడ్డి ప్రచారంలో ఉన్నారు. ఎస్టీయూ నుంచి భుజంగరావు, తాజాగా కొనసాగుతున్న కాటేపల్లి జనార్దన్ రెడ్డి సైతం తంచడనున్నారు. ఇంకా హర్షవర్ధన్‌రెడ్డి, మరికొంత మంది పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. చివరి నిమిషంలో బీజేపీ తన అభ్యర్థిగా వెంకట నారాయణరెడ్డిని ప్రకటించింది. ఎంతమంది పోటీ చేసినా టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ మధ్యనే ప్రధాన పోటీ ఉండే అవకాశాలు సృష్టంగా కనిపిస్తున్నాయి.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగం బలోపేతం కోసం కృషి చేయనున్నారు. ఇప్పటికే యూటీఎఫ్ నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆయనకు తోడుగా మాజీకోరెడ్డిని శానన మండలికి పంపిస్తే.. విద్యారంగానికి విశేష సేవలు అందించే అవకాశాలుం టాయని ఉపాధ్యాయ నాయకులు తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని మాజీకోరెడ్డి కోరారు.

విద్యారంగ పరిరక్షణకు కృషి: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

ఉపాధ్యాయ ఓటులో గెలిచిన ఎమ్మెల్సీలు విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేయాలి. ముఖ్యంగా బడ్జెట్‌లో అధిక నిధులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. మార్చిలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నేపథ్యం కలిగిన మాజీకోరెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించి విద్యారంగ పరిరక్షణకు సహకరించాలని పలువురు మేధావులు, ఉపాధ్యాయులు కోరారు.

కౌన్సిల్ సమావేశంలో విద్యారంగానికి అధిక నిధులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. మార్చిలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నేపథ్యం కలిగిన మాజీకోరెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించి విద్యారంగ పరిరక్షణకు సహకరించాలని పలువురు మేధావులు, ఉపాధ్యాయులు కోరారు.

పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే..

చర్చలకు పిలవాలి

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)

నవతెలంగాణ-జనగామ డెస్క్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే ముఖ్యమంత్రి పాదయాత్ర బృందాన్ని చర్చలకు పిలవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పమని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర బుధవారం జనగామ పట్టణానికి చేరుకుంది. జనగామ కలెక్టరేట్ వద్ద పాదయాత్ర బృందానికి గ్రామపంచాయతీ కార్మికులతో పాటు ఆయా ప్రజా సంఘాల నాయకులు, వివిధ కార్మిక సంఘాల కార్మికులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి బంద సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అధ్యక్షతన జరిగిన సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడారు. జనగామ జిల్లాలో నాలుగు రోజులపాటు మూడు నియోజకవర్గాల్లోని 4 మండలాల్లో 26 గ్రామాల్లో పాదయాత్ర కొనసాగిందని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించే కార్మికులను 2011 జనాభా లెక్కల ప్రకారం 500 మందికి ఒకరిని నియమించారని, ఈ 12ఏండ్లలో జనాభా పెరిగినా వారికి తగ్గట్టుగా కార్మికులను పెంచలేదని ఆరోపించారు. తెలంగాణ లో మల్టీవర్సస్ విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు అమలుచేసి వారి పనికి భద్రత కల్పించాలన్నారు.

పాదయాత్ర ముగి సేలోగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. పాదయాత్రలో బృందం సభ్యులు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య, నాయకులు పి.గణపతి రెడ్డి, తునికి మహేష్, పి.వినోద్ కుమార్‌తోపాటు సీపీటీయూ రాష్ట్ర కార్యదర్శులు వెంకటేష్, చంద్రశేఖర్, శ్రీకాంత్, పాలడుగు సుధాకర్, బై.సోమన్న, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోకు కనకా రెడ్డి, సీపీటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, ఐద్వా రాష్ట్ర నాయకులు ఇరి అహల్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సు.. లారీ ఢీ
- బస్ కండక్టర్ మృతి.. 8మందికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- జగిత్యాల టౌన్

కొండగట్టు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం తెల్లవారుజామున జగిత్యాల జిల్లా మల్యాల మండలం బస్సుంతాపూర్ క్రాస్ రోడ్డుపై ఆర్టీసీ బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్ కండక్టర్ అక్కడికక్కడే ప్రాణం కోల్పోయారు. ఎనిమిది మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఎస్ఐ విరంబేది తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారు జామున జగిత్యాల డిపో ఆర్టీసీ బస్సు వరంగల్‌కు బయలుదేరింది. కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు కలప లోడ్‌తో వెళ్తున్న లారీ మల్యాల మండలంలోని బస్సుంతాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొని బోల్తాపడింది. ఈ మలుపో కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లికి చెందిన బస్ కండక్టర్ బొప్పు సత్యయ్య(55) అక్కడికక్కడే మృతిచెందారు. బస్సులో ఉన్న ఎనిమిది మందికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108లో జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా.. కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే మలుపు స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పేర రమణమూర్తి ఫిర్యాదు స్థలంలో పరిశీలించారు. రోడ్డుకు అడ్డుగా పడిన వాహనాలను జేసీబీ సహాయంతో తొలగించారు. మృతుని కొడుకు బొప్పు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం కండక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దేవ్ మోహన్, సమంత

త్రీడీ టెక్నాలజీతో విజువల్ వండర్‌గా శాకుంతలం

'మధుర గతమా..కాలాన్నే ఆపకా..ఆగావే సాగకా అంగుళికమా..జాబిలా చూపకా చేజారావే వంచికా..'అని దుష్యంతుడికి దూరమైన శకుంతల మనసులోని బాధను పాట రూపంలో వక్తం చేస్తుంది. దుర్వాసుడి శాపం కారణంగా దుష్యంతుడి వారి ప్రేమకు, గంధర్వ వివాహానికి గుర్తుగా ఇచ్చిన ఉంగరాన్ని పోగొట్టుకుంది శకుంతల. శాపం కారణంగా దుష్యంతుడు కూడా తన భార్యను మరచిపోతాడు. అలాంటి పరిస్థితుల్లో అసహాయురాలైన ఆమె ఏం చేస్తుంది?, శకుంతల మనసుకి తగిలిన గాయాన్ని కాలం ఎలా మాన్పించింది అనే విషయాలు తెలుసుకోవాలంటే 'శాకుంతలం' సినిమా చూడాల్సిందే అని అంటున్నారు దర్శక, నిర్మాత గుణశేఖర్.

ఆయన దర్శకత్వంలో త్రీడీ టెక్నాలజీతో విజువల్ వండర్‌గా రూపొందుతున్న పౌరాణిక ప్రేమ కథా చిత్రం 'శాకుంతలం'. దుష్యంత మహారాజుగా దేవ్ మోహన్ నటించగా, శకుంతల పాత్రలో అగ్ర నాయిక సమంత ఒదిగిపోయింది. శ్రీ వెంకటేశ్వరక్ర క్రియేషన్స్ దిల్ రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాలం పరిగెడుతున్నా ఇప్పటికీ ఎప్పటికీ నిత్య నూతనంగా ఉండేలా అభిజ్ఞాన శాకుంతలంలో దుష్యంతుడు, శకుంతల ప్రేమను కవి కాళిదాసు అద్భుతంగా వర్ణిస్తే, దాన్ని మించిపోయేలా అబ్బుర పరిచే సాంకేతిక విలువలతో.. ప్రతి ప్రేమను కళ్లప్పగించి చూసేంత గొప్పగా తెరకెక్కించారు దైరెక్టర్ గుణశేఖర్. ఆ విషయం ఇటీవల విడుదలైన పాటలు, టీజర్‌తో క్లీయరగా తెలిసింది. ఇటీవల ఈ విజువల్ వండర్ నుంచి 'మధుర గతమా..' అనే పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. పాట వింటుంటే ఓ ఎమోషనల్ జర్నీలో సాగుతూ భావ్యోద్వర మధ్య ఉండే అనుబంధాన్ని పాట తెలియజేసేలా ఉంది. మణిశర్మ సంగీత సారథ్యం వహించిన ఈ సినిమాలోని పాటను శ్రీమణి రాయగా, అర్మాన్ మాలిక్, శ్రేయా ఘోషల్ పాడారు. ఈ చిత్రాన్ని విజువల్‌గానే కాకుండా మ్యూజికల్‌గానూ ఆడియెన్స్‌కు ఆడిమరిగి ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతానికి రీ రికార్డింగ్‌ను బాడా పెస్ట్, హంగేరిలోని సింఫనీ బిడ్డిషెయస్ వర్క్ చేయటం విశేషం.

సమంత, దేవ్ మోహన్ జంటగా నటించిన ఈ చిత్రంలో డా.ఎం.మోహన్ బాబు, ప్రకాష్ రాజ్, మధుబాల, గౌతమి, అదితి బాలన్, అనన్య నాగళ్ల, జున్ను సేన్ గుప్తా కీలక పాత్రలను పోషించారు. అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ, యువరాజు భరతుడి పాత్రలో నటించటం ప్రధాన ఆకర్షణ కానుంది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 14న భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు.

'కేసీపీడీ' చిత్ర ఫస్ట్‌లుక్

కొంచెం చూసి ప్రేమించు డూడ్

వేద ఎంటర్‌టైజెస్ పతాకం పై గోదావరి రెస్తారెంట్ దుబాయ్ సహనిర్మాణంలో గౌతమ్ మన్నవ దర్శకత్వ సారథ్యంలో కార్తికేరెడ్డి, వరుణ్ దగ్గుబాటి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'కేసీపీడీ' (కొంచెం చూసి ప్రేమించు డూడ్). వాలెంటైన్స్ డే శుభ సందర్భంగా చిత్ర యూనిట్ ఫస్ట్ లుకిను రిలీజ్ చేసింది.

ఈ ఫస్ట్‌లుక్‌లో మార్నింగ్ షూటింగ్ స్టార్ట్ చేసి, సమ్మర్‌కి విడుదలకి సిద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రజెంట్ జనరేషన్‌లో యువత మనస్తత్వం, వారి ఆలోచనల ధోరణి నేపథ్యంలో రొమాంటిక్ కామెడీ జోనర్‌లో ఈ సినిమా తెరకెక్కనుందని మేకర్స్ తెలిపారు.

తనీష్ అల్లాడి, శ్రీరామ్ రెడ్డి, దాసరి పడివిన్ (బంది), సుభశ్రీ రాయగురు, ప్రియాంక పానల, దివ్య దిల్‌శ్వర్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి రచన : బంకపల్లి నాగ భరద్వాజ్, లింగాచారీ, సినిమాటోగ్రఫీ: శ్రీకరబాబు, కథనం : దర్శకత్వం గౌతమ్ మన్నవ.

ఉపేంద్ర శ్రీయా

సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్

ఉపేంద్ర హీరోగా నటిస్తున్న మూవీ 'కబ్జ'. పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈ చిత్రం మార్చి 17న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది. ఆర్.చంద్రు దర్శక, నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం తెలుగులో నిర్మాత ఎన్.సుధాకర్ రెడ్డి సమర్పకుడిగా, హీరో నిఖిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ సినిమాస్ పతాకాలపై తెలుగులో రిలీజ్ కానుంది.

నవచిత్రం

ఈ తరం ప్రేమకథా చిత్రం

యశస్వి, హరీష్‌శంకర్, దీపక్ సరోజ్

బాలకృష్ణ, ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రవితేజ వంటి స్టార్ హీరోలతో పాటు త్రివిక్రమ్ శ్రీనివాస్, సుకుమార్, బోయపాటి శ్రీను వంటి అగ్ర దర్శకుల చిత్రాలు 'అతడు, ఆర్య, పొర్లిపు, భద్ర, రెజెండ్‌లో' పనిచేసిన పాపులర్ రైల్ ఆర్ట్స్ దీపక్ సరోజ్. శ్రీ రాధా దామోదర్ సూడెయిన్స్, విహాన్ అండ్ విహాన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం 1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల దగ్గర పనిచేసిన వి.యశస్వి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.

ఈ సినిమా ట్రైలర్, ఫస్ట్‌లుక్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ చిత్రానికి సిద్ధార్థ్ రాయ్' అనే ట్రైటిల్ పెట్టారు. కాన్సెప్ట్ పోస్టర్‌ను హరీష్ శంకర్ ఆవిష్కరించగా, అల్లు అరవింద్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఎస్ ఎక్ సెంట్రిక్ లైవ్ స్టోరీ' అనేది సినిమా ట్యాగ్‌లైన్. అలాగే ఇది న్యూ జనరేషన్ లవ్ స్టోరీ అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ చిత్రం ఇప్పటికే హైదరాబాద్, వైజాగ్‌లోని రిచ్, బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సమ్మర్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. తమ అభ్యర్థనను అంగీకరించి ఫస్ట్ లుక్ పోస్టర్‌లను విడుదల చేసినందుకు నిర్మాత అల్లు అరవింద్‌కి, అలాగే సినిమాకి సిద్ధార్థ్ రాయ్' అనే ట్రైటిల్‌ని పెట్టడమే కాకుండా కాన్సెప్ట్ పోస్టర్‌ని రిలీజ్ చేసిన హరీష్ శంకర్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం' అని మేకర్స్ చెప్పారు.

అందర్నీ కనెక్ట్ చేసే నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్

అల్లు అరవింద్ సమర్పణలో కిరణ్ అబ్బవరం, కాశ్మీర పరదేశీ జంటగా నటించిన చిత్రం 'ఏనరో భాగ్యము విష్ణు కథ'. మురళి కిషోర్ దర్భకత్వంలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మించారు. 'భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, 18 పేజెస్' లాంటి అద్భుతమైన చిత్రాల తర్వాత జీఏ 2 పిక్చర్స్ బ్యానర్‌లో వస్తున్న సినిమా ఇది. మహా శివరాత్రి కానుకగా తనెల 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదల కాబోతున్న సందర్భంగా కథానాయిక కశ్మీర పరదేశీ మీడియాతో ముచ్చటించారు.

'మహారాష్ట్ర రాజ్‌పుత్ వంశానికి చెందిన నేను ఫ్యాషన్ స్టూడెంటిని. నటనపై ఉన్న ఇష్టంతో థియేటర్ ఆర్ట్స్ చేశాను. ఆ తర్వాత నాకు 2018లో నాగశౌర్య హీరోగా నటించిన 'కర్ణనాకల' సినిమాలో నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా తర్వాత డాన్స్ వరంగా, యాక్టింగ్ వరంగా ఇలా అన్ని రకాలుగా నాలో చాలా ఇంప్రూమెంట్ వచ్చింది. 'వరుణాలు' సినిమా తర్వాత తిరుపతి నేపథ్యంలో ఉన్న ఈ సినిమా కథ వినగానే నాకు నచ్చింది. అంతేకాదు నాకు తిరుపతితో ఎక్కువ ఎటాచ్‌మెంట్ ఉంది. ఈ సినిమా చేయడం వలన అవకాశాలవరంగా నాకు పాజిటివ్ వైబ్రేషన్స్ రావడం ఒక ఎత్తయితే, గీతాఆర్ట్స్‌లో సినిమా చేసే అవకాశం రావడం మరో ఎత్తు. ఈ బ్యానర్‌లో చేయడం నాకు చాలా కంఫర్టబుల్‌గా ఉంది. వాళ్ళు నన్ను చాలా బాగా చూసుకున్నారు. ఈ సినిమాలో నేను దర్శన పాత్రలో మంచి స్కోప్ ఉన్న పాత్రలో నటించాను. నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్‌లో వస్తున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులందరికీ కచ్చితంగా అలరిస్తుందనే నమ్మకం ఉంది. అలాగే ఈ సినిమా కోసం షూటింగ్ మధ్యలో, షూటింగ్ తర్వాత కూడా సినిమా ప్రమోషన్‌లో భాగంగా ముంబై శళ్ళ లాంటి సీనియర్ యాక్టర్‌తో రీల్స్ చేయటం చాలా సంతోషంగా అనిపించింది.

నేను మరాఠి అయినా నాకు తెలుగు సినిమాలు అంటే చాలా ఇష్టం. ఎందుకంటే తెలుగు సినిమాలు మంచి కంటెంట్‌తో పాటు కమర్షియల్ యాంగిల్‌లో ప్రేక్షకులందరినీ అలరిస్తాయి. ఇలా చేయడం చాలా రిస్క్ అయినా ధైర్యంతోనే తీసుకుని చాలా చక్కగా తెరకెక్కిస్తారు. అయితే మరాఠీ సినిమాలు ఇంకుకు ఫీన్నంగా ఉంటాయి. అక్కడ సినిమాలు కమర్షియల్‌గా కాకుండా ఎక్కువ రియలిస్టిక్ టేస్ట్ సినిమాలు తీస్తారు. ఈ సినిమా తర్వాత తెలుగులో ఒక సినిమా కోసం కథాచర్చలు నడుస్తున్నాయి. అలాగే తమిళంలో ఓ సినిమా, హిందీలో ఓ సినిమా చేస్తున్నాను' అని కశ్మీర అన్నారు.

కశ్మీర పరదేశీ

ఐసీడీఎస్‌ను అభివృద్ధి పర్చాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
ఐసీడీఎస్‌ను అభివృద్ధిపర్చాలని సీపీఎ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. వారికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత వంటి చట్టబద్ధమైన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు ఆయన బుధవారం లేఖ రాశారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు 40 ఏండ్లకుపైగా ఐసీడీఎస్‌లో పనిచేస్తున్నారని తెలిపారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని గుర్తు చేశారు. కర్నాటకలో పెన్షర్ కార్యదర్శిగానీ పేర్కొన్నారు.

పశ్చిమబెంగాల్, కేరళలో కనీస వేతనాలు, ఉద్యోగ విరమణ సౌకర్యాలు, పెన్షన్, పండుగ బోనస్ సౌకర్యాలు కల్పిస్తున్నారని వివరించారు. సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌కు పిలిపించుకుని ఇచ్చిన హామీలైనా అమలు చేయకపోవడంతో వారు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వారు ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు చెందినవారేనని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెరగకపోవడంతో కుటుంబాలను పోషించుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టీచర్లతో సమానంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2018 అక్టోబర్‌లో కేంద్రం పెంచిన వేతనం అంగన్‌వాడీ టీచర్లకు రూ.1,500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1,250 రాష్ట్ర ప్రభుత్వం బకాయిలతో సహా చెల్లించాలని కోరారు. 2017 నుంచి టీఏ, డీఏ, ఇంక్రిమెంట్, ఇన్‌ఛార్జ్ అలవెన్సు బకాయిలు, పీఆర్ఎ బకాయిలను చెల్లించాలని తెలిపారు. మూడేండ్ల రేషన్‌సొమ్ము రవాణా ఛార్జీలను ఇవ్వాలని పేర్కొన్నారు. ఆర్గ్ లక్ష్మి మెనూ ఛార్జీలు పిల్లలకు రూ.1.15 పైసలు నుంచి రూ.ఐదుకు, గర్భిణీ/బాలింతలకు రూ.2.40 పైసల నుంచి రూ.10కి పెంచాలనీ, డబుల్ సిలిండర్లు ఇవ్వాలని కోరారు. సుదీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని తెలిపారు. వేతనంలో సగం పెన్షన్ నిర్వహణం కింద్రం ప్రవేశపెట్టిన పెన్షన్ పథకానికి చెల్లించాలని తెలిపారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా గుర్తించాలని పేర్కొన్నారు. మదర్ కమిటీ చైర్మెన్‌గా సర్పంచులకు బదులుగా తల్లులను నియమించాలని తెలిపారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ ఉద్యోగులకిచ్చిన హామీలను నెరవేర్చాలి : సీఎం కేసీఆర్‌కు జూలకంటి లేఖ

పోలీసు జాగిలాలకు అంతర్జాతీయ శిక్షణ

- నేడు ట్రైనింగ్ పూర్తి చేసుకోనున్న 38 జాగిలాలు,68 మంది హ్యాండ్లర్స్

నవతెలంగాణ-మణికొండ ప్రతినిధి
నేరస్థుల గుండెల్లో రైళ్లను పరిగెత్తించే సుశిక్షితమైన పోలీసు జాగిలాలకు ఐబిలిజెన్స్ ఇంటిగెటెడ్ ట్రైనింగ్ ఆకాడమి (ఐబీఏ)లో అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇస్తున్నారు. దాదాపు 38 పోలీసు జాగిలాలతో పాటు వాటిని నిర్వహించే 68 మంది హ్యాండ్లర్స్‌కు ఈ శిక్షణను ఇచ్చినట్లు ఆకాడమి అధికారులు తెలిపారు. ఎనిమిది నెలల పాటు కఠినమైన శిక్షణను ఇచ్చారని, దీంతో దేశంలో ఏ ప్రాంతంలోనైనా సంఘవిద్రోహ శక్తులు, నేరస్తులు, ఉగ్రవాదులు వస్తే కుట్రలను పసిగట్టడంలో ఈ జాగిలాలు ఎంతగానో సుశిక్షితమైనవని వారు చెప్పారు. ఇందులో లేబ్రా, డోబర్‌మెన్, గోల్డెన్ రిట్రీవర్, జర్మన్ షెపర్డ్ వంటి మేలు జాతి శునకాలు ఉన్నాయని తెలిపారు. వీటికి నేరస్తులలో నేరస్తులకు సంబంధించిన వాసనను పసిగట్టే నెలాకడుం మొదలుకుని ఉగ్రవాదులు దాచే బాంబులను పసిగట్టే శిక్షణను సంపూర్ణంగా ఇచ్చారని చెప్పారు. ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటల పాటు వీటికి దేహదారుఢ్యం మొదలుకుని ఇతర శిక్షణలను ఇచ్చారని ఇందులో అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందిన శిక్షకులు ట్రైనింగ్ ఇచ్చారని ఆయన అన్నారు. రాష్ట్రానికి చెందిన శునకాలే గాక హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన పోలీసు జాగిలాలు కూడా శిక్షణ పొందిన వాటిలో ఉన్నాయని వారు వివరించారు. గురువారం మొయినాబాద్‌లోని ఐబీఏ ఆకాడమిలో జరిగే పోలీసు జాగిలాల పాసింగ్ అవుట్ పరేడ్‌కు రాష్ట్ర హైంశాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని వారు చెప్పారు. పోలీసు జాగిలాలకు శిక్షణను జయప్రదంగా ముగించిన ఐబీఏ శిక్షకులకు రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ �ళిగివందనం తెలిపారు. ఈ జాగిలాలను ఆవనరమైన పోలీసు విభాగాలకు అందచేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

- కేరళను అవమానించారని డీజీఎఫ్‌ఐ నిరసనలు
- కేంద్ర మంత్రి వ్యాఖ్యలను ఖండించిన సీఎం విజయన్

తిరువనంతపురం : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కర్ణాటకలో చేసిన వ్యాఖ్యలు చిచ్చు రేపాయి. కేరళను అవమానిస్తూ వ్యాఖ్యలు చేశారని కేంద్ర మంత్రిపై డీజీఎఫ్‌ఐ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళలో నిరసనలకు దిగారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఖుబు కేరళ సీఎం పినరయి విజయన్ కేంద్రమంత్రి వ్యాఖ్యలను ఖండించారు. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రం కర్ణాటకలోని పుత్తూరులో అమిత్ షా ఇదీవల వర్యటించారు. రాష్ట్రాన్ని సురక్షితంగా కాపాడుకోవాలంటే ప్రజలు బీజేపీకి మద్దతు పలకాలన్నారు. " పొరుగునే కేరళ రాష్ట్రం ఉన్నది. నేను ఇంతకు మించి ఏమీ మాట్లాడదల్చుకోలేదు. మోదీ నాయకత్వంలోని బీజేపీ పాలనలోనే కర్ణాటక సురక్షితంగా ఉంటుంది" అని విచారాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలు కేరళలో తీవ్ర దుమారానికి దారి తీశాయి. డీజీఎఫ్‌ఐ రాష్ట్రవ్యాప్తంగా 300 బ్రాంచ్‌లో నిరసన కార్యక్రమాలు చేపట్టింది. దిష్టిబొమ్మలను దహనం చేసింది. అలాగే, రాష్ట్రం వివిధ రంగాల్లో సాధించిన లక్ష్యాలను వివరిస్తూ పోస్టర్ ప్రచారాన్ని చేసింది. కేరళ సాధించిన లక్ష్యాలను అమిత్ షా అవమానించారనీ, రాష్ట్ర ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని డీజీఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యాలను విజయన్ పాటు ఇతర మంత్రులు, సీపీఐ(ఎం) కేరళ కమిటీ ఖండించారు. దీనిపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మాస్టర్ అజిత్‌కు బంగారు పతకం

- డ్రాగన్ అంతర్జాతీయ కుంగ్‌ఫూ పోటీలో చక్కటి ప్రదర్శన

నవతెలంగాణ-సిద్దిపేట బ్యూరో
నగరంలోని నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే, కుంగ్‌ఫూ అంతర్రాష్ట్ర పోటీలలో మాస్టర్ విభాగంలో నగరానికి చెందిన మాస్టర్ అజిత్ బంగారు పతకాన్ని గెలుపొందారు. న్యూ డ్రాగన్ ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో అంతర్రాష్ట్ర స్థాయిలో దాదాపు 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, భూటాన్ మయన్మార్ తదితర దేశాలకు చెందిన వారు ఈ పోటీలలో పాల్గొన్నారు. మరికొందరు క్రీడాకారులు ఆన్‌లైన్‌లో తమ కరాటే, కుంగ్‌ఫూ విద్యలను ప్రదర్శించారు. ట్రైనర్స్, మాస్టర్స్ విభాగంలోని 90 కిలోల విభాగంలో సాహిన్ నింజా కుంగ్‌ఫూ ఇండియా ఆసోసియేషన్‌కు చెందిన సీనియర్ మాస్టర్ డాక్టర్ జి.ఆజత్ కుంగ్‌ఫూ లో ట్రైగర్ ఫామ్‌లో తన అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ముఖ్యంగా తయనను జరిపిన విన్యాసాల స్థాయిలో ఇతర మాస్టర్లు ప్రదర్శన చేయక పోవడంతో మాస్టర్ అజిత్‌కు బంగారు పతకం వరించింది. కరాటే , మాస్టర్ ఆర్ట్స్ లో దాదాపు ముప్పై ఏండ్లుగా శిక్షణనిస్తూ అనేక మంది విద్యార్థులను తయారు చేసిన అజిత్ తాను సృయంగా గతంలో పాల్గొన్న జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పలు బంగారు పతకాలను గెలుచుకున్నారు. ఈ పోటీలను నిర్వహించిన డ్రాగన్ ఫైటర్ ఆసోసియేషన్ సంస్థాపకుడు పీటీ శ్రీరాములు మాట్లాడుతూ.. దేశంలో యువతను మార్షల్ ఆర్ట్స్‌లో ప్రోత్సహించడం ద్వారా వారిలో మానసిక స్థైర్యం, పట్టుదల, దీక్షలను పెంచడానికి పీలవుతుందని తెలిపారు.

పన్ను వసూళ్లు పెంచండి

- అధికారులకు సీఎస్ ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో
రాష్ట్రంలో పన్ను వసూళ్లను పెంచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం బీఆర్కే భవన్‌లో రాష్ట్ర పన్నుల, పన్నుయేతర ఆదాయం పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రవాణా, మైనింగ్ తదితర శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఆర్థిక సంవత్సరం ముగింపునకు మన్నున్న సందర్భంగా ఆయా శాఖల పన్ను వసూళ్ల లక్ష్యాలు పై దృష్టి సారించాలని చెప్పారు. వారాంతపు సమీక్షలు నిరర్థకంగానే కాకుండా ఆదాయాన్ని ఆర్జించే శాఖలు అదనపు ఆదాయాన్ని సాధించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని చెప్పారు. ఈ ఏడాది జనవరి చివరి నాటికి పన్నుల వసూళ్లలో రూ. 91,145 కోట్లు, పన్నుయేతర ఆదాయంలో రూ. 6,996 కోట్లు... మొత్తం రూ. 98,141 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కమిషనర్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ రాహుల్ బొజ్జా, కమిషనర్, కమర్షియల్ టాక్స్ నీతా కుమారి ప్రసాద్, ఫైనాన్స్ సెక్రటరీ రోనాల్డ్ రోస్, డైరెక్టర్ ప్రాపిటిషన్ ఎక్సైజ్ సర్వరాజ్ అమ్మన్, రవాణా శాఖ కమిషనర్ జోషి ఇద్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2కు 4.83 లక్షల దరఖాస్తులు

- సమర్పణకు నేడే ఆఖరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
రాష్ట్రంలో గ్రూప్-2 పోస్టులకు 4,83,640 దరఖాస్తులొచ్చాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులను సమర్పించే అవకాశముందని తెలిపారు. ఇతర వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆర్టీసీ చైర్మెన్‌కు కలిసిన జేడీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో
టీఎస్ ఆర్టీసీలో జలీవల విజిలెన్స్ విభాగం జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సంగ్రామ్‌సింగ్ పాటిల్ బుధవారం చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిశారు. ఈ సందర్భంగా చైర్మెన్ ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌తో కలిసి పలు అంశాలపై చర్చించారు.

FORTH GENERATION INFORMATION SYSTEMS LIMITED

L72200TG1998PLC029999
Flat no: 301, SAAI PRIYA apart, H.No:6-3-663/7/8/301, Jaffer Ali Bagh, Somajiguda, Hyderabad - 82.
31.12.2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలావధికి ఈసం ఆడిట్‌చేయని ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

	వివరాలు	మునిసిన త్రైమాసికం 31-12022 Unaudited	మునిసిన త్రైమాసికం 30-09-2022 Unaudited	మునిసిన త్రైమాసికం 31-12-2021 Unaudited	మునిసిన కొద్దిపు నెలలు 31-12-2022 Unaudited	మునిసిన కొద్దిపు నెలలు 31-12-2021 Unaudited	మునిసిన సంవత్సరం 31-03-2022 Audited
1	అనకేవృత నుండి పూర్తి ఆదాయం	-	-	-	-	-	-
2	మన్నుకు ముందు లాభం/(నష్టం)	(0.40)	(1.57)	(1.10)	(9.90)	(3.25)	(7.50)
3	పన్ను తరువాత ముందు లాభం/(నష్టం)	(0.40)	(1.57)	(1.10)	(9.90)	(3.25)	(7.50)
4	పూర్తి సమగ్ర ఆదాయం	(0.40)	(1.57)	(1.10)	(9.90)	(3.25)	(7.50)
5	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	355.00	355.00	355.00	355.00	355.00	355.00
6	రుక్తిపై వాటా ఒక్కింటికి వాటి (ముఖ విలువ రూ. 10/- చొప్పున) a) బేసిక్ & డైల్యూటెడ్ (రూ.లో)	(0.01)	(0.04)	(0.03)	(0.28)	(0.09)	(0.21)

గమనిక :
పై ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం స్టాక్ ఎక్సేంజ్‌ల వద్ద 14-02-2023 తేదీన స్టాక్ ఎక్సేంజ్‌లకు దాఖలు చేయబడినది. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రెక్విరిమెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజ్‌తో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు www. bseindia.com మరియు యొక్క వెబ్‌సైట్‌ల్ అందుబాటులో ఉన్నాయి.
2) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14-02-2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ద్వారా ఆమోదించబడినవి.

For Fourth Generation Information Systems limited
సం/-
రామకృష్ణ రెడ్డి వట్టపల్లి రఘురామ
మేనేజింగ్ డైరక్టర్
DIn(02441810)

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 14-02-2023

CONCORD DRUGS LIMITED

CIN: L24230TG1995PLC020093
Survey No.249, Brahmanpally Village, Hayathnagar Mandal, R.R. Dist, Hyderabad, Telangana. 501511
31.12.2022తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలల కాలావధితికి
ఆడిటవేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర.సం	వివరాలు	మునిసిన త్రైమాసికం 31-12-2022 Unaudited	మునిసిన త్రైమాసికం 30-09-2022 Unaudited	మునిసిన త్రైమాసికం 31-12-2021 Unaudited	మునిసిన కొద్దిపు నెలలు 31-12-2022 Unaudited	మునిసిన కొద్దిపు నెలలు 31-12-2021 Unaudited	మునిసిన సంవత్సరం 31-03-2022 Audited
1	పూర్తి ఆదాయం	1352.83	1371.66	1348.93	3978.23	4358.91	5805.73
2	నికర లాభం (నష్టం, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశంకు ముందు)	61.60	23.89	57.82	110.82	217.27	224.81
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశం తరువాత)	61.60	23.89	57.82	110.82	217.27	224.81
4	పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశం తరువాత)	45.43	18.15	42.14	82.27	156.70	159.44
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కల్పించిన లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	45.43	18.15	42.14	82.27	156.70	159.44
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- లొప్పున)	874.38	874.38	874.38	874.38	874.38	874.38
7	మునిసిన గత సంవత్సరపు బ్యాలెన్స్ షీటులో చూపించబడిన రిజర్వులు (రివాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	1961.68					
8	రాబా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) a) బేసిక్: b) డైల్యూటెడ్:	0.52 0.52	0.21 0.21	0.48 0.48	0.94 0.94	1.79 1.79	1.82 1.82

మంత్యాంశాలు:
1. పై ఆర్థిక ఫలితాలు కమిటీచే సమీక్షించబడిన మరియు 14.02.2023న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా పరిశీలించబడినవి మరియు ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజ్‌తో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌ల పై పేర్కొనబడిన సారాంశం. త్రైమాసిక ఆడిటేయబడిన ఆర్థిక ఫలితాల వివరాలు స్టాక్ ఎక్సేంజ్(ల) వెబ్‌సైట్‌లు www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.

For Concord Drugs Limited
సం/-
(ఎస్ కోటి రెడ్డి)
మేనేజింగ్ డైరక్టర్
(DIN - 02829319)

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 14-02-2023

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

కార్పొరేట్ కార్యాలయం: నెం.2, వెట్ వెలాసి మొదలి లంతస్తు, ఎన్.ఎస్.కె. రోడ్, పెరంబూర్, చెన్నై-600 001.
బ్రాంచ్ చిరునామా: 102, మొదటి లంతస్తు, మందపాటి బిల్డర్స్, 7-1-59/2, 59/6, హైదరాబాద్-500 016.
సంప్రదించాల్సిన నంబర్: శ్రీ వెంకటేష్ మరియు కుమార్. మొబైల్: 98866 99104.

ఇ-వేలం ద్వారా స్థిరాస్తిని సంబంధించి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) కు అనుగుణంగా ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన మరియు

ఇందుమూలంగా సాధారణ ప్రజలనీతని సాధారణంగా మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/తన/రుణగ్రహీతనుపై

కోమటిరెడ్డిపై ఏఐసీసీ గుర్రు

కీలక సమయంలో అనుచిత వ్యాఖ్యలా?

- రాజీకై విరణ... సంతృప్తి చెందని వైనం
- క్యాడర్ మనోధైర్యాన్ని దెబ్బతీశారంటూ ఆగ్రహం
- కోమటిరెడ్డి తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నారు : మాణిక్‌రావు ఠాక్రే

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పొత్తులకు సంబంధించి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ సీరియస్ అయ్యింది. ఇలాంటి వ్యాఖ్యలు క్యాడర్ మనోధైర్యాన్ని దెబ్బతీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల సమీపిస్తున్న కీలక తరుణంలో పార్టీపై ఆ సందర్భ వ్యాఖ్యలు చేయడం ద్వారా పార్టీని ఇరకాటంలోకి నెట్టారని అసంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రేకు వివరణ ఇవ్వాలంటూ ఏఐసీసీ ఆదేశించిన నేపథ్యంలో ఆయన భేటీ అయ్యారు. పొత్తులపై తాను ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదంటూ కోమటిరెడ్డి తెలిపారు. తమరికు బుధవారం హైదరాబాద్‌లో బుధవారం ఉదయం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఠాక్రేను కలిశారు. ఇదిలా ఉండగా ఆయన చెప్పిన సమాధానానికి ఆయన సంతృప్తి చెందలేదని తెలిసింది. మరోవైపు కోమటిరెడ్డిపై పార్టీ నేతల విమర్శల పర్వం ఆగలేదు. రేవంత్‌రెడ్డి సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీ గదుల్లో కూర్చొని పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైందికాదని వారేకాదని వ్యాఖ్యానించారు. ఠాక్రేను కలిసినంతరం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భేటీలో తన వ్యాఖ్యలపై చర్చ జరగలేదని, తన మాటలను తప్పుగా ప్రచారం చేశారని తెలిపారు. ఎన్నికలకు ఏవిధంగా సిద్ధం కావాలనే అంశాన్ని ఠాక్రేతో చర్చించినట్లు తెలిపారు. ముందస్తుగా టికెట్లు ఇవ్వాలని, గెలిచే వాళ్లకు టికెట్ ఇవ్వాలని కోరినట్లు వివరించారు.

వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు : ఠాక్రే

పార్టీపై వెంకటరెడ్డి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే తెలిపారు. ఆయన రాహుల్‌గాంధీ ఆదేశాలకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ నాయకులంతా ఐక్యంగా ఉన్నారని, త్వరలోనే పాదయాత్ర చేస్తారని వెల్లడించారు.

హాత్ సే హాత్ కార్యక్రమంపై ఠాక్రే సమీక్ష

హాత్ సే హాత్ యాత్రను విజయవంతం చేసేందుకు టీపీసీసీ ఉపాధ్యక్షులతో మాణిక్‌రావు ఠాక్రే సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. హాత్ సే హాత్ అభియాన్ యాత్రను ప్రతి నియోజకవర్గంలో నిర్వహించాలని చెప్పారు.

కాగా ఈ సమావేశానికి 34 మంది ఉపాధ్యక్షులు హాజరు కావాల్సి ఉండగా...కేవలం తొమ్మిది మంది మాత్రమే హాజరయ్యారు. పీసీసీ ఉపాధ్యక్షుల గైర్హాజరుపై ఠాక్రే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు గైర్హాజరయ్యారనే దానిపై వివరణ ఆడగాలంటూ ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ వైస్ ఛైర్మన్ మహేశ్వర్ రెడ్డికి సూచించారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటించి హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొంటానని చెప్పారు. వసతీకు బాగాలేకుంటే పార్లమెంట్ ఇంచార్జిలుగా ఉన్న వారిని మార్చాలి ఉంటుందని హెచ్చరించారు.

ఎమ్మెల్యే ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏవరో చెప్పాలి : నిరంజన్

ఎమ్మెల్యే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత కూడా ఇంకా రిటర్నింగ్ అధికారిని ఎన్నికల సంఘం ప్రకటించలేదని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జి నిరంజన్ విమర్శించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్నికల నియమావళి ప్రకారం అభ్యర్థి నేరాల నమోదుకు సంబంధించి ఎన్నికల నిబంధన ఉందా?అని ప్రశ్నించారు. ఈ విషయాలపై అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.ఎం.డోబ్రియాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేహ దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్, హెచ్‌ఓఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్ అన్నారు. బుధవారం హైదరాబాద్ దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో అటవీ శాఖ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు రెండు రోజుల పాటు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్.ఎం. డోబ్రియాల్ మాట్లాడుతూ అటవీ అధికారులు, సిబ్బంది అడవుల రక్షణలో నిత్యం విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. దాల్నినర్, భద్రాద్రి, రాజన్న, యాదాద్రి, జోగులాంబ, బాసర, కాళేశ్వరం అటవీ సర్కిళ్లకు చెందిన అటవీ సిబ్బంది తో పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. రన్నింగ్, కబడ్డీ, లాంగ్ జంప్, వెయిట్ లిఫ్టింగ్, డిస్కస్‌త్రో, క్యారమ్స్, చెస్, రైఫిల్ షూటింగ్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు రెండు రోజుల పాటు జరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ (కంపా) లోకేష్ జైస్వాల్, ఫారెస్ట్ అకాడమి ఇందార్తి డైరెక్టర్ ఏఎసీసీ మేరు, ఫారెస్ట్ కాన్జర్వేటర్ ఎండీ చంద్రశేఖరరెడ్డి, ఉన్నతాధికారులు సునీత భగవత్, భద్రాద్రి, రాజన్న, యాదాద్రి, జోగులాంబ, బాసర, కాళేశ్వరం అటవీ సర్కిళ్లకు చెందిన అటవీ సిబ్బంది అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

Response Informatics Limited
Plot No.42, Nagarjuna Hills, Punjagutta, Telangana-500082.
CIN No. L72200TG1998PLC025871

31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలల కాలానికి అడిటేయబడ్డ స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక సారాంశం

(రూ. లక్షల్లో)

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం		మొత్తం 9 నెలలు
		31.12.2022	31.12.2021	31.12.2022
		Un Audited	Un Audited	Un Audited
1	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	250.51	216.12	718.48
2	పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (మినహాయింపుల మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత)	53.49	27.87	81.99
3	పన్ను తరువాత కాంప్రహెన్సివ్ నికర లాభం/(నష్టం) (మినహాయింపుల మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత)	53.49	27.87	81.99
4	ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ/షేర్)	747.84	597.64	747.84
5	రివాల్యువేషన్ రిజర్వు (మునుపటి సంవత్సరం బ్యాలెన్స్ షీట్‌లో చూపించిన విధంగా)	0	0	0
6	ఆదాయ ప్రతిపత్తి రాబడి (ఆపరేషన్ల నిలుపుదల కొరకు)			
	a) ప్రాథమిక	0.72	0.47	1.13
	b) డైల్యూటెడ్	0.73	0.47	1.11
7	ఆదాయ ప్రతిపత్తి రాబడి (ఆపరేషన్ల నిలుపుదల మరియు కొనసాగుతున్న కార్యకలాపాల తరువాత)			
	a) ప్రాథమిక	0.72	0.47	1.13
	b) డైల్యూటెడ్	0.73	0.47	1.11

గమనిక: పై వివరాలు సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌లతో దాఖలుచేయబడిన 31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసిక & తొమ్మిది నెలల కాలానికి అడిటేయబడ్డ స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క సారాంశం మాత్రమే. పూర్తి వివరాలు బీఎస్ఈ వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.responseinformatics.com) లో అందుబాటులో ఉన్నాయి.

For RESPONSE INFORMATICS LIMITED
Sd/-
Managing Director

AIL&FS | Engineering Services

IL&FS Engineering and Construction Company Limited
CIN: L45201TG1988PLC008624
Regd. Office: D.No.8-2-120/113, B-Block,1st Floor, Sanali Info Park, Road No. 2, Banjara Hills, Hyderabad - 500033
Ph: 040-40409333; Fax: 040-40409444; Email: cs@ilfsengg.com; Web: www.ilfsengg.com

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిటేయబడని స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక

(రూపీ పేరా మినహా రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్ (31-12-2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపు ఆడిటేయబడనివి)					కన్సాలిడేటెడ్ (31-12-2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపు ఆడిటేయబడనివి)				
	31.12.2022	31.12.2021	31.12.2022	31.12.2021	31.03.2022 (Audited)	31.12.2022	31.12.2021	31.12.2022	31.12.2021	31.03.2022 (Audited)
అమ్మకపు నుండి పూర్తి ఆదాయం	2236	5196	10802	24959	37868	2236	5196	10802	24959	37868
కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుల మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత)	(1915)	(7972)	(3928)	(9927)	(20692)	(1915)	(7972)	(3928)	(9927)	(20692)
పన్నుకు ముందు కాలవ్యవధికి నికరలాభం (మినహాయింపుల మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత)	(2451)	(1616)	(4464)	(3571)	(38635)	(2451)	(1616)	(4464)	(3571)	(38635)
పన్ను తరువాత కాలవ్యవధికి నికర లాభం (మినహాయింపుల మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత)	(2451)	(1616)	(4464)	(3571)	(38635)	(2451)	(1616)	(4464)	(3571)	(38613)
కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కంప్రిహెన్సివ్ లాభం మరియు పన్ను తర్వాత కలిపి ఇతరం	(2451)	(1616)	(4448)	(3571)	(38652)	(2451)	(1616)	(4448)	(3571)	(38630)
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	13,112	13,112	13,112	13,112	13,112	13,112	13,112	13,112	13,112	13,112
వాటా ఒక్కింటికి రాబడి (వీటి ముఖ విలువ రూ.10/-ఒ చొప్పున) (కార్యకలాపాలు నిలిపి & కొనసాగిన కార్యకలాపాలకు)	(1.87)	(1.23)	(3.40)	(2.72)	(29.47)	(1.87)	(1.23)	(3.40)	(2.72)	(29.45)

గమనిక:
పై వివరాలు 31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కోసం ఆర్థిక ఫలితాల పై (లిస్టింగ్ అండ్ అదర్‌డిస్క్లోజర్ రెక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌లతో దాఖలుచేయబడిన 31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి యొక్క ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.ilfsengg.com లో అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆర్థరుల పేరున
For IL&FS Engineering and Construction Company Ltd
సం/-
ఠాకుర్ అరిందమ్ ఠాకుర్
డైరెక్టర్
DIN # 01825694

ప్రదేశం: గుంటూర్
తేదీ: 14-02-2023

బీబీసీపై కేంద్రం ప్రతీకారం తగదు

ఐటీ దాడులకు జర్నలిస్టు సంఘాల ఖండన

నవతెలంగాణ - హైదరాబాద్

గుజరాత్‌లోని గోద్రా అల్లర్లపై బీబీసీ ప్రసారం చేసిన సంచలనాత్మక డాక్యుమెంటరీ విషయంలో కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడటాన్ని పలు జర్నలిస్టు సంఘాలు ఖండించాయి. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య, ప్రధాన కార్యదర్శి బీ.ఐవవుయ్య, ఎంఏఖాజ్జా జాతీయ కార్యదర్శి పీ.ఆనందం, ఎస్ఏజే సీనియర్ సెక్రెటరీ జనరల్ ఎస్.కొండయ్య, టీబీజేఏ రాష్ట్ర అధ్యక్షులు పీ. రాధిక, ప్రధానకార్యదర్శి వి.జీ్వతిబసు, హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు బీ. అరుణ్‌కుమార్, బీ. జగదీశ్ ఖండనం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో మీడియా స్వేచ్ఛను కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షరం చేస్తున్నదన్నారు. ఐటీ దాడుల పేరుతో ప్రతికార దాడులు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. గత మూడు రోజుల్లో న్యూఢిల్లీ, ముంబయి బీబీసీ కార్యాలయాల్లో నిరంతరాయంగా ఐటీ దాడులు చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని అన్నారు. ప్రజల తరపున మీడియా పనిచేయకూడదా ? అని ప్రశ్నించారు.

మీడియా అంటేనే ప్రజలు, ప్రభుత్వాల మధ్య వారధిగా ఉండేదని గుర్తు చేశారు. పాత్రికేయుల భోజన ట్యూన్‌చేయడం, లాప్‌ట్యూన్‌లను బలవంతంగా ఐటీ అధికారులు స్వాధీనం చేసుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. ఐటీ దాడులు చేస్తూ, నర్వే అని బుకాయించడాన్ని ఖండించారు. ప్రధాని మోదీ గుజరాత్ అల్లర్లపై తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని కోరారు. దాడుల ద్వారా మీడియా సంస్థలను భయపెట్టాలని చూడటం, స్వేచ్ఛను సంకెళ్లు వేసే ప్రయత్నం చేయడం చెల్లదని చెప్పారు. ప్రభుత్వ ఏజెన్సీలను కీలుబొమ్మలుగా మార్చేసి మోదీ ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. బీబీసీ డాక్యుమెంటరీపై అభ్యంతరాలు ఉంటే, సెన్సార్ (సెన్సార్‌షిప్) ద్వారా వీటిపై చేసుకోవచ్చని సూచించారు. వెంటనే బీబీసీపై ఐటీ దాడులను ఆపాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా శ్రీ శ్లోక పాఠశాల 6వ వార్షికోత్సవం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

శ్రీ శ్లోక పాఠశాల ఆరవ వార్షికోత్సవ వేడుకలు మంగళవారంరాత్రి గండి మైసమ్మలో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు, ఏకపాత్రాభినయాలు, వివిధ్ న విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరయ్యారు. స్థానిక ప్రముఖులు ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్ యాదవ్,కౌన్సిలర్ సాయి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లమ్మ దుర్గుడను జరిగి నాలుగేండ్లు అయినందున, ప్రాణాలు కోల్పోయిన జవానుల స్మారకార్థంకొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో పాఠశాల డైరెక్టర్ కుశదల అంజనీయులు చేస్తున్న కృషిని అభినందించారు. ఆరేండ్లుగా గండిమైసమ్మ పరినర ప్రాంత విద్యార్థులకు విద్యాదీపన చేస్తూ, వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటుగా అన్ని రంగాలలో రాణించాలని అభిలషించారు.

ప్రభుత్వ బడుల్లో పెరిగిన విద్యార్థులు

మన ఊరు మనబడితో మరింత మంది చేరే అవకాశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగింది. ఇటీవల ప్రకటించిన సామాజిక, ఆర్థిక సర్వే-2023 గణాంకాల ప్రకారం ఏడాది కాలంలో దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు సర్కారు బడుల్లో అదనంగా నమోదయ్యారు. ఈ మేరకు సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ అర్వింద్ కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2020-21లో ఉన్న 41,220 నుంచి 2021-22లో 41,369కు పెరిగాయి. 2020-21లో 60.40 లక్షల మంది విద్యార్థులుండే, 2021-22లో 62.30 లక్షలకు పెరిగారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఇంగ్లీష్ మీడియంలో బోధన, సాఫ్ట్‌స్కిల్స్ ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు మొగ్గు చూపుతున్నారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదవు తున్న విద్యార్థుల శాతం 2019-20లో 42.91 శాతం, 2020-21లో 43.47 శాతం,2021-22లో 49.77 శాతంగా ఉన్నదని పేర్కొన్నారు. అంటే నమోదు శాతం ఏటా పెరుగుతున్నదని తెలిపారు. ఇదే కాలంలో ప్రయివేటు పాఠశాలల్లో 2019-20లో 57.09 శాతం, 2020-21లో 56.53 శాతం, 2021-22లో 50.23 శాతానికి పడిపోయిందని పేర్కొన్నారు. అంటే ప్రయివేటు పాఠశాలల్లో నమోదు శాతం గణనీయంగా తగ్గిందని వివరించారు. ప్రాథమిక స్థాయి నుంచి ప్రాథమికోన్నత స్థాయికి వెళ్లున్న విద్యార్థుల శాతం చేవాన్నపరంగా సగటున 3.83 శాతం ఉండే, రాష్ట్రంలో 7.48 శాతం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, మన ఊరు-మనబడి కార్యక్రమం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు మరింత పెరగనుందని పేర్కొన్నారు. మూడేండ్ల వ్యవధిలో రూ.7,289.54 కోట్లతో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని 26,065 పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. మొదటి దశలో రూ.3,497.62 కోట్లతో 14,71,684 మంది విద్యార్థులు చదువుతున్న 9,123 పాఠశాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఏ విషయంలోనూ వెనుకబడి ఉండొద్దనే సీఎం కేసీఆర్ భావించి ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఇది విజయవంతమైతే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయనదరులో అతిశయోక్తి లేదని పేర్కొన్నారు.

చేనేత స్కాంపై ఈడీకి దాసు సురేష్ ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చేనేత కుంభకోణంపై ఎన్‌పోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి బీసీ రాజ్యాధికార సమితి నేత దాసు సురేష్ ఫిర్యాదు చేశారు. దాన్ని ఈడీ స్వీకరించింది. విచారణను వేగవంతం చేసి నిందితులను చట్టబద్ధంగా శిక్షించాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

KERNEX MICROSYSTEMS (INDIA) LTD.
(AN ISO 9001 : 2015 CERTIFIED COMPANY CIN:L30007TG1991PLC013211)
Regd. and Corporate Office: Plot No.38 (part) to 41, Hardware Park, TSIIC Layout, Survey No.1/1, Kancha Imarat, Raviryal Village, Maheswaram Mandal, Ranga Reddy Dist, Hyderabad – 501 510. Tel: +91-8434667600, Email: acs@kernex.in

Extract of Un-Audited (Standalone & Consolidated) Financial Results For the Quarter and Nine Months Ended 31st December, 2022.
(Rs. in Lakhs)

Sl. No.	PARTICULARS	Standalone			Consolidated		
		Quarter Ended	Nine Months Ended	Quarter Ended	Quarter Ended	Nine Months Ended	Quarter Ended
		31-12-2022	31-12-2022	31-12-2021	31-12-2022	31-12-2022	31-12-2021
		Un-Audited	Un-Audited	Un-Audited	Un-Audited	Un-Audited	Un-Audited
1.	Total Income from operations	25.70	157.06	33.84	210.72	352.20	106.63
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary items)	(511.51)	(1,213.51)	(207.14)	(348.72)	(1,133.98)	(193.63)
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and / or Extraordinary items)	(511.51)	(1,213.51)	(207.14)	(348.72)	(1,133.98)	(193.63)
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and / or Extraordinary items)	(529.62)	(1,381.80)	(218.23)	(366.84)	(1,164.13)	(204.72)
5.	Total Comprehensive income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and other comprehensive income (after tax)]	(529.62)	(1,381.80)	(218.23)	(341.60)	(1,101.04)	(181.11)
6.	Equity share capital (Face value of Rs.10/- each)	1,379.97	1,379.97	1,249.97	1,379.97	1,379.97	1,249.97
7.	Reserve (excluding Revaluation Reserve) as show in the Audited Balance Sheet of the previous year	-	-	-	-	-	-
8.	Earnings per share (before extraordinary items) (of Rs.10/- each)						
	(a). Basic	(3.84)	(10.01)	(1.75)	(2.66)	(8.44)	(1.64)
	(b). Diluted	(3.84)	(10.01)	(1.75)	(2.66)	(8.44)	(1.64)

Notes:
1. The above results were reviewed and recommended by the Audit Commitee on 12th February 2023 and approved by the Board of Directors of the Company at their meeting held on 14th February, 2023.
2. The above is an extract of detailed format of Quarterly/ Nine Months ended Standalone and Consolidated Financial Results filed with the Stock Exchanges under regulation 33 of SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Annual Financial Results are available on the Stock Exchange website.i.e, BSE Limited at www.bseindia.com and NSE Limited at www.nseindia.com and on Company' website: www.kernex.in

By order of the Board of Directors
For KERNEX MICROSYSTEMS (INDIA) LIMITED
Sd/-
M.B. NARAYANA RAJU
Whole-Time Director
DIN - 07993926

Place : Hyderabad
Date : 14-02-2023

SRI KPR INDUSTRIES LIMITED
CIN: L20200TG1988PLC009157
5th Floor, V.K Towers (Formerly KPR House), Sardar Patel Road, Secunderabad – 500 003,
Phone: +91 40 27847121. E-mail: bwpl9@yahoo.com

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిటేడేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ. లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
	ముగిసిన త్రైమాసికానికి			ముగిసిన అర్థ సంవత్సరానికి		ముగిసిన సంవత్సరానికి	ముగిసిన త్రైమాసికానికి			ముగిసిన అర్థ సంవత్సరానికి		ముగిసిన సంవత్సరానికి
	31.12.2022 (Unaudited)	30.09.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	31.12.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	31.3.2022 (Audited)	31.12.2022 (Unaudited)	30.09.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	31.12.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	31.3.2022 (Audited)
1 అమ్మకాల నుండి పూర్తి ఆదాయం	54.25	161.08	42.90	319.81	463.08	500.70	159.02	854.18	165.72	1257.81	1013.28	1179.75
2 కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను మినహాయింపు మరియు/ లేదా అసాధారణ అంశాలకు ముందు)	-1.55	52.01	-21.95	57.44	157.41	142.16	-90.86	558.45	-67.15	403.44	234.71	51.65
3 పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుల మరియు/ లేదా అసాధారణ అంశాల తరువాత)	-1.55	52.01	-21.95	57.44	157.41	142.16	-90.86	558.45	-67.15	403.44	234.71	51.65
4 పన్ను తదుపరి కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుల మరియు/ లేదా అసాధారణ అంశాల తరువాత)	-15.23	41.86	-27.37	35.20	143.02	124.69	-84.92	470.72	22.93	322.68	278.29	35.15
5 కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రిహెన్సింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-15.23	41.86	-27.37	35.20	143.02	124.69	-84.92	470.72	22.93	322.68	278.29	35.15
6 ఈక్విటీ వాటా మూలధనం	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57
7 గత సంవత్సరం యొక్క ఆడిటేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు						5627.83						8629.54
8 వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- వాటా ఒక్కింటికి) (కొనసాగింపు & నిలిపివేయబడ్డ అంశాలపరంగా కొరకు)												
1. బేసిక్	-0.08	0.21	-0.14	0.17	0.71	0.62	-0.42	2.34	0.11	1.60	1.38	0.17
2. డైల్యూటెడ్	-0.08	0.21	-0.14	0.17	0.71	0.62	-0.42	2.35	0.11	1.60	1.38	0.17

1. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14,ఫిబ్రవరి, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి, పరిగణించబడినవి మరియు రికార్డుపై చేర్చబడినవి.
2. వర్తించవలసిన కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 & ఇతర గుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు విధానాల ప్రకారం తగిన నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఇండాస్ ఏఎస్)తో అనుసరించి పై ఫలితాలు రిపోర్డు చేయబడినవి.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రెక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 (3) క్రింద అనుసరించవలసిన మార్పిడి చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు స్వీకరించబడినవి.
4. త్రైమాసికాదిది మరియు తొమ్మిది నెలల కాలపరిమితికి ఐపీఓ-ఎఎస్ 108 క్రింద వర్తించవలసిన సెగ్మెంట్ వారీగా రిపోర్టింగ్ వేరుగా ఇవ్వబడినది.
5. సెబీ సర్కులర్ సెం.సిఐఆర్/సిఎఫ్‌డి/సిఎం/8/2015 తేదీ 30 నవంబర్, 2015లో పేర్కొన్న ఆడిటేయేతర త్రైమాసిక ఫలితాల ఫార్మాట్ అనువది ఐపీఓ ఎఎస్‌తో అనుసరింది అవసరమైన కంపెనీలకు వర్తింది కంపెనీల చట్టం, 2013 యొక్క షెడ్యూల్ 3 (డిఫెన్స్ 2)లో పేర్కొన్న అడిటేయబడ్డ ఫలితాలకు సమానమైనవిగా మార్పులు చేయబడినవి.
6. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రెక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క

పోరాటాల ఫలితంగానే కార్మికుల వేతనాలు పెంపు

- పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం
- వచ్చేనెల 13న కలెక్టరేట్ల ముట్టడి : మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల యూనియన్ పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచిందని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ పేర్కొంది. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల 13న కలెక్టరేట్లను ముట్టడించాలని పిలుపునిచ్చింది. బుధవారం హైదరాబాద్‌లోని సందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి.చక్రపాణి అధ్యక్షతన రాష్ట్ర విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి రమ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ప్రభుత్వం చొరవ తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. గత ఎనిమిదేండ్లుగా ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని విమర్శించారు. నిరంతరం పోరాటాల మూలంగానే రాష్ట్ర ప్రభుత్వం రూ. 2000 పెంచుతూ జీవోనెంబర్ 80 విడుదల చేసిందని తెలిపారు. ఆ జీవోను 2022 మార్చిలో ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు వేతనాలను అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇచ్చిందనీ, కేంద్ర ప్రభుత్వం వాటా పెంచాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కేంద్రం ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఇందూరి నులోచన, దానరి కళావతి, పి.సైదమ్మ, పి.వీరకుమార్, సత్యనారాయణ, సుల్తాన్, యాక లక్ష్మి, మాయ గీత తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తెలుగుదేశం

సర్వం సన్నద్ధంకండి : రాష్ట్ర అధ్యక్షుడు కానాని

నవతెలంగాణ - హైదరాబాద్

త్వరలో ప్రారంభమయ్యే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని పొలిట్‌బ్యూరో నియోజకవర్గ స్థాయి నాయకులను తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కానాని జ్ఞానేశ్వర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన మెటీరియల్ కిట్లను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వేతల మీదుగా పార్టీ శ్రేణులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ భవన్‌లో పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులతో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కానాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత పేద ప్రజాసీకానికి తెలుగుదేశం ఆవిర్భావంతోనే నిజమైన సాధికారత వచ్చిందన్నారు. దీనీ, ఎన్టీ, ఎస్‌లకు రాజకీయ, సామాజిక న్యాయంతో పాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కల్పించి రాజ్యాధికారంలో టీడీపీ భాగస్వామ్యం కల్పించిందన్నారు. దేశంలోనే తొలిసారి మినీ-మహానాడు పేరుతో వర్గాల సంక్షేమం కోసం ఎన్టీఆర్ కష్టి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి ఐటీ రంగంలో హైదరాబాద్‌ను అగ్రగామిగా నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.

సంక్షేమ, అభివృద్ధి, సామరస్య పాలన కోసం తెలంగాణలో మరలా టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని జ్ఞానేశ్వర్ చెప్పారు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలు చేపట్టిన మంచి పనులను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. ప్రతి గ్రామంలో టీడీపీ జెండాను ఎగురవేసి ప్రతి ఇంటికి వెళ్లి ఆదివర్లలకు బొట్టు పెట్టి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు అబ్బూరి నుల్లారావు, రాష్ట్ర టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ దియ్యాల నురేష్, పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు నుబాష్ యాదవ్, కష్ణమాదిగ, యాదగౌడ్, దుర్గ ప్రసాద్, గోపాల్ రెడ్డి, ఆళేక్ గౌడ్, సంజయ్, రాష్ట్ర నాయకులు ఆరీఫ్, విజి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ సర్వీసును కూడా కౌంట్ చేయాలి

- 'గిరిజన గురుకులాల'పై హైకోర్టు తీర్పు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గిరిజన గురుకుల విద్యా సంస్థల్లో పనిచేసే బోధన సిబ్బందికి పెర్ల ఎత్తున మేలు జరిగేలా హైకోర్టు తీర్పు వెలువడింది. సర్వీసులో చేరిన తేదీ నుంచే పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఇదే విధంగా కాంట్రాక్టు సర్వీసులో చేరిన తేదీ నుంచే వారికి సర్వీసు క్రమబద్ధీకరణ నిబంధనలు వర్తిస్తాయని తెలిపింది. రుషికేష్ కుమార్ మరో 120 మంది దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ వెణుగోపాల్ జటివల తీర్పును వెలువరించారు.

2000 నుంచి 2003 మధ్యకాలంలో కాంట్రాక్టు విధానంలో భాగంగా సర్వీసులో చేరిన బోధన సిబ్బందిని ప్రభుత్వం 2008లో క్రమబద్ధీకరించింది. 2004 తర్వాత పెన్షన్ స్కీమ్ లేదని చెప్పి వాళ్లను కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంలోకి తీసుకొస్తూ 2018లో సర్యులర్‌ను జారీ చేసింది. 2018 డిసెంబర్ 18న ఇచ్చిన ఆ సర్యులర్‌ను సవాల్ చేసిన పిటిషనర్‌పై హైకోర్టు తుది ఉత్తర్వులు జారీ చేసింది. వారందరికీ రెగ్యులర్ సర్వీస్ బెనిఫిట్స్ కల్పించాలి..నియామక తేదీ నుంచే కంట్రిబ్యూటరీ పెన్షన్‌ను అమలు చేయాలి..కాంట్రాక్ట్ సర్వీస్ నియామక తేదీని ఆధారంగా చేసుకుని సర్వీసును లెక్కించాలి..ఇదే ప్రామాణికం..ఇదే విషయాన్ని పేర్కొంటూ ఉమ్మడి ఏపీ హైకోర్టు తీర్పు వెలువరించింది. 2004 తర్వాత పెన్షన్ స్కీమ్ లేదని చెప్పి అప్పటికే పనిచేస్తున్న వారికి స్కీమును వర్తింపచేయమని చెప్పడం సరికాదు. 2002 నుంచి చేస్తుంటే 2008లో రెగ్యులరైజ్ అయ్యారని చెప్పటం చెల్లదు. కాంట్రాక్ట్ విధాన నియామకు తేదీ నుంచే సర్వీసును లెక్కించాలి. పీరంతా గురుకుల సొసైటీ కిందకు వస్తారని చెప్పడం సరికాదు. పీళ్లందరికీ ప్రభుత్వ సంబంధ నిధి నుంచే జీతాలు చెల్లింప ఉంది. కాబట్టి గతంలో ఇదే హైకోర్టు శ్రీలక్ష్మి, ఏపీ ప్రభుత్వం మధ్య కేసులో ఇచ్చిన తీర్పు ప్రకారం పిటిషనర్లను ఆమెదిస్తున్నాం... అని హైకోర్టు స్పష్టం చేసింది.

గజ్వేల్ అభివృద్ధిపై ఫ్రే..

గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ చిన రాజమౌళిపై 20 మంది ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన అమలుపై హైకోర్టు జస్టిస్ భాస్కరరెడ్డి స్టే విధించారు. రద్దయిన చట్ట నిబంధనల కారణంగా గతంలో పలు మున్సిపాల్టీల చైర్మన్లకు సంబంధించిన అవిశ్వాస తీర్మాన నోటీసులపై స్టే ఇచ్చినట్లుగానే గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ కేసులోనూ స్టే ఇస్తున్నట్లు తెలిపారు. విచారణను 21వ తేదీకి వాయిదా వేశారు.

ఈడబ్ల్యూఎస్‌ను అమలు చేయాలి

పీఏహెచ్‌ఈ ఇతర ప్రవేశాల్లో ఆర్థికంగా వెనుకబడిన రిజర్వేషన్లను (ఈడబ్ల్యూఎస్) అమలు చేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ ఆదేశించారు. పీఏహెచ్‌ఈ అధ్యనుక్రమ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు లేకపోవడంపై రంగారెడ్డి జిల్లా చింతలకు చెందిన పీఏహెచ్‌ఈ దరఖాస్తుదారుడు ఎస్.ఉమ వేసిన పిటిషన్‌పై ఈ ఉత్తర్వులను జారీ చేశారు.

దళిత క్రైస్తవులకు రాజకీయ అవసరాలు..

- లౌకిక స్వరూపాన్ని కాపాడుతున్న సీఎం కేసీఆర్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో దళిత క్రైస్తవులకు సీఎం కేసీఆర్ రాజకీయ అవకాశాలు కల్పిస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రానున్న రోజుల్లో సమయం.. సందర్భాన్నిబట్టి మరింత మందికి అవకాశాలు కల్పిస్తారని ఆమె తెలిపారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో లౌకిక స్వరూపాన్ని కాపాడుతున్నారని చెప్పారు. శాంతి సామరస్యాలతోనే రాష్ట్రం అభివృద్ధిని సాధిస్తుందని ఆమె వివరించారు. సీఎం కేసీఆర్ జన్మదినోత్సవాన్ని (ఆదివారం 17) పురస్కరించుకుని బుధవారం సికింద్రాబాద్‌లో టీఎస్ ఫుడ్స్ ట్రైనీ మేజ్ రాజేష్ సాగర్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కవిత మాట్లాడుతూ... దేశంలో గగ్గోలు పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో అందుకు భిన్నంగా గత తొమ్మిదేండ్లలో మన రాష్ట్రంలో ఒక్క మతకల్లోలం కూడా చోటు చేసుకోలేదని గుర్తు చేశారు. సీఎం జేఎస్ భంతి భద్రత పట్ల చూపుతున్న శ్రద్ధ వల్లే ఇది సాధ్యమైందని వివరించారు. గంగా జమునా తహజీబ్ తరహాలో అందరూ కలిసి మెలిసి జీవించినప్పుడు రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

అదరగొట్టిన అమ్మాయిలు

- వెస్టిండీస్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలుపు • ఐసీసీ మహిళల టి20 ప్రపంచకప్

కేప్‌టౌన్: ఐసీసీ మహిళల టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు వరుసగా రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై 7వికెట్ల తేడాతో నెగ్గిన టీమిండియా.. బుధవారం జరిగిన గ్రూప్-బి రెండో లీగ్ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తుచేసింది.

తొలిగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 118పరుగులు చేసింది. ధేదనలో టీమిండియా 18.1 ఓవర్లలో కేవలం 4 వికెట్ల మాత్రమే కోల్పోయి 119పరుగులు చేసి విజయం సాధించింది. దీంతో గ్రూప్-బిలో భారత్ 4పాయింట్లతో రెండోస్థానంలో నిలిచింది.

జీబ్రానిక్స్ కొత్త బ్లూటూత్ స్పీకర్

చెన్నై : ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉపకరణాల సంస్థ జీబ్రానిక్స్ భారత్‌లో జెబ్-రాకెట్ 500 కొత్త బ్లూటూత్ స్పీకర్‌ను ఆవిష్కరించింది. ప్రముఖ డీసీ పాత్రలు ది జోకర్, బ్లాక్ ఆడమ్ ల ప్రేరణతో దీనిని రూపొందించారు. దీనిని జీబ్రానిక్స్ డైరెక్టర్ యష్ దోషి ఆవిష్కరించారు. ఐపా, బయట ఉపయోగించే విధంగా కొత్త ఫీచర్‌లతో దీనిని తయారు చేశారు. ఇన్‌బిల్ట్ బ్యాటరీ, 20 వాట్ల అవుట్‌పుట్ పవర్ ఇందులో ఉన్నది. ఈ కొత్త బ్లూటూత్ స్పీకర్ ఈనెల 17 నుంచి అమెజాన్‌లో అందుబాటులో ఉంటుంది. దీని ధర రూ. 3199.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
రామచంద్రాపురం బ్రాంచ్
23-35, ఆశోక్ నగర్, క్యాపిటల్ నగర్, రామచంద్రాపురం, హైదరాబాద్-502032. ఫోన్ నం.08455-280799, ఇ-మెయిల్ ఐడీ: iob2176@iob.in

స్వాధీనతా ప్రకటన (APPENDIX IV)(స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

ఇందుమూలముగా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ అధీకృత అధికారిగా దిగువ సంతకంచారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, రూల్ 3 రూల 3తో కలిసి చదవబడిన సెక్షన్ 13 (12)తో కూడిన మంజూరు అధికారాలను వినియోగిస్తూ **తేదీ.21.09.2022** న జారీ చేసిన **డిమాండ్ నోటీసు** అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన మొత్తం బాకాయి **తేదీ. 21.09.2022** నాటికి హోంలోన్ లోన్ ఖాతాకు **రూ.6,74,255.12/-** (ఆక్షరాల ఆరు లక్షల డెబ్భై నాలుగు వేల రెండు వందల పదిహేను రూపాయలు మరియు పదమూడు పైసలు మాత్రమే) మరియు అంగీకరించిన వెకిలో చేయని వడ్డీ యొక్క కాంట్రాక్టులపరీ లేదు మరియు వీర్లల ప్రకారం తదుపరి వడ్డీ, ఛార్జీలు 60వ రెపొందనపరిచిన **ఖాతాస్థాన : 1** శ్రీ కందవల్లి ప్రసాద్, ఇంటి నెం. 6-384/10/104, విజయ్ క్లాసిక్ అపార్ట్‌మెంట్, శాంతి నిలయం, రాజాజీ నగర్, నగరం, దమ్మాయిగూడ, కేసర మండలం, మేడ్చల్, తెలంగాణ-500083 (ముఖ్యస్థాన మరియు తనఖాదారు) (ఇక పిల్లల ఖాతాస్థానాలు గా పిలువబడును) రాష్ట్రం కోసం డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

(1) ఖాతాదారుడు పరుసు బకాయి సొమ్మును డిమాండ్ నోటీసు ప్రకారం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకంరు పరుసు ధృవీకరించిన రూలు నందరి రూల్ 8తో చదివి పరుసు సెక్షన్ 13(4) క్రింద దత్తం పొందిన **తేదీ.15.02.2023** న స్వాధీనం తీసుకోవడమైనది ప్రతిష్టాన ఖాతాస్థానాలకు మరియు సాధారణ ప్రజాసీమమును ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(2)సొంతం ప్రజలు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు అస్తిని కొనుగోలుచేయరాదని మరియు అస్తిని సంబంధించిన ఏదైన లావాదేవీలు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ యొక్క ఛార్జ్ కి లోబడి ఉంటాయని పెర్కొనబడ్డారు. **1. హౌసింగ్ లోన్ - ఖా.6,52,020.13 (ఆక్షరాల ఆరు లక్షల యాభై రెండు వేల ఇరవై రూపాయలు మరియు పైసలు పదమూడు మాత్రమే)** కాంట్రాక్టు రేట్లు మరియు ఒప్పందాలు, ఛార్జీలు మొదలైన వాటిపై వడ్డీతో పాటు, పైన పేర్కొన్న **తేదీ 21.09.2022** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేదీ వరకు మరియు పైన పేర్కొన్న తేదీ మరియు తేదీ వరకు మరియు పైన పేర్కొన్న తేదీ మరియు తేదీ వరకు **(18.11.2022 రూ.30000/-** మరియు **01.12.2022 కోడ్ రూ.13000/-** స్పాట్‌లు చేసుకున్న తేదీ నాటికి వెల్లించాల్సిన బకాయిలు **రూ.6,52,020.13 (ఆక్షరాల ఆరు లక్షల యాభై రెండు వేల ఇరవై రూపాయలు మరియు పదమూడు పైసలు మాత్రమే)** వెల్లించి తేదీ వరకు ఒప్పందం రీత్యా & మీగిలా ఛార్జీలు మీరుపైన పార్టీకి తదుపరి వడ్డీతో వెల్లించాలి.

(3) ఋణగ్రహీత, సెక్యూరిటీ ఆస్తుల ఋణ మొదలుపంక్తుల గుర్తించిన సరసు రద్దులలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లో గల నిబంధనల పై శ్రద్ధ పరిశాలనలేదు.

స్థిరాస్తి వివరములు

రంగాపెట్టి జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా, మహేశ్వరం సబ్-జిల్లా, మేడిపల్లి మండలం, దమ్మాయిగూడ గ్రామ పంచాయతీ, దమ్మాయిగూడ కొరాసు, నగరం గ్రామము, ఎమెసెం.598లో స్థాపు నెం.13 భాగం నుండు 80.00 చుగుణలు లేదా 86.88 చుగుణల కొమెట్రిమీటర్ ఆస్తి యొమతుకుల పొడ్డుయు: **ఉత్తరం :** స్థాపు నెం.14, **దక్షిణం :** స్థాపు నెం.12, **తూర్పు :** స్థాపు నెం.13 భాగం మరియు 5'-0" పొడారుల మార్గం, **పడమర :** పొరుగువారి భూమి.

తేదీ : 15.02.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : రామచంద్రాపురం ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

RICH `N' RICH FINANCE AND HOLDINGS LIMITED
CIN:L65910TG1992PLC014708
Registered Office: Flat No.403, Nirmal towers, Dwarakapuri Colony,Punjagutta Hyderabad Telangana,500082 India.
31.12.2022తో ముగిసిన త్రైమాసిం & తొమ్మిది నెలల కాంపరిమితికి సంబంధించి అడిటెడయిన స్టాండలోన్ అథిక ఫలితాల యొక్క సారాంశం
(రూ.లక్షల్లో)

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసిం 31-12-2022 అడిటెడయినది	ముగిసిన తొమ్మిది నెలల 31-12-2022 అడిటెడయిన	ముగిసిన త్రైమాసిం 31-12-2021 అడిట్ చేయలేదు
1	పూర్తి ఆదాయం	136.45	104.53	0.00
2	నికర లాభం (మమ్ము, మినహాయింపుల మరియు/లేదా అసాధారణ అంశాలకు ముందు)	43.64	111.41	22.77
3	కాలపు మొదు నికర లాభం (మినహాయింపుల మరియు/లేదా అసాధారణ అంశం తరువాత)	43.64	111.41	22.77
4	మమ్మ తరువాత నికర లాభం (మినహాయింపుల మరియు/లేదా అసాధారణ అంశం తరువాత)	32.66	83.36	17.04
5	పూర్తి మమగ్ర ఆదాయం (మమ్మ తరువాత ఉద్భవించిన లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (మమ్మ తరువాత)	32.66	83.36	17.04
6	పెయిడప్ ఈక్విటీ షాపా మూలధనం (ఫేస్‌వ్యల్యూ రూ.10/- చొప్పున)	50.00	50.00	50.00
7	షాపా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (ఎంచిన రాబడి)			
	ఎ) కొనిక:	6.53	1.57	0.34
	బి) క్రిమ్యాపిడ్:	6.53	1.57	0.34

గమనిక:
1. ఫై ఖాతాల ఫలితాలు కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.ఫిబ్రవరి,2023 తేదీన నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఖఖ డైరెక్టర్ల ద్వారా వరిగతించబడినవి మరియు ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిక్లోజర్ రెక్విరిమెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజీలతో రాజుల చేయబడిన త్రైమాసిక అథిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌ల పై సంక్షిప్త సారాంశం. త్రైమాసిక అథిక ఫలితాల వివరాలు స్టాక్ ఎక్సేంజీల వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.richrichfinance.com లో అందుబాటులో ఉంటాయి.

By and on behalf of the Board of Directors of Rich `N' Rich Finance and Holdings Limited
సం/-
ఆపూరి వెంకటేశ్వర్ రెడ్డి
పూర్తి కాలపు డైరెక్టర్
DIN:03023102

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 14-02-2023

SUPRA TRENDS LIMITED
CIN:L17121TG1987PLC007120
Registered Office: 112.A BLOCK, PARAGON VENKATADRI APTS, 3-4-812, BARKATPURA, HYDERABAD Telangana ,500027 India
31-12-2022తో ముగిసిన మూడవ త్రైమాసిక మరియు తొమ్మిది నెలలకు సంబంధించిన అడిటెడయిన స్టాండలోన్ అథిక ఫలితాలు
(రూ.లక్షల్లో)

క్ర.సం	వివరాలు	31.12.2022తో ముగిసిన త్రైమాసిం అడిటెడయినది	31.12.2022తో ముగిసిన తొమ్మిది నెలలు అడిటెడయినది	31.12.2021తో ముగిసిన త్రైమాసిం అడిటెడయినది
1	పూర్తి ఆదాయం	0.00	0.00	0.00
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మమ్ము, మినహాయింపు మరియు/లేదా అసాధారణ అంశంకు ముందు)	(0.83)	(5.48)	(0.59)
3	మమ్ము ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ అంశం తరువాత)	(0.83)	(5.48)	(0.59)
4	మమ్ము తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ అంశం తరువాత)	(0.83)	(5.48)	(0.59)
5	కాలవ్యవధి కొరకు మొత్తం మమగ్ర ఆదాయం [కాలవ్యవధి కొరకు మమ్మ (మమ్మ తరువాత) మరియు ఇతర మమగ్ర ఆదాయం (మమ్మ తరువాత)]	(0.83)	(5.48)	(0.59)
6	ఈక్విటీ షాపా మూలధనం షాపా (రూ.10/-చొప్పున ప్రతిటిద్ద చుట్టిన షాపా)	50.00	50.00	50.00
7	షాపా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల షాపు) (ఎంచిన రాబడి)-			
	ఎ) బేసిక్:	(0.17)	(1.10)	(0.12)
	బి) ప్రెలూటెడ్:	(0.17)	(1.10)	(0.12)

గమనించి:
1) ఫై ఖాతాల ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.ఫిబ్రవరి,2023 తేదీన నిర్వహించిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ ఈ అదర్ డిస్‌క్లోజర్ రెక్విరిమెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసిక అథిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశంపై పిరంగా ఉన్నది. త్రైమాసిక అథిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్సేంజీల వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్:(www.supratrends.com) పై కూడా అందుబాటులో ఉంటుంది.

సుప్రా ట్రెండ్స్ లిమిటెడ్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
సం/-
ఎం.వి.కిషోర్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర
DIN:03507178

ప్రదేశం: హైదరాబాద్
తేదీ:14-02-2023

పునరుద్ధరణ పనులు వేగవంతం చేయండి

ఘటనా స్థలాన్ని సందర్శించిన ద.మ.రైల్వే జీఎం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విశాఖపట్టం నుంచి హైదరాబాద్‌కు వస్తున్న గోదావరి ఎక్స్‌ప్రెస్ (రైలు నెంబర్ 12727) బీబీనగర్, భువనగిర్ రైల్వే స్టేషన్‌ల మధ్య పట్టాలు తప్పిన ప్రాంతంలో ట్రాక్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయన ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఉదయం 06.10 గంటలకు గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. రైలులోని ఎస్ 4 నుంచి ఎస్- 1 వరకు నాలుగు స్లీపర్ క్లాస్ బోగీలు, ఒక జనరల్ బోగీ, ఒక లగేజీ కమ్ బ్రేక్ వ్యాన్ పట్టాలు తప్పాయని వివరించారు. మిగిలిన 16 బోగీలకు ఎలాంటి నష్టం జరగలేదని, అదృష్టవశాత్తు ప్రయాణికులు ఎవరూ చనిపోలేదని వివరించారు. వెంటనే సహాయ చర్యలతో పాటు పునరుద్ధరణ పనులను చేపట్టేందుకు వైద్య సిబ్బందితో సహా రైల్వే అధికారుల బందం ఘాట్‌కేసర్ రీలీఫ్ ట్రైన్ (ఎంఆర్వీ), మెడికల్ రీలీఫ్ వ్యాన్ (ఎంఆర్వీ) సంఘటనా స్థలానికి చేరుకొని తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రయాణీకులంతా క్షేమంగా ఉన్నారని చెప్పారు. వట్టాలు తప్పిన కోచ్‌లలోని ప్రయాణికులను దెబ్బతినని బోగీలలోకి తరలించి, ఉదయం 8.40 గంటలకు సికింద్రాబాద్ స్టేషన్‌కు రైలు చేరుకునని తెలిపారు. సహాయ కేంద్రాన్ని ఏర్పాటుచేసి 040-27786666 ఫోన్ నెంబర్ దాగాల వివరాలను అందించామనీ, సికింద్రాబాద్ స్టేషన్‌లో మెడికల్ కిట్‌లతో అదనంగా వైద్య బందాలను పెర్చడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా 9 రైళ్ల రద్దు కాగా మరో 19 రైళ్లను పాక్షికంగా రద్దు చేశామన్నారు. 7 రైళ్ల సమయ వేళల్లో మార్పు, 6 రైళ్ల ఇతర మార్గాల దారా దారి మళ్లింపునట్లు చెప్పారు. రద్దు చేసిన రైళ్లలోని ప్రయాణికుల సౌకర్యార్థం సికింద్రాబాద్, నల్గండ స్టేషన్లలో ప్రత్యేక రిఫండ్ కౌంటర్ల ఏర్పాటు చేశామనీ, ట్రాక్ పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

Canara Bank
అమ్యూజిమెంట్ టాక్స్ బ్రాంచ్, లకడపుల సెక్షన్, సోమాజిగూడ-2, హైదరాబాద్
Email Id: recrohyd@canarabank.com

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 ప్రకారం అధీకృత అధికారిగా కానరా బ్యాంక్ నుండి ఋణం పొందిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులకు ఈ క్రింద పేర్కొన్న ఖాతాలకు సంబంధించి ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు ఋణ ఖాతాలలో చెల్లింపులు చేయడంలో విఫలమైనందున, ఈ క్రింద పేర్కొన్న ఖాతాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినందున, ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ దిగువ జాబితాలలో పేర్కొనబడిన మొత్తాలను ఈ నోటీసు జారీ చేయబడిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.

ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీతల పేరు, ఖాతా నెం.	ఆస్తి యొక్క వివరణ	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం
సెక్యూరిటైజేషన్ ఆస్తుల యొక్క వివరాలు: ఆస్తి సంబంధిత ఫ్లాట్ నెం.63లో భాగమైన దివీస్ నివాసం, మిగతాదం 1350.ఎ. చదరపు అడుగులు 144/పిసి, 144/పిసి, 144/పిసి, సాధారణంగా కానరా బ్యాంకు గ్రామం, తూర్పుగూడెం పరిధి, సర్వే నెం.9, బ్లాక్ నెం.12, చాయనోరపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ మరియు సరిహద్దులు: ఫ్లాట్ యొక్క సరిహద్దులు: **ఉత్తరం:** ఫ్లాట్ నెం.62,దక్షిణం: ఫ్లాట్ నెం.64, **తూర్పు:** 30ఫీటలు రోడ్డు

నవతెలంగాణ 10
ఎల్బీనగర్
గురువారం 16 ఫిబ్రవరి 2023

మద్యానికి బానిసై హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

నవతెలంగాణ-బోడుప్పల్

మద్యానికి బానిసై మనస్తాపంతో హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. మేడిపల్లి ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంఎల్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న రాథోడ్ తాసింగ్ (47) సీఆర్ హెడ్ క్వార్టర్స్ లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మద్యానికి బానిస కావడంతో తరుచూ దంపతుల మధ్య గొడవలు జరుగుతుండేవి. మంగళవారం మద్యం తాగే విషయంలో భార్యాభర్తల మధ్య మరోసారి గొడవ జరగడంతో భార్య వుట్టింటికి వెళ్లిపోయింది. తిరిగి బుధవారం ఇంటికి వచ్చి చూడగా తలుపులు మూసి ఉన్నాయి. ఎంతకూ తియ్యకపోవడంతో చుట్టుపక్కల వారితో కలిసి ఆమె తలుపులు బలవంతంగా తెరిచి చూడగా ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు తాసింగ్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బ్లూ బకెట్‌ను ప్రారంభించిన కార్పొరేటర్లు

నవతెలంగాణ-చంపాపేట

కమలానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్లూ బకెట్‌ను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్గం నవ జీవన్ రెడ్డి, వి.యస్.రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ మద్దగోని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదేవిధంగా శుభ్రత పాటిస్తూ శుభ్రమే రక్ష మంచి రుచికరమైన భోజనం అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బందారి భాస్కర్, పాండల శ్రీను, కార్యకర్తలు, కమలా నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బంజారాల పక్షపాతి సీఎం కేసీఆర్

- సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో ముందుకు సాగాలి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-బోడుప్పల్

దేశంలోని ఏ ప్రభుత్వం చేయని విధంగా బంజారాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం నల్లగుడ సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాల పోస్టరాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ. దేశంలో ఎవ్వడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చి.. 'మా తాండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను నెరవేర్చి, గ్రామ పరిపాలనలో వారిని భాగస్వాములను చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతీ తండాలో సూతన గ్రామ పంచాయతీ ఒక్కో భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ దిశగా గిరిజన సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ గిరిజన విద్దల ఉన్నతి కోసం ఉద్యోగ, ఉపాధి, విద్య, క్రీడలు

తదితర రంగాల్లో అనేక కార్యక్రమాలను అమలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో గిరిజన విద్యార్థులు దేశానికి కీర్తి తెచ్చే దిశగా ఎదగడం సంతోషకరమన్నారు.గిరిజన విద్యార్థుల ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం 10 శాతం రిజర్వేషన్ పెంచిన ఘనత సీఎం కేసీఆర్ గారికే దక్కుతుందని అన్నారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున, అత్యంత ఖరీదైన ప్రాంతంలో సంత్ సేవాలాల్ మహారాజ్ పేరుతో బంజారా భవనాన్ని నిర్మించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని సీఎం మరింత పెంచారని పేర్కొన్నారు.

మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సంఘసేవకులని కొనియాడారు. సామాన్యుగా వుట్టి అసామాన్యుగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహా నుభావుడు...మనిషి మనిషిగా ఎలా ఎదగాలో నేర్పిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శవంతమైన జీవితాన్ని అందరూ ఆచరించాలన్నారు. అనంతరం కార్పొరేటర్ సుభాష్ నాయక్ మేడిపల్లి మండల పరిధిలో "బంజారా భవన్" నిర్మించాలని మంత్రి మల్లారెడ్డిని ఆభ్యర్థించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, అర్డీవో కమీషనర్ శంకర్ నాయక్ మున్సిపల్ కమీషనర్ డా. పి. రామకృష్ణ రావు, డిప్యూటి మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లు, బీ ఆర్ఎస్ నబ్బులు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్ వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, బంజారా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్

నవతెలంగాణ-ఉప్పల్

ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల కలిసి ఆంటీ ఈన నిర్వహించారు. అలాగే మండలాల వారిగా విద్యాశాఖాలను భ్రష్ట్ చేయాలని కోరుతూ ఉప్పల్ మండల విద్యాశాఖ కార్యాలయ సంస్థ డైరెక్టర్ దర్గా దయాకర్ రెడ్డి, అర్డీవో కమీషనర్ శంకర్ నాయక్ మున్సిపల్ కమీషనర్ డా. పి. రామకృష్ణ రావు, డిప్యూటి మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లు, బీ ఆర్ఎస్ నబ్బులు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్ వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, బంజారా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ ఉప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల కలిసి ఆంటీ ఈన నిర్వహించగా అనేక సమస్యలు నెలకొన్నాయని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో 900 మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. ఇంతమంది విద్యార్థుల విద్యార్థులకు 8 వాష్ రూమ్‌లు మాత్రమే ఉండడం సిగ్గుచేటన్నారు. స్కూల్ టిళ్లంగ్ కలర్ తరగా చేయాలని కోరారు. మన ఊరు మనబడి పథకం ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు ఎందుకు అమలు కావని ప్రశ్నించారు. వెంటనే ఆ పథకాన్ని ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలలో పాటుగా ఇతర ప్రభుత్వ పాఠశాలలకు కూడా అమలు చేయాలని కోరారు. మేడ్చల్ జిల్లాలో 15 మండలాలు ఉండగా.. ఈ మండలాలకు ముగ్గురే విద్యాధికారులు ఉండడం సిగ్గుచేటన్నారు. మండలానికి ఒక విద్యాధికారి చొప్పున పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మాటల ప్రభుత్వంగా కాకుండా చాతల ప్రభుత్వంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యాధికారులను మండలానికి ఒకరిని కేటాయించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎస్ ఎఫ్ఐ ఉప్పల్ జోన్ కార్యదర్శి మణికంఠ, ఉప్పల్ మండల అధ్యక్షుడు శివ, జిల్లా కమిటీ సభ్యులు అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మనుషులను మనుషులుగా చూడని మనుస్మృతిని పాతిపెట్టాలి

- కేవీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్

నవతెలంగాణ-తుర్కయాంజల్

మనుషులను మనుషులుగా చూడని మనుస్మృతిని మట్టి లో పాతిపెట్టాలని కేవీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్ అన్నారు.బుధవారం కేవీఎస్ తుర్కయాంజల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మనుస్మృతి వ్యతిరేకసప్తా అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్ కరత్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీ మను ధర్మ శాస్త్రాన్ని ముం దుకు తెస్తూ రాజ్యాంగాన్ని తుంగలో 228వ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో విడుదల చేయడం జరుగు తుందని, దానిని కేవీఎస్, అంబేద్కర్ ఇతర దళిత సామా జిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. అంబే ద్కర్ రాసిన రాజ్యాంగం అందరికీ ఆమోదయోగం లేదని ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తున్నదని.. అందులో భాగంగానే మనుస్మృతి ని ముందుకు తీసుకొస్తున్నారు. దాన్ని విడుదల చేయడం అంటే మళ్ళీ మన సమా జాన్ని 100 ఏండ్లు వెనక్కు నెట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. మను ధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకురావడం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ గత కొంతకాలంగా భారత రాజ్యాంగాన్ని రద్దు చేయాలని ప్రయత్నం చేస్తున్నా యన్నారు. వెంటనే మను ధర్మశాస్త్ర రాజ్యాంగాన్ని విరమిం చుకోవాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలని చెప్పి కేవీఎస్ ఇతర సామాజిక దళిత సంఘాలు అందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. కేవీఎస్ జిల్లా ఉపా ధ్యక్షులు భాస్కర్, రవీంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగాయకుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ భిక్షం

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరులు, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత మాజీ పార్లమెంట్, శాసన సభ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గీత మనిషాత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజ్ రవీంద్రా చారి అన్నారు. బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో ధర్మభిక్షం 101వ జయంతి సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజ్ రవీంద్రా చారి, కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలతో పాటు, పలువురు నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయుధ పోరాటంలో ప్రధాన భూమిక పోషించి వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ప్రజల నాయకుడు ధర్మభిక్షం అన్నారు. నిజాంను ఎదిరించి ప్రజల్లో ఉద్యమ చైతన్య స్ఫూర్తిని నింపిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షమనారు. పులవత్తుల అభివృద్ధి కోసం కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి, నిష్పక్షపాతంగా దాన, ధర్మం చేసిన మహానాయకుడన్నారు. అందుకే ఆయనకు ధర్మభిక్షంగా పేరు వచ్చిందన్నారు. విద్యార్థుల కోసం స్వయంగా నిలబడి వారి సమస్యలపై పోరాటాలు చేసిన మహనీయుడన్నారు. బొమ్మగాని ధరభిక్షం శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే మందరిత్తి కిషన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ధర్మభిక్షం ఆడిటోరియం నిర్మాణానికి స్థలం ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టి కోవాలన్నారు. అందుకు వది లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ పాపిరెడ్డి నాయక్, నాయకులు కేతరాజు నరసింహ, దాసరి ప్రేమ్‌నారాయణ వుల్లయ్య, యాదగిరి, నిరంజన్ చందన , సీపీఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీరీపేట : ధర్మభిక్షం 101 జయంతి సందర్భంగా చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల మనిషి తెలంగాణ సాయుధ

పోరాట యోధుడు, స్వాతంత్ర సమర యోధుడు ధర్మభిక్షం అని కొనియాడారు. సీపీఐ బాలాపూర్ మండల నాయకులు అయిళ్ల వెంకటరమణ రెడ్డి, సభ్యులు దశరథ, శంకర్, రాజు, లక్ష్మమ్మ, రజియా బేగం, అంజయ్య పాల్గొన్నారు.

నేడు ఆశా వర్కర్ల ధర్నాను జయప్రదం చేయాలి

- సీపీటీయూ జిల్లా అధ్యక్షులు ఎం మీనా

నవతెలంగాణ-సంగారెడ్డిగర్

రాష్ట్రంలో సుమారు 26 వేల మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని, వారికి ఫిక్స్ వేతనాలు చెల్లించాలని సీపీటీయూ జిల్లా అధ్యక్షులు ఎం మీనా డిమాండ్ చేశారు. బుధవారం వారు నవతెలంగాణతో మాట్లాడుతూ.. గురువారం జరగబోయే ఆశా వర్కర్ల ధర్నాకు రాష్ట్రంలో ఉన్న ఆశాలు దరూ భారీగా కదలివచ్చి ఇందిరా పార్క్ దగ్గర జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఆశాలు 18 సంవత్సరాల నుంచి రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని.. వీరంతా మహిళలు బయట బంజారా వర్గాలకు చెందిన వారన్నారు. పాంతోపిలాల మరిచే పాంతోపిలాలు లేని అనేక అదనపు పనులు ఆశాలు చెస్తున్నారని తెలిపారు. కంటి వెలుగు లోపోసి తదితర ప్రభుత్వం నిర్దయించిన అన్ని పనులు ఆశాలు చేస్తున్నారన్నారు. ఇన్ని పనులు చేస్తున్న ఆశాలకి నేటికీ ఫిక్స్ వేతనం లేదని, పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించి ప్రసూతి సెలవులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఆశాలను కార్పొరేషన్‌లుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, 106 రోజులు ఆశాలు సమ్మె చేశారని... న్యాయం కొ ముఖ్యమంత్రి ప్రగతిభవన్‌లో ఆశలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశంలో 6000 రూపాయలు ఫిక్స్ వేతనం ఇస్తామని హామీ ఇవ్వారని గుర్తు చేశారు. తర్వాత ఆలలతో ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఏపీలో ఇస్తున్నట్లు తెలంగాణలో కూడా ఆశాలకు 10,000 ఫిక్స్ వేతనం నిర్దయించాలని కోరుతున్నా ప్రభుత్వం నేటికీ ఫిక్స్ వేతనం నిర్దయం అనేది చేయలేకపోవడంని తెలిపారు. ఆశాలకు కనీస వేతనం రూ. 26 వేల ఇవ్వాలని, 2022 డిసెంబర్ 6 నుంచి నిర్దహించిన లిపసి సర్వేను ప్రభుత్వం ఆదనంగా దజ్జులు చెల్లించాలని, 2023 జనవరి 18 నుంచి నిర్దహించిన కంటి వెలుగు పనికి ఆదనంగా దజ్జులు చెల్లించాలని, వనిఖారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్ జానకి రెడ్డి

నవతెలంగాణ-సరూర్‌నగర్



నూరూ నగర్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఇన్‌స్పెక్టర్‌గా ఎస్ జానకి రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు సరూర్‌నగర్ సీఐగా ఉన్న సీతారాం జగదర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జానకి రెడ్డి బదిలీపై సరూర్‌నగర్‌కు వచ్చారు.

'ఇష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి'

నవతెలంగాణ -సరూర్‌నగర్

విద్యార్థులు చదువును ఇష్టపడి చదువుతూ అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని భావ్యం పాఠశాల జెడ్ ఈ ఓ అంకమ్మరావు అన్నారు. భావ్యం పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు శివ్రన గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంకమ్మరావు, ప్రిన్సిపల్ అశ్రారా వులు హాజరై డ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంకమ్మరావు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి నిర్దయాలు తీసుకొని భవిష్యత్తులో తగ్గరా స్థిరపడాలని ఆకాం క్షించారు. ఉన్నత స్థానాలు ఎదగాలంటే కష్టపడి చదవాలని అన్నారు. అశ్రారావు మాట్లాడుతూ సమా జంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఎలా నడుచుకోవాలో సమన్వ యం ఒడ్డిడించు ఎలా అధిగమించాలో వారికి వివరించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి

ప్రజా సమస్యలు గాలికోదిలి కేసీఆర్ భజన చేస్తున్న మంత్రి

- హత్ సే హత్ తోడో యాత్రలో తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కన పెట్టి భజన రాజకీయాలు చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. "హత్ సే హత్ జోడో" యాత్రలో భాగంగా బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో నగర అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎద్దడి తరుడి ఇండ్లు, స్థలాల్లో నివాసముంటున్న వారిని ఇప్పుడు అవి ఎక్క బోయ్ భూములుగా ఇప్పుడులు పెడుతుంటే బాధ్యత కలిగిన మంత్రిగా మల్లారెడ్డి ఆసెంబ్లీలో కనీసం ప్రస్తావించక పోవడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. ముందు ప్రాంత ప్రజల సమస్యలు శాశ్వత పరిష్కారం చూపేందుకు గాను ఎస్ఎస్‌పీ ప్రాజెక్టు కింద 110 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని ఆర్థాలాలు చేశారేగాని ఇప్పటికీ ఆ పనులకు అతి గతి లేకుండా పోయిందని విమర్శించారు.నగరంలో ఎక్కడా చూసిన రోడ్ల పరిస్థి చాలా అధ్వన్నంగా తయారైన కనీసం స్పందించిన దాఖలాలు లేవని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అందుకే వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. అధికారంలోకి వస్తే అందరికీ డబుల్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన హామీ ఎళ్లడ పోయిందని ప్రశ్నించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఆసెంబ్లీ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, 28 వ డివిజన్ కాంబ్రెడ్ కార్పొరేటర్ రాపోలు ఉపేందర్,కార్పొరేటర్ బొమ్మక కళ్యాణ్,కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ మాజీ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మియాదవ్ కాంగ్రెస్ నాయకులు అసర్ల బీరప్ప, మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్ల మహేష్, మర్రి సుధన్ రెడ్డి,పోగుల పీర రెడ్డి,రాపోలు శంకరయ్యనింగెడ్డి ప్రభాకర్ రెడ్డి,వెంకటేష్ గుప్త,పోగుల దిలీప్ రెడ్డి,హరిచాద్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,తోటకూర రాజు యాదవ్,సింగిరెడ్డి రాజా రెడ్డి,జ్ఞానేశ్వర్,మేఘల యాదగిరి,కాంగ్రెస్ రాపోలు రామస్వామి, దానగళ్ల శ్రీరాములు, మైసగళ్ల రాజు పాల్గొన్నారు.

నెర్రపల్లివాసులకు ఎకరాకు 800 గజాల స్థలం ఇవ్వాలి

నవతెలంగాణ-పర్యర్యాంజల్

ఇబ్రహీంపట్నం మండలంలోని నెర్రపల్లి గ్రామం లోని రైతులకు ప్రభుత్వం సేకరిస్తున్న భూమి నుంచి ఎకరా భూమికి ఎనిమిది వందల గజాల చొప్పున ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కు వినతిపత్రం అందజేశారు. ఆర్డీవో 600 గజాలు ఇస్తామని ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్డీవోతో జిల్లా రైతు సంఘం కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు ఎం రామకష్ణారెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి సిహెచ్ మనిబాబు, రైతు సంఘం నెర్రపల్లి గ్రామ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చర్చించామని తెలిపారు. రైతులకు ఎకరాకు 800 గజాలు ఇవ్వాల్సిందేనని కోరామన్నారు. ఈ విషయం పైఅధికారులతో చర్చించి రైతులకు తగిన సహాయం అందజేస్తామని ఆర్డీవో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ రైతు సంఘం కమిటీ సభ్యులు. దుబ్బాక లింగం, ఐలయ్య, దాను, బాలయ్య రంగయ్య, జంగయ్య నరసింహ, మల్లయ్య కిష్టయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ-సంతోష్‌నగర్

మలక్ పేట నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ ను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల పేర్కొన్నారు. బుధవారం తోలిచౌకిలోని ఎల్బీకళా భవన్‌లో రింగ్ అధికారులు కార్పొరేటర్లతో కలిసి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. డివిజన్ వెస్ట్ ప్రాంత్ నగర్, ఆసోసియేషన్ పార్క్, అఫ్జల్ నగర్ బస్తీలలో సుందరంగా తీర్చిదిద్దుతున్న పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో అన్ని రంగాల అభివృద్ధి చెందాలన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైతే అభివృద్ధి పనులు చేపట్టరేలేదో తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రజలకు కోరారు. డివిజన్ పార్క్ సుందరీకరణ చేపట్టే మార్గాలలో వచ్చే వరదల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కొన్ని డివిజన్‌లలో అధికారులు

పూర్తిగా ప్రశ్నించకుండా ప్రజా నాయకులు ఏదైతే చెప్పే వారో చూడాలని వల్ల ప్రజలకు సమస్యలు తలెత్తుతుందని, నాణ్యత పరమాణం తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. బాక్సు కల్వర్టు నిర్మాణ పనులు పరిశీలించి అలస్యంపై నియోజకవర్గంలో పలు సర్కిల్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. నిధులున్నా ఏదాది కల్వర్టు పనులు ఎందుకు చేపట్టలేదో వివరణ ఇవ్వాలని ఈతఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. సంబంధిత అధికారులు ఎంఎం సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

రాయలోక్ ఫర్నీచర్ తన 142వ స్టోర్ను హైదరాబాద్లోని కొంపల్లిలో ప్రారంభించింది

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశం అంతటా ప్రతిష్టాత్మకమైన విస్తరణ ప్రణాళికలో భాగంగా, రాయలోక్ ఫర్నిచర్, హైదరాబాద్‌లోని కొంపల్లిలో మరో బ్రాండ్-ఎక్స్ క్లూజివ్ స్టోర్‌ను ప్రారంభించడం ద్వారా తన పాన్-ఇండియన్ ఉనికిని మరింత బలోపేతం చేసింది. బ్రాండ్ యొక్క నిరంతర విస్తరణ డ్రైవ్ను సూచించే ఈ ప్రారంభంతో, రాయలోక్ ఫర్నిచర్ ఇప్పుడు దేశవ్యాప్తంగా 150 ఎ్లాపర యాజమాన్యంలోని మరియు నిర్వహించిన స్టోర్లను కలిగి ఉంది. బ్రాండ్-న్యూ స్టోర్ బెడ్రూమ్, డైనింగ్ మరియు లివింగ్ రూమ్ ఫర్నిచర్ యొక్క పెద్ద ఎంపికను అందిస్తుంది, అలాగే చక్కటి జీవనం కోసం ఉత్పత్తులను అందిస్తుంది. వినియోగదారులకు వారి ఫర్నిచర్ కొనుగోళ్ల గురించి నిర్దయాలు సహాయపడుతుంది. తీసుకోవడంలో శ్రీమతి (శ్రీలీల, భారతీయ నటి, శ్రీ విజయ్ వైర్యన్, రాయలోక్ ఫర్నిచర్, శ్రీ మథన్ సుబ్రమణ్యం, MD,రాయలోక్ ఫర్నిచర్, శ్రీ ప్రవుణ్ణు కరణం క్లస్టర్ హెడ్ - హైదరాబాద్, శ్రీ కెవి.ఎస్. సురేష్ - రిటైల్ హెడ్ & Mr. ప్రశాంత్ S. కోటియన్, హెడ్- సేల్స్ & మర్చండైజింగ్ సమక్షంలో స్టోర్ ప్రారంభించబడింది.

ఏడవ గవర్నింగ్ బాడీ సమావేశానికి అతిథ్యమిచ్చిన మహీంద్రా యూనివర్శిటీ

నవతెలంగాణ-హైదరాబాద్ : మహీంద్రా యూనివర్శిటీ ఏడవ గవర్నింగ్ బాడీ సమావేశం ఇటీ వల జరిగింది. మహీంద

నవతెలంగాణ 11
మల్కాజిగిరి
గురువారం 16 ఫిబ్రవరి 2023

కమ్యూనిస్టు యోధుడు ధర్మభిక్షం

నవతెలంగాణ-జవహర్ నగర్

కమ్యూనిస్టు యోధుడు ధర్మభిక్షం అని, భూమికోసం, భుక్తికోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ఎనలేని కృషి చేసిన ధర్మభిక్షం నేటి తరానికి ఆదర్శప్రాయుడని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ బాలమల్లేష్ అన్నారు. ధర్మభిక్షం జయంతిని పురస్కరించుకొని బుధవారం కార్పొరేషన్ లో సీపీఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. బాలమల్లేష్ మాట్లాడుతూ దేశంలో ఆర్థిక పోరాటాలు, సామాజిక పోరాటాలు జమిలిగా జరిగినప్పుడే అట్టడుగు ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పేద విద్యార్థుల కోసం హాస్టల్స్ నిర్వహించి చదువులు చెప్పించాడని కొనియాడారు. ధర్మభిక్షం ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, యాదగిరి, సుధాకర, ఎల్లయ్య, మల్లిక, ఆశోక్, నాగేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌కు రూ.25 కోట్లు మంజూరు

నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణ ప్రభుత్వం జవహర్ నగర్ కు రూ. 25కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల అదృష్టమన్నారు. పూర్తిగా పేద ప్రజలే నివసించే జవహర్ నగర్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనుల కోసం మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్, పబ్లిక్ హెల్త్ శాఖ మంత్రి కేటీఆర్‌కు విన్నవించామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే రూ. 25 కోట్లు మంజూరు చేయడంపై జవహర్ నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మహారాజని పేర్కొన్నారు.

కీసరగుట్టలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- జాతరలో 1000 మంది పంచాయతీ సిబ్బంది 1200 మంది పోలీస్ సిబ్బంది
- భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి: ఆలయ చైర్మన్ తటాకం రమేష్ శర్మ

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో నేటి నుంచి జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆరురోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 5 లక్షల మంది భక్తులు విచ్చేసే అవకాశం ఉండటంతో భక్తుల సౌకర్యార్థం జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు నాలుగుక్యూ కూంపైన్ విధానాన్ని ఏర్పాటు చేశారు. వారు ఎండలో ఉండకుండా కూంపైన్ ,ఆలయ గోపురం ఎదురుగా చలువ వందిళ్ళు వేశారు. కీసర గుట్ట జాతరలో పంచాయతీ జీహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బంది మూడు షిఫ్టుల వారిగా 24 గంటల పాటు 1000 మంది కార్మికులు విధు లు నిర్వహించనున్నారు.వాహనాల పార్కింగ్ సదుపాయాల కోసం గురుకుల పాఠశాల వెనుక ,ముందు ఖాళీ స్థలాన్ని కేటాయించారు. పీఏసీల వాహనాలను జిల్లా చరిత్ర వేదపాఠశాల వరకు అనుమ తిస్తారు. జాతర జరిగే ప్రాంతంలో ప్రజలకు తాగునీటిని నిరవధా రించేందుకు ఏర్పాట్లు చేశారు.విద్యుత్ సరపరాకు అంతరాయం కలగకుండా 24 గంటల పాటు విద్యుత్ ఉండేలా వనులు వర్కవేష్టిస్తున్నారు. కీసరగుట్ట జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశా రు. జాతర పరినరా ప్రాంతమంతా సీసీ కెమెరాలను ఏర్పా టు చేశారు. 1200 మంది పోలిసులు జాతరలో బందోబస్తులో పాల్గొంటున్నారు.

విఘ్నేశ్వరపూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

కీసరగుట్ట జాతర బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు విఘ్నేశ్వర పూజ ,వ్రతసంకల్పము ,పుణ్యాహవాచనము ,మాతృక స్థాపన ,రుతిక్ వరణము ,యాగశాల ప్రవేశం ,అఖండ జ్యోతి ప్రతిష్ట ,వేదపూజ ,గ్రహదోషాల తదితర పూజ కార్యక్రమాలను వేదవండితులు ఘనంగా నిర్వహించనున్నారు .

భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి

కీసరగుట్ట జాతర విజయవంతం చేయడానికి అందరూ సహకరిస్తున్నారు. కీసరగుట్ట ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటి కప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. భక్తుల కోసం ప్రసాదాల ,మంచినీరు , మరుగు దొడ్లు ,క్యూలైన్లు ,చలువపందిళ్ళు ఏర్పాటు చేయడం జరిగింది.

– ఆలయ చైర్మన్ తటాకం రమేష్ శర్మ

కీసరగుట్ట జాతరకు సర్వం సిద్ధం

కీసరగుట్ట జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం సర్వం సిద్ధం చేశాం.స్వామివారి దర్శనం చేసు కునే సామాన్య భక్తులకు తగినిరి నాలుగు లైన్ల క్యూలైన్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. జాతరలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు సిబ్బంది ఏర్పాటు చేశాం. అలాగే పరినర ప్రాంతంలో పారిశుధ్య పనుల నిమిత్తం కార్మికులను షిఫ్టుల వారిగా విధులు ఏర్పాటు చేస్తున్నాం. పార్కింగ్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నాము. అధికారుల సహకారంతో జాతరను విజయవంతం చేస్తాం

– మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్

ట్రాన్స్‌పోర్టు వాహనాలపై ఆర్టీఏ నజర్

- త్రైమాసిక పన్ను చెల్లించని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్
- స్వచ్ఛందంగా చెల్లిస్తే పెనాల్టీలో 50శాతం రాయితీ
- లేకుంటే 200శాతం పెనాల్టీ తప్పదు: జేటీసీ పాండురంగ నాయక్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా త్రైమాసిక పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న ట్రాన్స్‌పోర్టు వాహనాలపై రవాణాశాఖ దృష్టిసారించింది. ప్రభుత్వానికి పన్నులు ఎగ్గొట్టి యథేచ్ఛగా రోడ్లపైకి వస్తున్న వాహన యాజమానులకు చెక్‌పెట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌కు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో క్వార్టర్ ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలకు విధించే ఫైన్‌లో 50శాతం రాయితీ కల్పిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లేనిపక్షంలో ప్రస్తుతం అరుగు తున్న డ్రైవ్‌లో పట్టుబడితే 200శాతం పెనాల్టీ కట్టాల్సి వస్తుందని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండు రంగనాయక్ ట్రాన్స్‌పోర్టు వాహనా దారులను హెచ్చరించారు. హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనరేట్(జేటీసీ) నుంచి పన్ను, పెనాల్టీ కలిపి రూ.13 లక్షలు, మాక్సీ క్యాబ్స్‌లు(719) నుంచి పన్ను రూపంలో రూ.1.7కోట్లు, ఫైన్ రూ. 74లక్షలుగా ఉంది. అలాగే గూడ్స్ వెహికల్స్(14,974) నుంచి త్రైమాసిక పన్ను రూ.9.8కోట్లు, ఫైన్ రూ.3.88 కోట్లు రావాలి. అలాగే 368 ట్రూక్లర్ ట్రైలర్స్ నుంచి క్వార్టర్ ట్యాక్స్ రూపంలో రూ.12 లక్షలు, ఫైన్ రూపంలో రూ.5 లక్షలు రావాల్సి ఉందన్నా.. మరో 682 ఇతర వాహనాల ద్వారా రూ 39 లక్షలు ట్యాక్స్ రూపంలో, పెనాల్టీ రూపంలో రూ. 17 లక్షల రావాల్సి ఉంది. కరోనా నేపథ్యంలో వాహనదారులు ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం రెండు త్రైమాసికాలకు సంబంధించిన పన్నులు కూడా రద్దు చేసిన విషయం తెలిసిందే. కాబట్టి ఇప్పటికైనా త్రైమాసిక పన్నులు చెల్లించిన సదరు వాహనదారులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ట్యాక్స్, ఫైన్‌లో చెల్లించి నట్టయితే వారికి విధించిన ఫైన్‌లో 50శాతం రాయితీ లభిస్తుందన్నారు. లేకుంటే ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక డ్రైవ్‌లో పట్టుబడితే సదరు వాహనాలు సీజ్ చేయడమే కాకుండా 200శాతం పన్ను సైతం వసూలు చేస్తారు. ఈ పెనాల్టీని తగ్గించడానికి చట్టపరంగా అవకాశం కూడా లేదని జేటీసీ పాండు రంగనాయక్ తెలిపారు. సదరు వాహనదారులు ప్రభుత్వం, రవాణాశాఖ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమీపంలోని ఈ-సేవా, మీ-సేవా కార్యాలయాల్లో వెంటనే ట్యాక్స్‌లు, పెనాల్టీలు చెల్లించాలని తెలిపారు.

రంగారెడ్డిలో జిల్లా రవాణాశాఖ అధికారి ఎం. ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో త్రైమాసిక పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న 41 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని కొన్ని కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులు, లారీలు, మ్యాక్సీ క్యాబ్‌లు, కంపెనీల బస్సులు, ప్రారిలు ముందుగా వాహన యాజమానులు వెంటనే తమ వాహనాలపై ఉన్న బకాయిలను సమీపంలోని ఈ సేవ, మీ సేవ కేంద్రాల ద్వారా చెల్లించాలని ఆయన సూచించారు.

మనువాదం పద్దు.. భారత రాజ్యాంగాన్ని రక్షించాలి

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో తనీఏఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మనువాదాన్ని తిరస్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం బుధవారం నిరహిం చారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్ర మంలో తనీఏఎల్ రిటైర్డ్ ఏఓఎం నాగయ్య ఆన్నారు. మాటా ..డుతూ.. మనువాద ఫలితంగా దేశం ఎంతో వెనకబడిం దని, అటువంటి మనువాదాన్ని సనాతన ధర్మాంగం అంటూ అదే రాజ్యాంగ నేటికీ కావాలని కుతంత్రాలు చేస్తున్నటువంటి దానికి వ్యతిరేకంగా భారతీయులందరూ గట్టిగా నిలబడాలని కోరారు. సూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమ న్నారాయణ మాట్లాడుతూ నేటికీ మనువాదులు ప్రజలలో వైశాల్యాలు కలిగిస్తున్నారని దానికి కేంద్ర పాలకులు వత్తాసు పలికి రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నా రన్నారు. ప్రముఖ ప్రజాతంత్ర నాయకులు కోమటి రవి మాట్లాడుతూ మనుధర్మం ఒక అధర్మమని దానిని ఏనాటో అంబేద్కర్ గారు కాల్చివేశారని గుర్తు చేశారు. ప్రముఖ ఎక్స్ మీడియా వ్యవస్థాపకులు సిహెచ్ నాగేశ్వరావు మాట్లాడుతూ మను సంస్కృతి అత్యంత హేయమైన సంస్కృతి అన్నారు. పాత సనాతన మనువాదాన్ని పెకిలించి తీసుకురావాలని ప్రయత్నిస్తున్న మతోన్మాదులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం భారత రాజ్యాంగం పరిఢవిల్లాలని భారత రాజ్యాంగం పరిఢవిల్లాలని ప్రతిజ్ఞా పూనికతో చేత చేయించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జి శివరామక్క , ఆంఎస్‌కర్ ప్రసాద్ , దుర్గయ్య రాజమల్లు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులను ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహనీయుడు సద్గురు సేవాలాల్

- ప్రజా గాయకుడు గద్దర్

నవతెలంగాణ- నేరేడ్ మెట్

గిరిజన విద్దల ఆరాధ్ య దైవం, గిరిజను లను ఏకతాటిపై తీసుకు వచ్చిన మహనీయుడు శ్రీ సద్గురు సేవాలాల్ అని ప్రజా యుద్ధనౌక, గాయకుడు గద్దర్ కొని యాడారు. కనాజి గూడలో లేబర్ అడ్డా వద్ద బుధవారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గద్దర్ మాట్లాడుతూ గిరిజనులు అందరూ ఐకమత్యంగా ఉండి, తమ హక్కుల సాధన కోసం పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టానిక కార్పొరేటర్ సరితా అనిల్ కిషోర్, ఎస్ఐ అంబికా గౌడ్, నిర్వాహకులు గోపాల్ నాయక్ సంపత్, అనిల్, రాజు నాయక్, రవి నాయక్, మున్న నాయక్, బలరాం నాయక్, తిరుపతి నాయక్, బాలు నాయక్, హరిదూ, హరి, స్థానిక నాయకులు సంతోష్, ప్రభాకర్, నవ్వు తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ సీవిగా సీతారాం

నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ నర్సిల్ ఇన్‌స్పెక్టర్ గా సీతారాం బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కౌంటర్ ఇంటలిజెన్స్ కు బదిలీ అయ్యారు. సరూర్ నగర్‌లో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ సీతారాం జవహర్ నగర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. స్నేహన్‌కు వచ్చే ప్రజలకు సత్వర సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపడుతామని తెలిపారు.

నేరేడ్‌మెట్/మల్కాజిగిరి :

మల్కాజిగిరి సీవి బి.రవికుమార్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంతిక భావంతో విధి నిర్వహణ చేయాలని సూచించారు. ట్రెండ్ పోలీస్ సిస్టమ్‌ను నిరాటంకంగా కొనసాగించాలన్నారు.

అదానీ కుంభకోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలి

నవతెలంగాణ-కాప్రా

అదానీ కుంభకోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి ప్రధాని నరేంద్రమోడీకి భయమెందుకని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్ అన్నారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో తనీఏఎల్ లోని ఎస్‌బీఐ బ్యాంక్ ముంధు ప్లకార్డులు చేతబూని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదానీ అర్థిక సామ్రాజ్యం గాలిబుడగ లాంటిదని, అది అవినీతి పునాదులపైన నిర్మించిన సామ్రాజ్యమని విమర్శిం చారు. మోడీ కనుసన్నలలోనే ఎల్‌ఐసి నుంచి రూ. 80 వేల కోట్లు, ఎస్‌బీఐ నుంచి రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు అదానీ కంపెనీలలో పెట్టారని ఆరోపించారు. అదానీ కంపెనీల కుంభకోణాలను వెలికితీయాలని ప్రతిపక్షాలు, వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తుంటే, ప్రధాని ప్రతిపక్షాల మీదకు ఎదురుదాడికి పూనుకుంటున్నారని అన్నారు. పేద లకు ఇచ్చే సబ్సిడీలను క్రమేపీ తగ్గిస్తున్నారని, ఆహారం మీద రూ. 1 లక్ష కోట్లు తగ్గించారన్నారు. పేదవాడిని కొట్టి కార్పొరేట్ సంస్థలకు పెడుతున్నారని మండిపడ్డారు. అదానీ కుంభకో ణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటుచేసి విచారణ చే యాలని, దేశ ప్రజల సంపదను యథేచ్ఛగా కాజేస్తున్న అదా నీ అస్తులను జాతీయం చేయాలని, అదే విధంగా అరెస్ట్ చేసి, జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఏ ఐపిఎస్ మేధుల్ జిల్లా అధ్యక్షుడు సత్య ప్రసాద్, ఏఏ సీఎస్ మేధుల్ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ కుమార్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ప్రసాద్, నర్సింహ్, సుధాకర్, రవి, జోషి, కిరణ్, రమజీ పాల్గొన్నారు

కంటోన్మెంట్ సమస్యలపై చర్చించిన రవికుమార్



నవతెలంగాణ కంటోన్మెంట్

రామన్న గుంట చెరువు సమస్యను పరిష్కరించాలని ఈ విషయంపై పార్టీ పరంగా అందోళన కార్యక్ర మాలు చేపట్టి ఆవశ్యకత ఉందని వైయస్సార్‌టీపీ కంటోన్మెంట్ కన్వీనర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన జీహెచ్ఎంసి గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ సమస్య లను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. రామన్న గుంట చెరువు ఆక్రమాలకు కట్టాల గురవుతుందని, అధికార్లు చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేద న్నారు. అనంతరం కంటోన్మెంట్‌లోని పలు సమస్య లతో పాటు రామన్న రోజుల్లో పార్టీని బలోపేతం చేసేందుకు పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు విషయ ంపై కూడా ఆయన ప్రస్తావించారు. రవికుమార్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కమిటీలు ఏర్పాటు

నవతెలంగాణ -నారాయ

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఏర్పాటు చేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీనివాస్ తెలిపారు. నారాయ అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం జిల్లాకొండ జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి షెడ్రిక్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తర్వలోనే అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి సంఘం బలోపేతానికి కృషి చేస్తామని వెల్లడించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హేమంత్, నాగరాజు యాదవ్, సురేష్, స్వామి, ఆశోక్, గోపి, రాజేష్, కుమార్, సంజీవయ్య పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్
- కీసరగుట్ట జాతర ఏర్పాట్ల పరిశీలన
- అధికారులతో సమీక్షించిన కలెక్టర్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసర గుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలకు జిల్లా అధికారులు ప్రతి ఒక్కరూ వారికి అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఉత్సవాల విజయవంతమయ్యేలా చూడాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ఆన్నారు. బుధవారం జిల్లాలోని కీసరగుట్టలో మహశివరాత్రి సందర్భంగా ఈనెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాల నేపథ్యంలో కలెక్టర్ అమోయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణతో కలిసి వనులను పరిశీలించారు. జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటి వరకు వనులు ఏ స్థాయిలో ఉన్నాయి ఇంకా ఏమైనా వనులు పెండింగ్‌లో ఉన్నాయా అనే వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు. జాతరకు సంబంధించిన ఏమైనా వనులు ఇంకా ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కీసర గుట్టలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, డీసీపీ జానకీ, ఆలయ కమిటీ చైర్మన్ తటకం రమేష్ శర్మ, కార్యనిర్వహణాధికారి (ఈవో) సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి, రమణమూర్తి, ఆర్డీవో రవితో పాటు ఆయా శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష నమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ (గురువారం) నుంచి 21వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులకు అప్పగించిన వనులను పూర్తి స్థాయిలో బాధ్యతాయుతంగా వేసి జాతరను విజయవంతం చేయాలని ఆదేశించారు. జాతరకు ఈ యేడు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా శాఖలు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలిందిగా తెలిపారు. మహశివరాత్రి జాతర రోజుల్లో ఆలయం వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. వరుభద్రత ఉండాలని అందుకోసం జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు శానిటేషన్ వనులను నిర్వహించాలని సూచించారు. దాంతో పాటు జాతరలో భక్తులకు నీటి వసతి, శౌచాలయాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. జాతరకు పట్టువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి దొక్కిసలాట, ఇబ్బందులు తలెత్తకుండా బారికేడ్లను ఏర్పాటు చేయాలని మోటార్ బైక్‌లు, ఆటోలతో పాటు మినీ బస్సులు, హోర్డింగ్స్ పార్కింగ్ చేసేందుకు వేర్వేరుగా ఏర్పాట్లు చేయాలని దీనికి సంబంధించిని ఏర్పాట్లు తప్పకుండా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. దాంతో పాటు జాతర సమయంలో కరెంట్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. క్యూల్లో భక్తులు ఎక్కువ సంఖ్యలో దర్శించుకునేలా అవసర మైన ఏర్పాట్లు చేయాలని, జాతరలో నరుకులు, ఇతర స్వాత్రతో పాటు భక్తులకు అవసరమైన మేర సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతర సమయంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. జాతర ప్రారంభం నుంచి మగిసే వరకు ఆలయ పరినరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. కీసరగుట్టకు వచ్చే భక్తులకు, క్యూ లైన్లలో నిల్చొని దర్శనానికి వెళ్లే వారికి క్యూ లైన్ల వద్దకే మంచి నీటిని అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జాతరలో పరినరాల పరిశుభ్రతతో పాటు ఆలయంలో పరిశుభ్రతకు సంబంధించి జిల్లా పంచాయతీ శాఖ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు. జాతర ఈ మేరకు వాహనాలను అందుబాటులో ఉంచి ఫ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బస్సులను నడపాలని చెప్పారు. ట్రాఫిక్ అంతరాయం, ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహించి జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్ల అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, డీసీపీ జానకి, జిల్ల పంచాయతీ అధికారి రమణమూర్తి, కీసర ఆర్డీవో రవి, సీసిపి వెంకటరామి రెడ్డి , కీసర సిఐ రమేందర్ రెడ్డి, కీసర సర్పంచ్ మాధరి, ఉప సర్పంచ్ తటకం లక్ష్మణ్ శర్మ ఆలయ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు జిల్ల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **Valakati. Veeresham** H.NO 11-45 **Sanjay** Gandhi Nagar Shapur Nagar Hyd 55 T.S. CHANGE MY NAME **Vijaya kumar valakati** S/o **Janardhan**

IN THE COURT OF HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT: HYDERABAD.
S.A. No. 399 OF 2019

BETWEEN:
Sri. G. Shivaiah ... Petitioner/Applicant
And
Oriental Bank of Commerce & Another
... Respondents/Respondents

To : RESPONDENT-2
M/s Fides Chemicals,
Rep. by its Proprietor Sri. D. Sridhar,
Aged About 45 years, Occ : Business,
R/o H.no – 1-4-96/5, Street No.8,
Habsiguda, Hyderabad-500007.

It is informed to you, that my client above named applicant filed the above SA 399 of 2019 before the Hon'ble Debt's Recovery Tribunal – II, Hyderabad against you and the same was posted for 29.03.2023 and the Hon'ble Tribunal directed to serve the notice to you. This is for your information and notice for your appearance. If you do not appear on that day i.e 29.03.2023 at 11:00 A.M the matter will be decided on merits.

Hence this Notice
T.SRIDHAR REDDY
ADVOCATE
Flat No.301, SRIJA HOMES,
, Advocates Meerpet, Hyderabad.097.
sridhar1858@gmail.com
Cell: 9948434342/8074073826

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT : AT SECUNDERABAD
A.S.No. 08 of 2023

Between:-
Smt.Teela Anitha Vittal and 4 others
.....Appellants
And
The Sub-Registrar, SRO Vallabhnagar
R.R.District and another
.....Respondents

To
All Concerned
(Respondent No.2)

Please take notice that the Appellants herein filed the above Appeal before the above said Court aggrieved by Judgment & Decree Dt 03-01-2023 in O.S.No.106 of 2022 passed by the Hon'ble I Junior Civil Judge, City Civil Court at Secunderabad, and the said case stands posted to 29-03-2023. If you fail to appear before the Hon'ble XII Additional Chief Judge, City Civil Court, Secunderabad, the matter will be decided in your absence.

// By the Order of the Court //
L.SRINIVAS PATEL
Advocate
Ofice at 8-1-110/111, Shivajinagar
Secunderabad-500 003
(Mobile No.9866648637)

PUBLIC NOTICE

I, **Thella Shyam Surendra Reddy, S/o. Thella Anki Reddy,** Age: 41 years R/o. H.No.2-4-681, Plot No.27, Road No.10A, New Nagole Colony, Hyderabad-68, Cell No. **8897900117,** I would like to inform general Public that I have misplaced my Original Link Document Sale deed Doc **No.3124 and 3125 of 22015 dated 3rd July 2015.** Registered at Joint Sub Registrar Narayankhed, if any founds it, Kindly contact No.8897900117.

M.Rami Reddy
Advocate

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S.No. 732 of 2021

Between:-
UNION BANK OF INDIA (Erstwhile Andhra Bank)
Having its branch at Notaji nagar, Hyderabad
.....PLAINTIFF
AND
M/s. YOUTH STYLE MENS WEAR & OTHER
.....Defendant No.1 & 2.

TO,
1. M/s YOUTH STYLE MENS WEAR
Represented by Its Proprietor,
Mr. Jilakara Mohan, S/o. Jilakara Pullana,
Aged: 47 Years, Occ: Business
Plot No.173, Mahesh Nagar,
ECIL Post, Kapra, Medchal Malkajgiri
2. Mr. Jilakara Mohan, S/o. Jilakara Pullana
Aged: 47 Years, Occ: Business
Plot No. 173, Mahesh Nagar,
ECIL Post, Kapra, Medch

నవతెలంగాణ 12
హైదరాబాద్
గురువారం 16 ఫిబ్రవరి 2023

మనుస్మృతిని ఎక్కడ ఆవిష్కరిస్తే అక్కడ అడ్డుకుంటాం

నవతెలంగాణ-ఓయూ

ప్రపంచ మానవ హక్కుల ప్రకటన 1948 ప్రకారం భారత దేశ రాజ్యాంగ సమానత్వ సూత్రాలకు విరుద్ధమైన మనుస్మృతిని ప్రపంచంలో ఏ దేశం అంగీకరించదని, ఆర్య అనామ వర్ణ కుల ధర్మాల పరిరక్షణ కోసం ఏర్పడిన మనుస్మృతి 1927 డిసెంబర్ 25న భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తగలబెట్టారని దక్షిణ భారత నమేతి కన్వినర్ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ఉస్మానియా, తెలంగాణ విశ్వవిద్యాలయాల ప్రొ. డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం ఓయూలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాచీన రాజ్యాంగం ఏమాత్రం అగ్రవర్ణాలు నయా బానిసత్వాన్ని బహుజనులపై రుద్దడానికి తిరిగి ప్రయత్నిస్తున్నారని, వారి ప్రయత్నాలను తిప్పికొడతామన్నారు. వాడ వాడలా మనుస్మృతిని తగలబెట్టాలని పిలుపు ఇస్తామని, భవిష్యత్తులో దాన్ని ఎక్కడ ఆవిష్కరించినా అంబేద్కర్ వాదులుగా రాజ్యాంగ సమానత్వ సూత్రాల అమలు కోసం పోరాటం చేస్తున్న వారిగా అడ్డుకుంటామని హెచ్చరించారు.

మాజీ టీపీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఎస్.పి.క్రాంతికుమార్, అఫ్షర్‌రెడ్డి, రావుల శ్రీకాంత్, ఇతర నాయకులు. నవతెలంగాణ-ఫొటోలు

పుల్లూమ్ బాదిలో అమరులైన 40 మంది సీఆర్‌పీఎఫ్ వీర జవాన్‌లకు చుడి బజార్ మిత్ర బంధు మిత్ర సంఘం ఆధ్వర్యంలో నివాళి అర్పిస్తున్న సంఘం నాయకులు వెంకటేష్, బాల్ముకుంద్, నాగరాజు, అబిల్ కుమార్, శ్రీహరి, ధనరాజ్, సుమన్ కుమార్, తదితరులు. నవతెలంగాణ-ఫొటోలు

శ్రీ సంత్ సేవాలాల్ కృషి ఎనలేనిది

- సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి ఎండీ.అబ్బాస్

నవతెలంగాణ-ఫొటోలు

గిరిజనులను అభివృద్ధి బాటలో నడిపించడానికి ఎన్నో ఉత్తేజిత కార్యక్రమాలు చేసిన మహోన్నత వ్యక్తి సేవాలాల్ అని కొనియాడారు. వారి బాటలో ఇప్పుడున్న గిరిజనులు నడవాలని గిరిజనులను, గోరుమాటిలను కోరారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై గిరిజనులందరూ బహుమత్యంతో సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, పోడు భూముల సమస్యలు, రిజర్వేషన్లపై ఉద్యమాలు చేసి హక్కులు సాధించుకోవాలని గిరిజన ప్రజలను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం డివిజన్ కార్యదర్శి భీమా నాయక్, సీపీఐ(ఎం) పార్టీ నాయకులు శత్రు నాయక్, బిజ్జు నాయక్, ఎస్ కిషన్, శేఖర్, లోక నాయక్, మవన్, రాజా, బద్దు చాంది, ముత్యాలు, జుమనా చైతన్య శాంతి తదితరులు పాల్గొన్నారు.

పార్కుల సుందరీకరణకు కృషి : ఎమ్మెల్యే కాలేరు

నవతెలంగాణ-అంబర్‌పేట

పార్కులను సూతన అంగుళాలతో సుందరీకరణకు కృషి చేస్తానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం గోల్నాక డివిజన్ పరిధిలోని తులసినగర్ కాలనీలో పరిధిలోని సూతనంగా రూ.33 లక్షలతో చేపట్టనున్న తులసి నగర్ పార్కు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని పార్కులను దశల వారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలకు ఆహ్లదకరమైన వాతావరణం ఉండే విధంగా పార్కులలో సుందరీకరణ పనులు, అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అందులో భాగంగా పార్కులలో వృద్ధులు, మహిళలు కూర్చునేందుకు బెంచీలు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, పార్కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం, ప్లైల్స్, పెయింటింగ్ వేయడం, వివిధ రకాల మొక్కలు నాటడం, పార్కు మందు భాగంలో ఆర్చ్ నిర్మాణం వంటి అనేక పనులు చేపడుతున్నామని తెలిపారు. తులసి నగర్ కాలనీ పార్కులో చేపట్టనున్న అభివృద్ధి పనులో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్ణిత గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర దర్యాప్తు సంస్థలను ఆయుధాలుగా వాడుకుంటున్న మోడీ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలో బావ ప్రకటనా స్వేచ్ఛ, సుతంత్ర మీడియా తళ్ళ నుదాలను వేధించడానికి, భయపెట్టడానికి, అణిచివేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర దర్యాప్త సంస్థలను ఆయుధాలుగా వాడుకుంటున్నారని ఆఫ్ సెంటరాలజ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ రిడ్డి సుధాకర్ ఆరోపించారు. గుజరాత్ అల్లర్లపై బీబీసీ డాక్యుమెంటరీ ప్రసారం చేసిన కొన్ని వారాల వ్యవధిలో జరిగిన ఐటీ దాడులు ప్రతీకారానికి నిదర్శనమని స్పష్టమైన సందేశాన్ని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన అందోళన వ్యక్తం చేశారు. బీబీసీ మీడియా సంస్థపై ఐటీ దాడులను తీవ్రంగా ఖండించారు. వన్ను ఎగవేత ఆరోపణలపై ముంబైలోని బీబీసీ కార్యాలయాలపై ఫార్ ఆదాయపు వన్ను అధికారులు దాడులు చేయడం దారుణమన్నారు. అంతర్జాతీయ మీడియా సంస్థలలో ఐటీ దాడులు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశం ఖ్యాతిని, ప్రతిష్ఠను దెబ్బ తీశాయన్నారు. రాజ్యాంగంలో పొందు పరచబడిన వాక్ స్వాతంత్ర్యం, ప్రాథమిక సిద్ధాంతాలను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తే ఉరుకునేది లేదని, బీబీసీకి ఆమ ఆద్మీ సంఘీభావంగా నిలుస్తుందని తెలిపారు. మీడియాపై దాడులకు కేంద్ర దర్యాప్త సంస్థలను ఉపయోగించుకుంటే ప్రజాస్వామ్యం మనుగడ సాగించదని, దీన్ని ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తారని ఆయన హెచ్చరించారు.

మహనీయుల బాటే నేటి యువతకు స్ఫూర్తి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
- అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ

నవతెలంగాణ-అడిక్‌మెట్

మహనీయుల బాటే నేటి యువతకు స్ఫూర్తి అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ ముగ్గు బస్తీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరిపాక కృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మహనీయులు నడిచిన బాటలో నడుస్తూ దేశ సమగ్రతను కాపాడాలని యువతకు పిలుపునిచ్చారు. ఆలాంటి మహనీయుల విగ్రహాలు ప్రతి వీధిలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ (సెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, రామచందర్, ప్రవీణ్ గౌడ్, రోటరీ కాలనీ యాదగిరి, హనుమాన్ ఆలయ వైస్ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, శ్రీహరి, ప్రభాకర్, వల్లాల రవి యాదవ్, రమేష్, జమాలుద్దీన్, లక్ష్మీ గణపతి దేవ స్థానం వైస్ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, భిక్షపతి, రాజు, అరుణ్, లక్ష్మణ్, విశ్వనాథ్, రాజు, శివ, కార్తీక్, శంకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అంబర్‌పేటలో బీజేపీ ఖాళీ

నవతెలంగాణ-అంబర్‌పేట



తుర్లో అంబర్‌పేట నియోజకవర్గంలో బీజేపీ పూర్తిగా ఖాళీ అవుతుందని బీఆర్ఎస్ లీడర్ బి.నర్సింగ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు గోల్నాకలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. కనీసం ఒక్క రూపాయి నిధులైనా తెచ్చారా అని ప్రశ్నించారు. కేవలం సీఎం కేసీఆర్‌ని విమర్శించడమే ఆయన పనైం అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిపించిన కనీసం కార్పొరేటరని ఏనాడూ పట్టించుకోలేదన్నారు. డెవలప్‌మెంట్ కూడా చేసిన దాఖలు లేవన్నారు.

రాజ్‌భవన్‌లోని ట్రాఫిక్ హైస్కూల్‌లో దేశంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజా విద్యార్థులకు రోడ్డు భద్రతపాఠాలు ట్రాఫిక్ నిబంధనలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో 400మంది విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫ్రీ మెగా మెడికల్ హెల్త్ క్యాంపు పాడిగింపు

నవతెలంగాణ-ఫొటోలు

డాక్టర్ విజారత్ రసూల్ ఖాన్ ఫ్రీ మెగా మెడికల్ అండ్ హెల్త్ క్యాంపు గడువును పొడిగించినట్లు ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సాబిర్ రసూల్ ఖాన్ తెలిపారు. గత నెల 30వ తేదీన ప్రారంభమైన ఈ క్యాంపు ఫిబ్రవరి 15తో ముగియనున్నది. రోగుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని క్యాంపు వ్యవధిని మార్చి 2వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో వైద్యసేవలు, ఖరీదైన వైద్య రక్త పరీక్షలన్నీ ఉచితంగా చేసి మందులు ఉచితంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటిదాకా 24 రోగులు, వారి సహాయకులకు ఉచిత భోజనం, రవాణా సౌకర్యం కల్పించామని చెప్పారు. హాస్పిటల్లో 24 గంటల ఎమర్జెన్సీ వైద్య సేవలు, ట్రామా, ఐసీయూ, ఇద్ బ్యాంకుసేవలన్నీ ఉచితంగానే అందిస్తున్నామని చెప్పారు.

మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-చుమీరాబాద్



మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్ వివరాల ప్రకారం రాంనగర్‌కు చెందిన శ్రీకాంత్ అనే యువకుడు టిఫిన్ సెంటర్లలో వంట మాస్టర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇదే క్రమంలో మద్యానికి బానిసై నిత్యం భార్యతో గొడవపడి మంగళవారం రాత్రి ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సమ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

జియాగూడ కుర్చీల గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం

- ఒక్కసారిగా ఎగసి పడిన మంటలు
- మూసి ఉండటంతో తప్పిన ప్రాణ నష్టం
- దాదాపు రూ.50 లక్షలకు పైగా నష్టం
- ఘటనా స్థలాన్ని సందర్శించిన గోషామహల్ ఏసీపీ సతీష్ కుమార్

నవతెలంగాణ-ఫొటోలు

జియాగుడ దుర్గానగర్ కుర్చీల గోడౌన్‌లో ప్రమాదవసతత్ భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కుర్చీల్లో తయారీకి వాడే ముడి సరుకులు స్పంజ్, ఓడ్, రెసిన్, వంటివి ఉండటంతో ఒక్కసారిగా మంటలు ఎగసి పడ్డాయి. మంటలు పెద్ద ఎత్తున పాగలు ఎగిసివడటంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. దుర్గానగర్ మూసి పరిషత్ ప్రాంతాలు పొగతో కప్పు పడ్డాయి. ఫైర్ ఇంజన్ ఆశ్రేందుకు ప్రయత్నించారు. మంటలు ఆదుపు కాకపోవడంతో 12 ఫైర్ ఇంజన్లు 10 వాటర్ ట్యాంకుల సహకారంతో సిబ్బంది నాలుగు గంటల పాటు శ్రమించి మంటలు అదుపులోనికి తీసుకొచ్చారు. గో డౌన్ మూసి ఉండటంతో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. గోషామహల్ ఏసీపీ సతీష్ కుమార్, ఫైర్ జిల్లా డీసీపీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్కిల్ 14 డిప్యూటీ కమిషనర్, జలమండలి అధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఆదే ప్రాంతానికి చెందిన ధన కుమార్ జెన్ 30 ఏండ్లుగా ఈ వ్యాపారం కొనసాగిస్తున్నాడు. కరోనా పరిస్థితిలో రెండు నెలలుగా మూతపడింది. మెటీరియల్ అవసరాన్ని బట్టి తెరిచి తీసుకుని మూసివేసేవారు. ప్రస్తుతం మూసి ఉండగానే ఈ అగ్నిప్రమాదం సంభవించింది. సుమారు రూ.50 లక్షల పైగా ఆస్తి నష్టం వాటిలినట్లు వారు పేర్కొన్నారు. నమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆగాపుర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమేరా సాధ్వినా తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ రెండు మూడు రోజులుగా ఎండ తీవ్రత పెరిగిందన్నారు. బయటికి వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. చిన్న పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డ్రైవర్లైన్ గురవుతారని, ఓఆర్ఎస్, జింక్ తీసుకోవాలని సూచించారు. తమ హాస్పిటల్ పరిధిలోని రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందిస్తున్నామన్నారు. గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని కోరారు. పాలు, పండ్లు, ఆకుకూరలు తీసుకోవాలన్నారు. జ్వరము, దగ్గు, ఆస్తమా లాంటి సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యుని సంప్రదించాలని తెలిపారు. బీపీ, ముగర్ రోగులకు మందులు అందిస్తున్నామన్నారు. విస్తృతిలో చేతులు కడుక్కోవాలని సూచించారు. బయట దొరికే తినుబండారాలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. తమ హాస్పిటల్ పరిధిలోని ప్రజలకు ఉచిత కంటి వైద్యం అందిస్తూ అవసరమయ్యే వారికి మందులు, కంటి అద్దాలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ న్యూట్రీ విద్యార్థులకు పరీక్షలప్రతిపై అవగాహన కల్పించామన్నారు. యోగ లాంటివి నేర్పిస్తున్నామన్నారు.

రిటైర్డ్ కాంట్రాక్టు కార్మికులకు నిమ్స్‌లో ఉచిత వైద్యం అందించాలి

నవతెలంగాణ-జంజాలాహిల్స్

రిటైర్డ్ అయిన కాంట్రాక్టు కార్మికులకు నిమ్స్‌లో ఉచిత వైద్యం అందించాలని నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. బుధవారం హాస్పిటల్‌లో ధర్నా చౌక్ నిరసనలు తెలిపింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులను సీనియార్టీ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలన్నారు. లేబర్ డిపార్టుమెంట్‌లో జరిగిన ఒప్పందం ప్రకారం రూ.2100 వెంటనే పెంచాలన్నారు. 2019 ఏప్రిల్ నుంచి పెరిగిన పీడీఏ పాయింట్లను వెంటనే అమలు చేయాలనీ, ప్రతి కార్మికునికీ 18 ఈఎల్, 12 సీఎల్, 12 వండగ జాతీయ సెలవులు ఇవ్వాలి కోరారు. రిటైర్డ్ అయిన కార్మికులకు చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. చనిపోయిన కార్మికుల దహన సంస్కారాలకు రూ.10 వేల ఆర్థిక సహకారం చేయాలనీ, 2019 ఏప్రిల్ నుంచి పెరిగిన పీడీఏ పాయింట్ల ఏరియర్స్ డబ్బులు వెంటనే ఇవ్వాలని కోరారు. ప్రతి కార్మికునికీ రెండు జతల డ్రెస్సులు, షూస్ కుట్టుగాలీ, ప్రతి మహిళా కార్మికురాలికి రెండు జతల చీరలు, జాకెట్స్, యాప్రాన్లు, షూస్, కుట్టుగాలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిమ్స్ హాస్పిటల్‌ను పర్యాటక డైరెక్టరు నియమించాలనీ, నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతన ఒప్పందం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ (సెసిడెంట్ ఎం.వెంకటేష్, జనరల్ సెక్రెటరీ ఈ.నరసింహ, శ్రీనివాస్, వెంకటేష్, దేవిడ్, ప్రవీణ్, ఉర్మిళ, రాధిక, మాధవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అపోలో మెడికల్ కాలేజీలో 'పుట్టుకతో వచ్చే గుండె లోపాల అవగాహనా దినోత్సవం'

నవతెలంగాణ-జూబ్లిహిల్స్

అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ హాస్పిటల్ (ఎఐఎమ్ఎస్ఆర్, అపోలో మెడికల్ కాలేజ్ ఏడాదిలోనే పుట్టుకతోనే వచ్చే గుండె లోపాలు గల 150 పీడియాట్రిక్ కార్డియాక్ ప్రొసీజర్లు, సర్జరీలను నిర్వహించిన, అద్భుతమైన మైలురాయిని 2023 ఫిబ్రవరి 14న 'వరల్డ్ కంజెనిటల్ హార్ట్ డిసీజ్ డే' - పుట్టుకతో వచ్చే గుండె లోపాల అవగాహనా ప్రపంచ దినోత్సవంను పురస్కరించుకుని జరుపుకున్నది. కంజెనిటల్ హార్ట్ డిసీజ్ (సిహెచ్‌డి) అనేది పుట్టుకతో వచ్చే చాలా సాధారణ లోపం. ప్రతి 100 మంది శిశువులలో ఒక శిశువు దీని ద్వారా ప్రభావితం అవుతారు. పుట్టుకతోనే వచ్చే గుండె లోపాలు (సిహెచ్‌డిలలో 25శాతం వరకు శిశువు జీవితంలోని మొదటి సంవత్సరంలోనే శస్త్రచికిత్స లేదా ప్రక్రియ అవసరం అవుతుంది. సీహెచ్‌డీ ఉన్న పిల్లలలో 90శాతం కంటే ఎక్కువ మంది యుక్తవయస్సు వచ్చే వరకు జీవిస్తున్నారు. ఈ భారీ మైలురాయిని సాధించడంలో పాలుపంచుకున్న అపోలో మెడికల్ కాలేజ్ పీడియాట్రిక్ నిపుణులు బృందం సభ్యులైన పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ శ్రీ కృష్ణ, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్, డాక్టర్ అమోల్ గుప్తా, పీడియాట్రిక్ అనస్థటిస్ట్, ఇంటెన్సివిస్ట్ డాక్టర్ మీనా టైసన్, పీడియాట్రిక్ కార్డియాథొరాసిక్ అండ్ వాస్కులర్ సర్జన్, డాక్టర్ సునీల్ కుమార్ సైన్స్‌లను ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ లీడనల్ సీఈఓ వై.సుబ్రహ్మణ్యం సత్కరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా, ఆరికెర గ్రామంకు చెందిన పీడియాట్రిక్ ఐసియూ నుంచి డిశ్చార్జ్ అయిన 150వ శిశువు అయిన 2 సంవత్సరాల 8 నెలల బాలుడు, మాస్టర్ కురువ మనోజ్ తల్లి దండులు కురువ శ్రీ రాములు, ఉమా దేవిలను కూడా ఈ సందర్భంగా సత్కరించారు. ఈ మగశిశువు పుట్టినప్పుడే నాలుగు గుండె లోపాలతో ఒక అరుదైన పరిస్థితితో బాధపడుతున్నాడు. ఫాలోట్ లోపాల టెట్రాలజీ కారణంగా తక్కువ ఆక్సిజన్ కలిగిన రక్తం గుండె నుండి మిగిలిన శరీరంలోని అవయవాలకు ప్రవహిస్తుంది. మహిళ తన గర్భధారణ సమయంలో రుబెల్లా (జర్మన్ మీజిల్స్) వంటి వైరల్ అనారోగ్యంకు గురికావడం, మాత సంబంధీకులలో మధుమేహం లేదా కుటుంబ చరిత్ర కలిగి ఉండడం వంటి వి ఇంకుక దారిలోనే ప్రమాద కారకాలు. క్లిష్టమైన బేబీలో నిర్వహించడం ద్వారా - బెల్లాజ్ ఆఫ్ ఫాలోట్ యొక్క పూర్తి మరమ్మతు ద్వారా చికిత్సను అందించగా, శిశువు కోలుకోగా హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేశారు.

సంత్ సేవాలాల్ మహారాజు జయంతి



నవతెలంగాణ-జూబ్లిహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎస్సీఎస్‌టీ హిల్స్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ టెంపుల్ వద్ద, బంజారా సోదరులు, సోదరీమణులు ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజు జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ పాల్గొని దెంపలతో పూజలు నిర్వహించారు. అనంతరం బంజారా నాయకులు ఎమ్మెల్యేను, కార్పొరేటర్‌ను శాలువాలతో సత్కరించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు, బంజారానాయకులు భారీగా పాల్గొన్నారు. బంజారానాయకులు, మహిళలు, బోరబండ నుంచి మోతీనగర్ మీదుగా ఎస్సెఫ్ హిల్స్ టెంపల్ వరకు, సుమారు 1000 మంది అంబపాటలతో డ్యాన్సులతో భారీ ర్యాలీ నిర్వహించి, సంత సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసుకొని వచ్చారు.

ఓయూ : శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో మోతె శోభన్ రెడ్డితో కలిసి మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సేవాలాల్ స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి

విద్యార్థులు, అధ్యాపకులు శ్రీ సేవా లాల్ స్ఫూర్తితో ఎంచుకున్న రంగాల్లో ముందుకు పోవాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మి నారాయణ కోరారు. ఓయూలో బుధవారం ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.వి.మంగు నాయక్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని నిర్వహించారు. వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ధిక కమిషనర్ శంకర్ నాయక్, గౌరవ అతిథులుగా ఓయూ రిజిస్ట్రర్ లక్ష్మి నారాయణ, ఓఎస్‌డీ, రెక్కా నాయక్, యూజీసీ డీన్ ప్రొ. మల్లేశం, ఓయూ ఇన్‌స్పెక్టర్ ఎల్.రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ నిజాం సుగర్ అండ్ కేన్ కమిషనర్ అండ్ ఎండీ నిజాం సుగర్ లిమిటెడ్ డైరెక్టర్ మాలోత్ భద్రు నాయక్, పాలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొ.చంద్రు నాయక్, ఉస్మానియా యూనివర్సిటీ టీసీ సెల్ డైరెక్టర్ చలువల వెంకటేశ్వర్లు, అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొండ నాగేశ్వర్, మైనార్టీ సెల్ డైరెక్టర్ సయ్యద్ అజీమ్ ఉనిసా బేగం, ఎంబీఏ, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీరాములు, పిజిబర్‌ఓడీసీ డీయ్యాట్ డైరెక్టర్ ప్రొ.ఆశీక్, ఇతర ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.

హిమాయత్ నగర్ : బంజారా, లంబాడాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు అని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు గొంది కుమార్ చౌదరి అన్నారు.

బుధవారం సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా జవీర్ బాగ్ నుంచి బంజారాహిల్స్‌లోని బంజారా భవన్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారమని శ్రీశైలం యాదవ్, బీజేపీ హైదరాబాద్ నగర కమిటీ సభ్యులు అంతారం రాథి కుమార్, నాయకులు హరీష్ యాదవ్, విక్రమ్ యాదవ్, ఉమేష్, తుదులకంటి రాజేష్, అల్లం సంగీత, సునీత, గజేష్, నీలం రతన్ కుమార్, అల్లం ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మెట్రో రెసిడెన్సీ దశాబ్ది ఉత్సవం

నవతెలంగాణ-అడిక్‌మెట్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ స్థానిక ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న మెట్రో రెసిడెన్సీ నివాసులు తమ ఆపార్ట్‌మెంట్ దశాబ్ది ఉత్సవాలను సంబురంగా జరుపుకున్నారు. సమరసా జీవన సొందర్యంలో మెట్రో నివాసుల మైత్రి అనే నినాదంతో మార్చలెస్ మెట్రో మైత్రి అనే శీర్షిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, ప్రముఖ బిల్డర్ ఆర్.సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మనుగడ కష్టమైన ఈ రోజుల్లో అపార్ట్‌మెంట్‌లో 65 ఫ్లాట్ల నివాసులందరూ ఒక ఉమ్మడి కుటుంబంలా కలసి మెలసి ఆనందాన్ని పుష్కరపుస్తూ అపార్ట్‌మెంట్ అభివృద్ధిలో తనవంతు సహాయం చ

విశ్వకర్మ జాతికే వన్నె తెచ్చిన దరువు అంజన్న

నవతెలంగాణ-కూకట్‌పల్లి

విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం జగద్గిరిగుట్ట వారితో సత్కారం, విశ్వకర్మ జాతిలో వున్నిన కవి గాయకుడు దరువు అంజన్న తెలంగాణ ఉద్యమంలో చేసిన విరోచిత త్యాగానికి నిబద్ధతను గుర్తించి తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో "నంది అవార్డు" పొందడం. మాస్టర్ జీ ఫౌండేషన్ వారిచే "జానపద కళారత్న" బిరుదు తీసుకోవడం విశ్వకర్మ జాతికే గర్వకారణం అని కొనియాడారు. విశ్వబ్రాహ్మణ మనమయ సంఘం జగద్గిరిగుట్ట వారు, స్థానిక వీరభద్ర స్వామి గుడిలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ హన్మంతాచారి, శ్రీనివాస్, బ్రహ్మానందం చారి, కృష్ణచారి, శ్రీశైలం చారి, కృష్ణమూచారి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘాల ఐక్యతతో కాలనీల అభివృద్ధి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని ఎంఎన్ రెడ్డి నగర్ ఫేస్ - 1 కు చెందిన వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే కేపి వివేకానందని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఐకమత్యంగా ఉంటూ ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సంపత్ గౌడ్, రవీందర్, భిక్షపతి, విజయ్, బాపిరెడ్డి, రామ్మోహన్, శివశర్మ, శ్రీనివాస్, చంద్రశేఖర్, సత్యారాం, రమేష్, వీరాచారి, మునీశ్వర్, రమేష, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బస్సులను తగలబెట్టింది డ్రైవరే..

నవతెలంగాణ-కూకట్‌పల్లి

తన వద్ద పని చేస్తున్న డ్రైవర్ డ్యూటీకి వెళ్లమంటే వెళ్లడానికి నిరాకరించినందుకు యజమాని కొట్టడం వల్ల బస్సును తగులబెట్టినట్లుగా భారతి ట్రావెల్స్ డ్రైవర్ వీరబాబు ఒప్పుకున్నారు. కాగా ఈ నెల 12వ తేదిన భారతి ట్రావెల్స్ బస్సులు తగులబడిపోవిన మరుసటి రోజు తెలినిందే. బస్సులు తగలబడిపోవడంతో భారతి ట్రావెల్స్ యజమాని కృష్ణ రెడ్డి కేసు పెట్టడంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులకు, అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన వుటేజ్ ఆధారంగా బస్సులను తగులబెట్టిన డ్రైవర్ ను గుర్తించి, అదుపులోకి తీసుకుని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్‌లో వివరాలను ఏసీపీ చంద్రశేఖర్ వెల్లడించారు. 13 బస్సులతో భారతి ట్రావెల్స్ నిర్వహిస్తున్న కృష్ణరెడ్డి, గ్యారేజ్, పాక్కింగ్ స్థలం ఐడిఎల్ రెడ్డుపు సమీపంలో ఉండగా, రెండు నెలలుగా తన వద్ద డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న వీరబాబును ఈ నెల 12 న తేదిన డ్యూటీకి వెళ్లాలని యజమాని కృష్ణచారెడ్డికి చెప్పారు. ఈ రోజు తనకు డ్యూటీ లేదని నిరాకరించడంతో డ్యూటీకి వెళ్లకపోవడంతో ఆగ్రహంతో ఉన్న యజమాని కృష్ణారెడ్డి, అతని అన్న కొడుకు యశ్వంత్ రెడ్డి వీరబాబును కొట్టారి మట్టలతో, ఫ్యాన్ బెల్ట్‌తో కొట్టడంతో వీరబాబు పారిపోయారు. సాయంత్రం మద్యం సేవించి పై జంక్షన్ లోని పెట్రోల్ బంక్‌లో, రెండు లీటర్ల పెట్రోల్ తీసుకుని రాత్రి సమయంలో గ్యారేజ్‌లోని ఒక్క బస్సును తగులబెట్టడంతో పక్కనే ఉన్న మిగతా రెండు బస్సులు తగలబడ్డాయి. తగులబెట్టిన అనంతరం కృష్ణ జిల్లాలోని తన స్వగ్రామం పారిపోవడంతో అక్కడ ఉదుపులోకి తీసుకుని రిమాండ్ కి తరలించారు. డ్రైవరును కొట్టినందుకు యజమాని కృష్ణ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు ఏసీపీ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి సీఐ నర్సింగ్ రావు, ఎస్సై రామకృష్ణ ఉన్నారు.

ధర్మభిక్షం గౌడ్ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

స్వతంత్ర పోరాట యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంటు, శాసనసభ సభ్యుడు ధర్మ భిక్షం పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన సేవలు చిరస్మరణీయమని కుత్బుల్లాపూర్ మండల సీపీఐ కార్యదర్శి తం.ఉమా మహేష్ అన్నారు. బుధవారం కామ్రేడ్ ధర్మభిక్షం 101 వ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ మక్తమ్ నగర్ సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం శాఖ కార్యదర్శి సుధాకర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. మండల కార్యదర్శి ఉమా మహేష్, సహాయ కార్యదర్శి దుర్గయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందేమాతరం ఉద్యమాన్ని చేసిన వీరుడని, స్వతంత్ర పోరాటంలో ఆరెస్సు అయి జైలుకు వెళ్లి అక్కడి నుంచి తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి సాయుధ పోరాటాన్ని చేసిన మహనీయుడని కొనియాడారు. విద్యార్థుల కోసం ధర్మ భిక్షం హాస్టల్ స్థాపించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ, పేద విద్యార్థులకు విద్యను కల్పించడం వల్ల ధర్మభిక్షం అని పేరు వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రెండు వందల మందికి పైగా పోటీచేస్తే ప్రజలు ధర్మభిక్షంకే ఓటు వేసి గెల్పించారని, అది వారి గొప్ప తనానికి నిదర్శనమని, కుటుంబం వల్ల ఎక్కువ ప్రజాసేవకు దూరం అవుతానో అని కుటుంబాన్ని వదిలి నిత్యం ప్రజల కోసమే పని చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో గౌడులకు కల్లు గీత కార్మికుల కోసం సహకార సంఘాలు ఏర్పాటు కోసం, తాడి వనం పెంపకం కోసం, ప్రమాదానికి గురైతే ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా లాంటి పథకాల కోసం పోరాడి విజయం సాధించిన చరిత ధర్మభిక్షంది అన్నారు. నేడు పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలో ఉన్న గౌడన్నలు ధర్మభిక్షంను స్మరించుకుంటారని చెప్పారు. అంబటి వృక్ష కమ్యూనిస్టుగా చివరి వరకు ఉంటూ కమ్యూనిస్టులకు దిశానిర్దేశం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ సమైక్య మండల కార్యదర్శి ఉజ్జిని హైమావతి, సత్యవతి, ఏఐవైఫ్ అధ్యక్షుడు సంతోష్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు సదానంద్, కృష్ణ ఏఐవైఫ్ కార్యదర్శి శివ, ఆధ్యక్షుడు వరుణ్, నరేంద్రచారి, చంద్రయ్య, ఇమామ్, సాయి, యాదగిరి, సందీప్, సాయిలు, నవీన్ పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ దాసాంజనేయ, మల్లికార్జున స్వామి ప్రథమ వార్షికోత్సవానికి రండి

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని భారంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఈ నెల 21న నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ దాసాంజనేయ , మల్లికార్జున స్వామి వారి ప్రథమ వార్షికోత్సవం జాతరకు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొనాలని బుధవారం స్థానిక కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుకు ఆహ్వానం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం మాక్సెట్ గల శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుని ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు చందు, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

బంజారాలకు మార్గదర్శి సంత్ సేవాలాల్ మహారాజ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట, సూరారం శివాలయం నగర్, తెలుగు తల్లి నగరంలో ఏర్పాటు చేసిన బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో బుధవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్యఅతిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాలకు మార్గదర్శి సంత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు, బంజారా సమాజ్ తారుచల్లోన్నారు

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ దుండిగల్ తాండ1, తండా2 లో బుధవారం శ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్ నాయక్, 27వ వార్డు అధ్యక్షులు అమర్ సింగ్, బాబాలాల్ మహారాజ్, నాయకులు రవీందర్ నాయక్, భీమ్ సింగ్ నాయక్, ఆకుల ప్రభాకర్ గుప్త, మోహన్ నాయక్, హనుమంత్ నాయక్, రెడ్యానాయక్ పాల్గొన్నారు.



బాలానగర్ : మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ భూకాయల మార్కెట్‌లో సేవాలాల్ బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు పి.పాండు నాయక్, సంఘం సభ్యుల అధ్యక్షతన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 482 వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ వండాల నరేష్ గౌడ్ ముఖ్య అతిథిగులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు కె.రాములు, సురేందర్ నాయుడు, సాయి, బంజారా సంఘం సభ్యులు దాస్ నాయక్, గోవింద్ నాయక్, గోపాల్ నాయక్, పాండు నాయక్, మోహన్ దాస్ నాయక్, జాను నాయక్, శంకర్ నాయక్, రాజు నాయక్, హరి లాల్ సొంలాల్, చందు నాయక్, తిరుపతి, దుర్యా నాయక్ పాల్గొన్నారు.

శామీర్‌పేట : తాండదల ఆరాధ్యదైవం సంత శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా బుధవారం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ తండాలో గుగులోత్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సింగం ఆంజనేయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వైద్యనాథ్, వార్డు సభ్యులు బాలేష్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు గౌడే గోపాల్, మాజీ ఎంపీటీసీ సభ్య లక్ష్మణ్ నాయక్, యువ నాయకుడు శ్యాతం మధు కృష్ణ, నాయకులు బండి జగన్నాం, వీరాలాల్ నాయక్, సికింరెడ్ నాయక్, సింగం నర్సింగరావు, రమ నాయక్, సుమన్ నాయక్, తండా యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు నీటి సరఫరాను పునరుద్ధరించండి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామరం డివిజన్ క్రైనర్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు నీటి సరఫరాను గతేడాది ఆగస్టు నెల నుంచి ఆపేశారని, అప్పటి నుంచి విద్యార్థులు వీళ్ల లేక అనేక అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమని గాజుల రామరం ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి శివ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే నీటి సరఫరాను కొనసాగించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం వాటర్ వర్క్స్ డివిజనల్ మేనేజర్ ప వినతిపత్రం అందజేశారు. గతంలో సమస్యపై పలుసార్లు విన్నిం పట్టించుకోలేదని, అనేక సార్లు మీడియా మాధ్యమంలో వచ్చినప్పటికి పట్టించుకోకపోవడం దారుణమని, అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో విద్యార్థులతో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. డివిజనల్ మేనేజర్ స్పందిస్తూ రెండు, మూడు రోజుల్లో నీటిని వందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు వరుణ్, మనీశ్, సందీప్, శివ, సాయిలు, నవీన్, పూర్ణ, హర్ష, ఆనంద్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

హిందూ శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

హైదర్‌నగర్ బస్తీలోని హిందూ శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.శంకర్ అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతను సీపీఐ(ఎం) నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ శ్మశాన వాటికలో అంతర్గత రోడ్లు, ల్రి పోల్ స్తంభాలు, విద్యుత్ లైట్లు, స్నానాల గదులు, శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, బర్నింగ్ షెడ్ రెండు, సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసి వైకుంఠధామం వాహనాలు రెండు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో సుందింని జోనల్ కమిషనర్ మమత హిందూ శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీను, డి.మహేష్ గౌడ్, సాదా మహేష్, ఆశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మాపూర్ మల్లికార్జున యాదవ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో బుధవారం మల్లికార్జున యాదవ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా అప్పాల నరేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గుండెబోయిన శ్రీశైలం యాదవ్, కార్యవర్గ సభ్యులు కామాటి రాజు యాదవ్, గుండెబోయిన నాగరాజు యాదవ్, క్రిష్ణ యాదవ్, జి.నర్సింలు యాదవ్, జి.సుజాత యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అప్పాల నరేష్ యాదవ్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కుల పెద్దలు సత్యయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, అప్పాల మల్లేష్ యాదవ్, గుండెబోయిన కాడయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, కామాటి మస్తాన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

స్నాక్స్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-శామీర్ పేట

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డీఈఓ విజయ కుమారి విద్యార్థులకు సూచించారు. ము నిసిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పదో తరగతిలో ఏ విధంగా ఉత్తీర్ణత సాధించలో సంపేలు, సూచనల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంతఈ వసంత కుమారి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కేశవరం గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-శామీర్‌పేట



కేశవరం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ ఉడుతల జ్యోతి బలరాం గౌడ్ అన్నారు. మూడు చింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలో బుధవారం సర్పంచ్ ఉడుతల జ్యోతి బలరాం గౌడ్ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి సహకారంతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి పూనుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పి ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఎన్నికలు వస్తే ఉచిత హామీల జల్లులు కురిపించే బీఆర్ఎస్ నాయకులు ఎన్నికలు అయ్యాక ఎటు మాయం అవుతారో అర్థం కాదు అని శేరిలింగంపల్లి బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ అన్నారు. హైదర్‌నగర్‌లోని భూపతినగర్ కాలనీ, ప్రశాంతి నగర్, శ్రీ రామ్ నగర్ కాలనీల్లో శ్రీ కేంద్ర జనహిత్ బాలభవన్ బూత్ (సెంటెండ్ కావాలి వెంకటేష్ ఆధ్వర్యంలో వ్రజా సమస్యలను ఆయన బుధవారం పాద యాత్ర నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి "ఎంసీ ఎన్నికల సమయంలో ఉచిత మంచి నీరు ఇస్తాం అని ప్రగల్భాలు పలికిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత నీరు అటు ఉంచితే అసలు నీళ్ళు రాని పరిస్థితి తీసుకువచ్చారన్నారు. ఒక చోట అధిక నీటి సరఫరా వల్ల నీళ్ళ వదా అయ్యి రోడ్ల పై పారుతుంటే మరో వైపు అసలు నీళ్ళే రావడం లేదన్నారు. డ్రైనేజ్ బ్లాక్ అవ్వడం వల్ల మురుగు నీరు రోడ్ల పై పారి తాగునీటి తో కలిసి కలుషితంగా తయారౌతున్నాయని, ఆ నీటిని తాగి ఎంతో మంది అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద వాడికి ఏదైనా రోగం వస్తే చికిత్స పొందడానికి కనీసం బస్తీ దవాఖానా గానీ, గవర్నమెంట్ ఆసుపత్రి కానీ లేదని, దీనితో ప్రైవేట్ హాస్పిటల్స్ బిల్లులు కట్టలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు రాత్రి పూట దోమల బెదడతో అల్లాడిపోతున్నారని, కనీసం దోమల మందు కొట్టాలనే ఇంకిత జ్ఞానం ఈ ప్రభుత్వానికి లేకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. హైదర్‌నగర్‌లోని భూపతినగర్ కాలనీ, ప్రశాంతి నగర్, శ్రీ రామ్ నగర్ కాలనీల్లో శ్రీ కేంద్ర జనహిత్ బాలభవన్ బూత్ (సెంటెండ్ కావాలి వెంకటేష్ ఆధ్వర్యంలో వ్రజా సమస్యలను ఆయన బుధవారం పాద యాత్ర నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి "ఎంసీ ఎన్నికల సమయంలో ఉచిత మంచి నీరు ఇస్తాం అని ప్రగల్భాలు పలికిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత నీరు అటు ఉంచితే అసలు నీళ్ళు రాని పరిస్థితి తీసుకువచ్చారన్నారు. ఒక చోట అధిక నీటి సరఫరా వల్ల నీళ్ళ వదా అయ్యి రోడ్ల పై పారుతుంటే

PUBLIC NOTICE

రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ (SEIAA) MOEFCC ద్వారా పర్యావరణ అనుమతి అథారిటి గంగిశ్వ మెలట్ పట్టణము తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని భాజపల్లి గ్రామంలో ఎస్ఎ నెం. 144లో ఉన్న మెలట్ క్వారీ మరియు 2.00 హెక్టార్ల రాయి ఉత్పత్తి తెలియజేయడానికి ఈ నోటీసు. EIA నోటిఫికేషన్ నెం.1533 ఆఫ్ 2006 ప్రకారం, ఇష్టపి కరను ఇవి సవరణలు. పర్యావరణ అనుమతి కొరకు parivesh.nic.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది

Panala Srinivas
Counsel for the Petitioner
Plot No.225,Road NO.12, Gunrock Enclave-Secunderabad-50009

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business Sri. Velishala Srinivasa Chary, S/m V.Venkateshwaru, approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the piece and parcel of the Plot No.14, admeasuring 138 Sq.yards or 115.39 Sq.mtrs, in Survey No.413/E, Situated at Tornur Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, under Turkayanjal Municipality and Bounded as follows:-
NORTH : Agril Land of S.Ram Reddy, SOUTH : Plot No.13, EAST : Road Leading From Toonur to Munganoor, WEST : Plot No. 15
towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clint will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad - 500 039 Cell : 9948104019

మహారాజశ్రీ ఫ్రన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, సూర్యాపేట వండు
O.S NO. 25 OF 2016

మధ్యన:
బాలె నరసిం, తండ్రి బాలె వెంకటేశ్వరరావు, వయస్సు: 5 సంలు, వృత్తి: చదువుకొన్న ప్రైవేట్ కాంట్రా, ఆమె తల్లి (ప్రాపెవిధుల/ రిప్రజెంటెడ్ చేస్తున్నారు.) బాలె నాగశ్రీకి చదువు వెంకటేశ్వరరావు, వయస్సు: 27 సంలు వృత్తి: గృహిణి, నివాసం తంగిళ్ల గూడెం, మం: మెనేపాడ్, జిల్లా: సూర్యాపేట, తెలంగాణ. .....వాది

మరియు

బాలె రామకృష్ణ, తండ్రి: ధర్మయ్య, వయస్సు: 41 సంలు, వృత్తి: పి.వి.టి నివాసం: H No 13-1-173/7, స్నేహపురి కాలనీ, సాయిబాబా గుడి ఎదురుగా, మొక్తి నగర్, హైదరాబాద్. .....ప్రతివాది

నోటీసు

పైన తెలిపిన కేసులో మీ హాజరు కోరుతూ వాయిదా తేదీ: 27-2-2023 పై కోర్టునందు కందు, ఆ రోజు మీరు పై కోర్టు నందు తదయం 10-30 సిగల తదుపరి హాజరు రాని యెడల కేసు పరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఆనుమతితో)
ఇట్లు
నాయని రాంబాపోర్ రావు,
నాయని అనిత,
జి. క్రోతి,
అడ్వకేట్స్, సూర్యాపేట

ఓటేస్తామా?

బీజేపీ తీరుతో భయం గుప్పెట్లో త్రిపుర ఓటరు

బెదిరింపులు.. దాడులు.. విధ్వంసాలతో కాషాయపార్టీ భయానక తీరు
వామపక్ష పార్టీల నాయకులపై వరుస దాడులు
పార్టీ కార్యాలయాలు, అనుబంధ సంస్థల ఆఫీసుల ధ్వంసం
నగదు, మద్యం ప్రవాహం.. అధికార దుర్వినియోగం
నేడే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

ఈశాన్య రాష్ట్రం త్రిపుర అసెంబ్లీ ఎన్నికల సమరానికి సిద్ధమైంది. నేడు ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార బీజేపీ-ఐపీఎఫ్‌టీ కూటమి, ప్రధాన ప్రతిపక్షం సీపీఐ(ఎం) నేతృత్వంలోని కూటమి, ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు నేడు ఎన్నికల సంగ్రామంలో ఓటరు తీర్పును కోరనున్నారు. బీజేపీ పాలనలో మాత్రం త్రిపురలో రాజకీయ పరిస్థితులు గతంలో ఎన్నడూ లేనంతగా కిందకు దిగజారాయి. అధికార పార్టీకి కాస్త వ్యతిరేకంగా ఉన్నా.. ప్రతిపక్షానికి మద్దతు ఇచ్చినా.. భౌతిక దాడులు, బెదిరింపులు, హత్యా రాజకీయాలతో బీజేపీ చొకబారు రాజకీయాలు చేసిందని విశ్లేషకులు, ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు సాధారణ ఓటరూ అభిప్రాయపడ్డారు.

త్రిపుర శాసనసభ ఎన్నికల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని ప్రభావితం చేస్తుండటంపై సీపీఐ(ఎం) అందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌కు సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి ఏీతూరి రాశారు. సీపీఐ(ఎం) త్రిపుర రాష్ట్ర కార్యదర్శి రాసిన లేఖను

త్రిపుర ఎన్నికల్లో అమిత్ షా ప్రత్యక్ష జోక్యం ఎన్నికల సంఘానికి సీపీఐ(ఎం) లేఖ

అయన ఆక చేశారు. శాసనసభ ఎన్నికల్లో నేరుగా కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకోవడం చాలా అందోళనకర అంశమని ఏమారి చేస్తొన్నారు. ఐపవరకు జరిగిన ఇసి నమూనేశంలో కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకొని పీటంరని తాము అందోళన వ్యక్తం చేశామని అయన తెలిపారు. ఎన్నికల స్వేచ్ఛాయతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని ఆ నమూనేశంలో తనీ హామీ ఇచ్చిందని ఏమారి గుర్తు చేశారు. ఆ హామీకి భిన్నంగా కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకుంటున్న వ్యవహారాలపై మీడియాలో కథనాలు వస్తున్నాయన్నారు. తక్షణమే జోక్యం చేసుకొని ఎన్నికల కోడ్ ఉల్లంఘించి జరుగుతున్న జోక్యాలను తక్షణమే అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రశ్నే పరిశీలన ద్వారా నివేదికలు తెప్పించుకొని కేంద్ర హోంమంత్రితో సమనేశమైన ఎన్నికల అధికారులపైనా, బీజేపీ వ్యాప్తిని చర్యలు తీసుకుంటారని భావిస్తున్నామని అయన తెలిపారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అగర్తల : గతంలో ఎన్నికలు ఎప్పుడున్నా.. ప్రజలు టీస్టాల్ వద్దనో, దుకాణాల వద్దనో.. తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా పంచుకునే వారు. అయితే, ఇప్పుడు మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధంగా మారింది. బీజేపీ పాలనలో రాజకీయాలపై చర్చ చేసుకునేంత స్వేచ్ఛకూడా ఇప్పుడు త్రిపురలో కనబడటం లేదు. 2018లో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి త్రిపురలో రాజకీయాల దారుణంగా దిగజారాయని విశ్లేషకులు తెలిపారు. బదేంద్ర బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య విలువలు పడిపోయాయన్నారు. ఈ బదేంద్ర పాలనలో లోకసభ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, ఇతర ఉప ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కునూ స్వేచ్ఛగా వినియోగించుకోలేకపోయారని అన్నారు. దీంతో ఈ ఎన్నికల్లోనూ ఇవే పరిస్థితులు ఎదురవుతాయేమోనన్న భయంలో త్రిపుర ఓటరు ఉన్నారని విశ్లేషకులు తెలిపారు.

రాష్ట్ర చరిత్రలో గతంలో చూసిన పరిస్థితులను మించిన భృశ్యాలు బీజేపీ పాలనలో కనబడ్డాయన్నారు. బదేంద్ర పాలనలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు, ఎంపీ ఎన్నికలలో బెదిరింపులు, హింస వంటివి చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. 2008, 2013, 2018 ఎన్నికలలో ఎన్నడూ కనిపించని అందాటు ఇపుడు త్రిపుర ఓటరులో కనిపిస్తున్నవన్నారు. గతేదాది డిసెంబర్ 31న 'జీరో హింసకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కిరణ్ గిట్టి పిలుపునిచ్చి స్థాయికి వెళ్లడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నదని అన్నారు. అయినప్పటికీ.. ప్రజలలో మాత్రం భయం పోవడం లేదు. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి ఒక్క ఓటరు లేవనెత్తుతున్న ప్రశ్న ఒక్కటే..' ఈ సారి మనం ఓటు వేయగలమా?' అని.

మద్యం.. నగదు ప్రవాహం
ఈ ఎన్నికల్లో అధికార బీజేపీ మద్యం, నగదును విపరీతంగా పంచిపెడుతోంది. రాష్ట్రమంతటా ఇవే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇందుకు బీజేపీ తన చేతిలో ఉన్న అధికారాన్ని వినియోగిస్తున్నది. గోవతి జిల్లాలో లక్షల రూపాయల్లో నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 15 కార్టున్ల మద్యం, 7500 గంజా మొక్కలను ధ్వంసం చేసినట్టు ఎన్నికల అధికారి చెప్పారు.

రాష్ట్రంలో బీజేపీ పాలనపై ప్రజలు విసుగు చెందారని సీపీఐ(ఎం), కాంగ్రెస్‌లు ఆరోపించాయి. దీంతో బీజేపీ ప్రభుత్వాన్ని అధికారానికి దూరం చేయడమే లక్ష్యంగా సీపీఐ(ఎం)-కాంగ్రెస్ కూటమి ఎన్నికల బరిలో నిలుస్తున్నది. విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు మా బళ్లతో కొదుకున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరీ, అలిండియా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. గత ఎన్నికల్లో రెండు పార్టీల మధ్య ఓట్లు చీలి అది బీజేపీకి లాభం చేకూర్చిందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2018 నుంచి భయానక వాతావరణం నెలకొని ఉన్నది. రాష్ట్రంలో మంత్రుల ప్రమాణస్వీకారానికి ముందు బీజేపీ కార్యకర్తలు సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయాలు, లెనిన్ విగ్రహ ధ్వంసానికి దిగడం గమనార్హం. పంచాయతీ ఎన్నికలు, ఇతర స్థానిక ఎన్నికలు, లోకసభ ఎన్నికలు.. ఇలా ఏ ఒక్కటీ ఈ బదేంద్ర కాలంలో శాంతియుతంగా జరగలేదని విశ్లేషకులు తెలిపారు. 2019 లోకసభ ఎన్నికలలో తూర్పు త్రిపుర ఎంపీ నియోజకవర్గంలోని 160 బూత్‌లలో రీపోలింగ్ జరిగింది. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ తీరు ఎంత దారుణంగా ఉన్నదో ఇలాంటి ఘటనలే తెలియజేస్తాయని జితేంద్ర చౌదరీ అన్నారు.

లోకసభ ఎన్నికలు ముగిసిన కొన్ని నెలలకు వచ్చిన పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ 96.6 శాతం సీట్లను సొంతంచిందని దూరదర్శన్ న్యూస్ రానుకొన్నది. 6,646 సీట్లలో 5,652 సీట్ల ఏకగ్రీవం అయ్యాయని చెప్పొన్నది. ఎన్నికలు జరగకుండా అంత భారీ మొత్తంలో సీట్లు ఏకగ్రీవం కావడమనేది ఎన్నికల నక్రమంగా జరిగాయనడానికి నిదర్శనం కాదని విశ్లేషకులు తెలిపారు.

ఈ ఎన్నికల్లో బెదిరింపులు, దమ్ము పంచకం, అధికార దుర్వినియోగం కీలక పాత్ర వహించిందని చెప్పారు. ఈ ఆసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇంచంది వరిస్థితులే ఎదురు కావనడానికి హామీ ఏమిటని ప్రశ్నించారు.

కరోనా కాలంలో 2020లో త్రిపుర ట్రైబల్ ఏరియా అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ (టీటీఏఏడీసీ) వదవీ కాలం ముగిసింది. ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం జరుపకుండా చాలా కాలం పాటు వాయిదా వేశారు. అయితే, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరపాలని త్రిపుర హైకోర్టు ఆ సమయంలో ఒక ఉత్తర్వును జారీ చేయడం గమనార్హం.

సుదీర్ఘ వాయిదా అనంతరం 2021 ముగింపులో రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. హింస, రిగ్గింగ్ ఘటనలు చోటు చేసుకున్నాయి. అభ్యర్థులు పోలింగ్ బూత్‌లలోకి వెళ్లే అవకాశూర లేకుండా పోయింది. బయటి వ్యక్తులు తమిఎంల బయనలు నొక్కుతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం కావడం గమనార్హం. ఈ ఘటనలతో అదనపు బలగాల మోహరింపునకు ఆ నమయంలో సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

2022, జులైలో రాష్ట్రంలో నాలుగు ఆసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. హింన చోటు చేసుకున్నప్పటి సాక్ష్యాత్తు సీతటనే ప్రుఖీకరించారు. అయితే ఆ తర్వాత మాత్రం తమ ఎలాంటి దిద్దుబాటు చర్యలకూ దిగలేదు. మహిళలు, చిన్నారులు, విద్యార్థులు, జర్నలిస్టులు అనే తేడాలు లేకుండా.. వామపక్ష పార్టీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులపై బీజేపీ కార్యకర్తల దాడులు గత బదేంద్రలో నిత్యకృత్యమయ్యాయి. ఓటర్లను బెదిరించడం.. వినకపోతే భౌతిక దాడులకు దిగడం వంటివి కాషాయపార్టీ చేసింది. ఇంట్లు, దుకాణాలు, పార్టీ కార్యాలయాలు, సొంత వ్యాపారాలు.. ఇలా ప్రతిపక్ష పార్టీలు, సంబంధిత నాయకులు, వ్యక్తులకు చెందినవాటికి నష్టం చేకూర్చే చర్యలకు దిగింది. ఓటర్ల వద్దకు, పోలింగ్ బూత్ దగ్గరకు సీపీఎం(ఎం) అభ్యర్థులెవరూ వెళ్లకుండా చూడాలని బీజేపీ పార్టీ నాయకులే వారి కార్యకర్తలకు పిలుపునివ్వడం గమనార్హం.

బరిలో 259 మంది

తొలి 4ని నాడుసేపట్ల ఉపసంహరణ తర్వాత చివరకు ఎన్నికల బరిలో 259 మంది నిలిచారు. మొత్తం 60 స్థానాలకు గానూ బీజేపీ 55 మందిని, చిందిలో దాని మిత్రపక్షం ఐటీఎఫ్‌టీ నిలుపుతున్నది. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వామపక్ష కూటమి 46 స్థానాలు (ఇందులో సీపీఎం(ఎం) 43 స్థానాలు, సీపీఐ, ఆర్ఎస్‌పీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చెరొక స్థానాల్లో), అలాగే ఈ కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్ 13 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలువుతున్నాయి. ఇంకొక స్థానాన్ని ఇండిపెండెంట్‌కు ఇచ్చాయి. ఇక టీఎంసీ పార్టీ 28 స్థానాల్లో, టిప్రా మోతా 43 సీట్లలో అభ్యర్థులను నిలిపింది. ఇతర చిన్న పార్టీల నుంచి 14 మంది, ఇండిపెండెంట్లు 55 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. త్రిపురలో మొత్తం 28 లక్షల మంది ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించనున్నారు. మొత్తం 3337 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 28 బూత్‌లను తీవ్ర సమస్యాత్మక బూత్‌లుగా గుర్తించారు.

వ్య.కా.స జాతీయ మహాసభలు షురూ...

బెందా అపిపుల్లుస్వామి విజయరాఘవన్

క్లిష్ట పరిస్థితుల్లో పోరాటం

ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య
మరింత బలోపేతం దిశగా కార్యాచరణ

బీజేపీ మహోన్మాదాన్ని ఎదుర్కోవాలి
ఏస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్

బెంగాల్లో తృణమూల్ గూండాగిరీ, మతోన్మాద బీజేపీ దాడులను ఎదుర్కొంటున్నామని, అదే నమయంలో కార్యకర్తలు, వాలంటీర్ల కష్టపడి ఏర్పాటును పూర్తి చేశారని ఆహ్వాన నంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య తెలిపారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక నంఘం 10వ మహానభ నందర్భంగా తొలిరోజు ఆయన మాట్లాడారు. తీవ్ర ఒత్తిడుల మధ్య ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. బెంగాల్లోని మిడ్నాపూర్‌లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక నంఘం 10వ మహానభ మరోసారి ఇక్కడ జరగడం ఆనందంగా ఉన్నదని తెలిపారు. రాష్ట్రంలో తృణమూల్ దాడులను ఎదుర్కొంటున్నామని వివరించారు. వామపక్ష ఉద్యమంలో బెంగాల్‌కు ముఖ్యంగా హారా ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నదని తెలిపారు. వ్యవసాయ కార్మిక నంఘం ఏర్పాటు అనంతరం ఇదేవల కాలంలో బలోపేతమవుతోందని పేర్కొన్నారు. ఏర్పాట్ల విషయంలో అసిువేరం నుంచి ఒత్తిడి వచ్చిందనీ, అయినా తాము ముందుకు వెళ్లామని చెప్పారు. వేదికలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం నిరాకరించిందని, ఇచ్చిన వారిపైనా ఒత్తిడులు పెంచిందని వివరించారు. అయినా మొత్తంపై ధైర్యంతో తాము మహానభ నిర్వహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అయినా ఏర్పాట్లలో నన్నటి లోపాలు ఏర్పడ్డాయనీ, వాటిని అధిగమించామని అన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన బెంగాల్లో ముఖ్యంగా కోల్‌కతా, హౌరా లాంటి నగరాల్లో ప్రస్తుత భయానక వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రజాతంత్ర ఉద్యమంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని, కార్యకర్తలను, నాయకులను కోల్పోతున్నామని చెప్పారు. ప్రశ్నిస్తే చంపడం, దాడులు చేయడం తృణమూల్ వనిగా పెట్టుకుందని అన్నారు. వాటిని కూడా ధైర్యంగా ఎదుర్కొంటున్నామన్నారు.

ఉద్యమ స్ఫూర్తితో ముందుకు

ఐద్వా బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి కనినిక ఘోష్ ఘోస్

బెంగాల్లో నుదీర్ఘకాలం తరువాత జరుగుతున్న వ్యవసాయ కార్మిక నంఘం మహానభలో ఐద్వా తరువున సౌహార్ద్ర నందేశం ఇవ్వడం నంతోషంగా ఉన్నదని ఐద్వా జాతీయ నాయకులు, బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి కనినిక ఘోష్ ఘోస్ అన్నారు. ఎఐవీఎఫ్‌డబ్ల్యూ మహానభలో ఐద్వాలో మహిళలపై దాడులు పెరుగుతున్నాయనీ, ముఖ్యంగా వ్యవసాయ కార్మిక రంగంలో ఉన్న మహిళలపై వీటి ప్రభావం ఎక్కువగా వడుతోందని పేర్కొన్నారు. అలాగే ఆర్థిక అనమానతల ప్రభావం కూడా మహిళలపైనే ఎక్కువగా ఉంటోందని తెలిపారు.

కష్టజీవులపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వరంగాన్ని పూర్తిగా అమ్మేస్తున్నారనీ, ఒకరిద్దరి చేతుల్లో పెడుతున్నారని అన్నారు. దీనికోసం పార్లమెంటరీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు.

మతోన్మాద ఎజెండాతో దోపిడీకి..

ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాను అన్ని రంగాల్లోకి తొస్తున్నారని తెలిపారు. దోపిడీకి సహకరిస్తున్న బీజేపీ ప్రభుత్వం దాన్ని బయటకు రానీయకుండా ఉండేందుకు మత మర్లలు రెచ్చగొడుతోందని వివరించారు. ఒకవైపు దేశంలో బీజేపీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే కేరళలోని వామపక్ష ప్రభుత్వం అభ్రకి ప్రజలను ఆదుకునేందుకు ముందుకొచ్చింది గుర్తుచేశారు. నగదు బదిలీ ద్వారా ఆకలి నమస్య లేకుండా చేసిందని, ఉపాధి కల్పించిందని అన్నారు. దీన్ని కూడా కేంద్రంలోని బీజేపీ తుుుకోలేకపోతున్నదనీ, రశరకాల వేధింపులకు దిగుతున్నదని తెలిపారు. బీజేపీని గద్దె దించడమే ఏకైక ఎజెండాగా వ్యవసాయ కార్మికులు పోరాటం నిరశ్రాంచాలని, ఈ క్రమంలో అందరినీ కలుపుకుపోవాలని సూచించారు. ఆలాగే బెంగాల్‌లో కార్మిక ఉద్యమం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే ముందుకెళ్లతోందని అన్నారు.

పేదరికం పోవాలి : సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్



పేదరికం పోవడం ద్వారానే ప్రజల మనుగడ సౌర్యమవుతుందనీ, దీనికోసం కార్మిక, వ్యవసాయ కార్మిక నంఘాలు ఉమ్మడిగా పోరాడాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అన్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక నంఘం వదో మహానభలో అయన సౌహార్ద్ర నందేశమిచ్చారు. ఇదేవల కాలంలో అన్నిరంగాల కార్మికులు తీవ్ర దుర్భర పరిస్థితులను, అలాగే మతోన్మాదుల దాడులను ఎదుర్కొంటున్నారని వివరించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రక్రియ మరింత వేగవంతమైందని తెలిపారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థను బీజేపీ దెబ్బతీస్తున్నదనీ, నియంతృత్వ విధానాలు అమలు చేస్తున్నదని వివరించారు. దీన్ని అడ్డుకోవాలంటే ప్రజలను మరింత చైతన్యం చేయాలని తెలిపారు. కలిసి వనిచేయడానికి ఉన్న అన్ని అవకాశాలూ గుర్తించి ముందుకెళ్లాలని అన్నారు.

అన్ని పోరాటాలకు మా పుర్తుత : భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నిర్మల్

దేశంలో కీలకమైన వరిస్థి తుల్లో ఏఐవీబబ్ల్యూయూ మహానభలు జరుగుతు న్నాయనీ, పేదరికం పోవా లనీ, సామాన్య ప్రజల మను గడ కోసం నంఘం నిర్వ హించే అన్ని పోరాటాలకు బీకేఎయూ తరువున పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఏఐవీబబ్ల్యూయూ మహానభలో సౌహార్ద్ర నందేశమిచ్చారు.

కేంద్రంలో బీజేపీకి వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లోకి చొచ్చుకొస్తూ ప్రజల మధ్య చీలికలు తెస్తోందని అన్నారు. ఈ తరహా చర్యల వల్ల నష్టపోయేది పేదలు, ముఖ్యంగా వ్యవసాయ కార్మికులేనని అన్నారు. దీన్ని అక్కంగా అడ్డుకోకపోతే దేశం తీవ్ర ఇబ్బందుల్లో వడుతుందని అన్నారు.

అమరవీరులకు నివాళి...

దేశంలో వివిధ ఘటనల్లో అశువులు బానిన అమరవీరులకు మహానభ నివాళులర్పించింది. ఏఐవీబబ్ల్యూయూ జాయింట్ సెక్రెటరీ అమియపాత్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వ్యవసాయ కార్మిక ఉద్యమంలో చనిపోయిన 33 మందికి నంతాపం ప్రకటించారు.

మహానభ నిర్వహణకు వేర్వేరు కమిటీల ఏర్పాటు

మహానభ నిర్వహణ వేర్వేరు కమిటీలను ప్రధాన కార్యదర్శి వెంకట్ ప్రతిపాదించారు. దీనికి మహానభ ఆమోదం తెలిపింది. అధ్యక్షవర్గం : ఎ.విజయరాఘవన్, అమియపాత్ర, ఒ.ఎస్. అంబిక్, ఎ.లాజర్, వి.వెంకటేశ్వర్లు, భూపేంద్ర చానూ, బ్రిజ్‌లాల్ భర్తి

తీర్మానాల కమిటీ : వి.శివదానన్, ఎన్.చంద్రన్, తుషార్‌ఘోష్, ఆర్.వెంకట్రామలు, దుర్గాస్వామి, శ్యామలేవీ, చంద్రవు హెూశ్మేర,

ఆర్తుల కమిటీ : విక్రమ్‌సింగ్, సివి దేవదర్శనమ్, ఎ.అమృతలింగం, డి.నుబ్బారావు, వి.ప్రసాదు, బోలాప్రసాదు దివార్, సరితా శర్మ (ప్రేమసింగ్, సింగ్), నిర్మన్ సర్దార్

మినిట్స్ కమిటీ : బలిరామ్ బుంజే, నిర్మల్‌నాయక్, పి.అరవిందాక్షన్ మాస్టారు, షబీర్ హుస్సేన్, నతీష్‌కుమార్, గీతా సాగర్ రామ్, నయన్‌భూయాన్, టి.బాబూమోహన్

స్టీరింగ్ కమిటీ : ఎ.విజయరాఘవన్, వి.వెంకట్, ఎం.వి.గోవిందన్‌మాస్టార్, అమియ పాత్ర, భానూలాల్ సాహా, నిత్యానందస్వామి, ఎ.లాజర్‌భూప్, చాంద్‌ఖాన, కె.కోమలకుమారి, తుషార్‌ఘోష్, వి.వెంకటేశ్వర్లు, బ్రిజ్‌లాల్ భార్తి, వి.శివదానన్, విక్రమ్‌సింగ్.

అలాగే వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాల్లో ఉంటూ మరణించిన 95 మందికి నంతాపం తెలిపారు. ైత్రిపుర పోరాట నమయంలో మరణించిన 735మందితోపాటు లఖింపూర్ ఖేరీ ఘటనలో మృతిచెందిన వారికీ మహానభ నంతాపం ప్రకటించింది. వీరికోపాటు బెంగాల్, త్రిపుర, కేరళలో ఉన్నుడల చేతుల్లో హత్యకు గురైన వామపక్ష నాయకులు, కార్యకర్తలకు మహానభ నంతాపం ప్రకటించింది. అత్యహత్యలకు పాల్పడిన రైతులు మహిళలు, యువత, విద్యార్థులకూ నంతాపం ప్రకటించారు. హింనాత్మ వాదుల చేతుల్లో హతులైనవారికి, సీఏఏ ఆందోళనల్లో ప్రభుత్వ హింనలో ప్రాణాలు కోల్పోయిన వారికీ, వేర్పాటువాదులు, ఉగ్రవాదుల చేతుల్లో హత్యకు గురైన వారికీ నంతాప నూచకంగా ఒక నిమిషం మౌన పాటించారు.

ఉద్యోగ అవకాశం

ప్రముఖ తెలుగు దినపత్రిక **నవతెలంగాణ** అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో పనిచేయుటకు ట్రాన్స్‌లేటర్లు (ఇంగ్లీషు నుండి తెలుగు లేదువారికి) కావలెను. అభ్యర్థనీయమైన వేతనం + ఇంక్రిమెంట్లు ఉంటాయి. ఆసక్తిగల అభ్యర్థులు వెంటనే ఈ క్రింది ఫోన్ నెంబర్లపై లేదా క్రింది చిరునామాలో నేరుగా సంప్రదించగలరు.

నవతెలంగాణ
యం.హెచ్. భవన్, స్టైల్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కల్యాణమండపం, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500020.
ఫోన్: 9490099090, 9490099054

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangana Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.